అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

మంగళవారం 30-5-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 98 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50



## అట్టహాసంగా సీఎం కప్ ఆరంభం

- తెలంగాణ క్రీడాకారులకు ఘన సత్కారం
- పరేడ్‌లో 33 జిల్లాల క్రీడాకారుల కవాతు

వివరాలు ఆటలులో..



# మహిళా లోకానికి ఇదేం సందేశం?

## పోలీసుల దాష్టీకంపై క్రీడాలోకం కన్నెర్ర

**న్యూఢిల్లీ :** తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న మహిళా మల్లయోధులపై పోలీసుల దాష్టీకానికి సాక్ష్యంగా నిలిచిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. దేశానికి పతకాలు సాధించిన వినేశ్ ఫోగట్‌ను, రక్షణగా నిలిచిన ఆమె సోదరి సంగీతా ఫోగట్‌ను పోలీసులు బలవంతంగా బస్సులో ఎత్తి పడేసిన దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టిస్తున్నాయి. టోక్యో ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పునియా, రియో ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్‌ను కూడా పోలీసులు నిర్బంధించారు. ఒలింపిక్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు...ఇలా అనేక క్రీడా వేదికలపై దేశ పేరు ప్రఖ్యాతులను దశదిశలా ఇనుమడింపజేసిన మహిళా క్రీడాకారుల పట్ల పోలీసులు కనీసం గౌరవం చూపలేదు సరికదా తీవ్రమైన కాఠిన్యం ...2లో

### ఢిల్లీ పోలీసుల కస్టడీలో జంతర్ మంతర్

- అగ్రశ్రేణి రెజ్లర్లతో సహా 12 మందిపై కేసు నమోదు
- కాల్చి చంపుతామని రిటైర్డ్ ఐపీఎస్ బెదిరింపులు
- జంతర్ మంతర్ వద్ద అనుమతి లేదు: ఢిల్లీ పోలీసులు

వివరాలు 2లో..

# ఏం సాధించారు?

మోడీ పాలనకు తొమ్మిదేండ్లు. ఓసారి వెనక్కి తిరిగి చూసి, ఈ తొమ్మిదేండ్లలో ఆయన ఏం చేశారు అని సింహావలోకనం చేస్తే...నోట్ల రద్దు మొదలు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపుతో పాటు అక్కరకు రాని నిన్న మొన్నటి రాజదండం వరకూ గుర్తుకురావడం ఖాయం. సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని ఆయన ఏం చేశారని మరోసారి ఆలోచిస్తే, ఉన్న ప్యాసింజర్ రైళ్లకు స్పెషల్ అని ట్యాగ్‌లైన్ కట్టి ఎక్స్‌ప్రెస్ రైళ్ల చార్జీలు వసూలు చేయడం, భగ్గుమంటున్న నిత్యవసరవస్తువుల ధరలు కనిపిస్తున్నాయి. మోడీ పాలనలో సాధారణ పౌరుడికి ఒనగూరిన ప్రయోజనం ఏంటో దుర్బిణి వేసి వెతికినా ఏమీ కనిపించకపాయే! రోడ్లేశాం...బ్రిడ్జిలు కట్టాం అంటూ గోడీ మీడియా ప్రచారం చేసినా, అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా అవే పనులు కదా చేసేది! కొత్తగా మోడీ చేసింది ఏంటి అనే సజీవ ప్రశ్న సశేషంగానే కనిపిస్తున్నది. తొమ్మిదేండ్ల ప్రజానుభవంలో తమకోసం మోడీ ఏం చేయట్లేదనే విషయాన్ని మాత్రం ఓటర్లు గుర్తించేశారు. వరుస ఓటముల్ని బహుమానంగా ఇస్తూ, ఇక చాలించు నీ పాలన అంటూ చూపుడు వేలిపై సిరాచుక్కల్ని చూపిస్తూ హెచ్చరిస్తున్నారు.

## మాటలు ఘనం... చేతలు శూన్యం

## కీలక రంగాలకు మొండిచేయి

## మోడీ పాలనకు తొమ్మిదేండ్లు




**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్నారు. ఆయన తొలిసారిగా 2014 మే 26న ప్రధాని పదవిని చేపట్టారు. దేశంలో ఎక్కువ కాలం ఆ పదవిలో కొనసాగిన నాలుగో నేతగా, తొలి కాంగ్రెసేతర నాయకుడిగా రికార్డుకెక్కారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్ ఎక్కువ కాలం ఆ పదవిని నిర్వహించినా వారంతా కాంగ్రెస్‌కు చెందిన వారే. ఇక మోడీ హయాంలో దేశం అభివృద్ధి చెందడం మాట అటుంచి తిరోగమన బాట పట్టిందని ఈ తొమ్మిదేండ్లూ నిరూపిస్తున్నాయి. ప్రచార పటాటోపమే తప్పించి దేశానికి చేసిందేమీ కన్పించడం లేదు. విద్య, ఆరోగ్యం వంటి అనేక కీలక రంగాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఆ వివరాలను పరిశీలిస్తే...

**వృద్ధిరేటులో అసమానతలు**

ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలలో మన దేశం ఐదో స్థానంలో ఉంది. అమెరికా, చైనా, జపాన్, జర్మనీ దేశాల తర్వాతి స్థానం మనదే. అయినప్పటికీ ఇటీవలి సంవత్సరాలలో భారత జీడీపీ వృద్ధి రేటులో అసమానతలు కన్పిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణంగా కోవిడ్‌ను చెప్పవచ్చు.

అయితే అంతకుముందు కూడా దేశ ఆర్థిక పరిస్థితి ఏమంత బాగా లేదనే చెప్పాలి. 2016-17లో 8% వృద్ధిరేటు నమోదు కాగా ఆ తర్వాత అది కింది చూపులు చూస్తూనే వచ్చింది. 2017-18లో వృద్ధిరేటు 6.8 శాతానికి పడిపోయింది. ఆ సంవత్సరంలోనే జీఎస్టీని ప్రవేశపెట్టారు. 2018-19లో వృద్ధిరేటు 6.45 శాతానికి, 2019-20లో 3.87 శాతానికి తగ్గింది. 1920-21లో...అంటే కోవిడ్ కాలంలో ఈ రేటు -5.83 శాతానికి తగ్గినా 2021-22లో తిరిగి పుంజుకొని 9.05 శాతానికి చేరింది. కానీ 2022-23లో మళ్లీ తగ్గి 7% వద్ద నిలిచింది. తలసరి ఆదాయంలో కూడా అసమానతలే కన్పించాయి. గత తొమ్మిది సంవత్సరాలలో వార్షిక తలసరి ఆదాయం -8.86% నుండి ...2లో

**విద్య పైనా చిన్నచూపే**

విద్యా రంగాన్ని కూడా మోడీ సర్కారు చిన్నచూపు చూస్తోంది. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని ప్రభుత్వం గొప్పలు చెప్పు కుంటున్నప్పటికీ గత తొమ్మిది సంవత్సరాలలో జీడీపీలో విద్యా రంగంపై పెట్టిన వ్యయం 2.8%-2.9% దాటలేదు.

**గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కరువు**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేరుతున్న లబ్దిదారుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే ఉంది. అయితే ఇది సానుకూల సంకేతమేమీ కాదు. గ్రామీణ ప్రాంత ప్రజలకు చేయడానికి తగిన పనేమీ లభించకపోవడం వల్లనే తప్పనిసరి పరిస్థితులలో ఈ పథకంలో చేరుతున్నారు. 2014-15లో 4.14 కోట్ల కుటుంబాలు ఈ పథకాన్ని వినియోగించుకోగా ఆ సంఖ్య 2020-21 నాటికి 7.25 కోట్లకు చేరింది. గత సంవత్సరం 6.18 కోట్ల కుటుంబాలు ఈ పథకం కింద లబ్ది పొందాయి.



## జీఎస్ఎల్వీ-ఎఫ్ 12 రాకెట్ ప్రయోగం సక్సెస్

**సూళ్లూరుపేట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో రాకెట్‌ను విజయవంతగా ప్రయోగించింది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి సోమవారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు జీఎస్ఎల్వీ-ఎఫ్12 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ ప్రయోగానికి ఆదివారం ఉదయం 7.12 గంటలకు కౌంట్ డౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. 27.30 గంటలపాటు కౌంట్ డౌన్ ప్రక్రియ కొనసాగిన అనంతరం జీఎస్ఎల్వీ-ఎఫ్12 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరిగింది. 2232 కిలోల బరువు ఉండే ఎన్‌వీఎస్-01 అనే నేవిగేషన్ ...5లో

# వీఓఏల డిమాండ్లు నెరవేర్చాల్సిందే

### సర్కారు న్యాయం చేయకపోతే సత్తా ఏంటో చూపుతాం

- గులాంగిరీ సంఘాలు తమ ధోరణిని మార్చుకోవాలి
- చేతనైతే సహాయం చేయండి..లేకుంటే సైలెంట్‌గా ఉండండి: సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- వేలాదిగా తరలొచ్చిన ఐకేపీ వీఓఏలు..మహాధర్నా విజయవంతం
- జిల్లాల్లో అడుగడుగునా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

ఐకేపీ వీఓఏలు చేస్తున్న సమ్మెలో న్యాయముందనీ, వారి డిమాండ్లను రాష్ట్ర సర్కారు నెరవేర్చాల్సిందేనని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కోరారు. న్యాయం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో వీఓఏల సత్తా ఏంటో చూపుతారని హెచ్చరించారు. 18 వేల మందికి వేతనాలు పెంచాలని చేస్తున్న పోరాటంపై తప్పుడు ప్రచారం చేస్తున్న పాలకవర్గాల గులాంగిరీ ...5లో





## కేంద్రం విద్వేషపూరిత వైఖరిని ప్రతిబింబిస్తుంది

- రుణ పరిమితి కోత నిర్ణయం సరికాదు
- ఈ సమస్య దేశం మొత్తాన్నీ ప్రభావితం చేస్తుంది : కేరళ సీఎం విజయన్

**తిరువనంతపురం :** కేరళ రుణ పరిమితిని భారీగా తగ్గించాలని మోడీ సర్కారు తీసుకున్న నిర్ణయం రాష్ట్రం పట్ల కేంద్రం విద్వేషపూరిత వైఖరిని ప్రతిబింబిస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. కేంద్రం చేస్తున్న ఇలాంటి చర్యలు దేశంలోని సమాఖ్య పాలనా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు. కేరళలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న విజయన్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం జీఎస్టీ వంటి తమ(కేరళ) ఆదాయ వనరులను ...9లో

## పేదలందరికీ ఇండ్ల స్థలాలు పంచాల్సిందే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య




**నవతెలంగాణ-మట్టెవాడ**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అమలు చేయకపోవడం వల్లే రాష్ట్రవ్యాప్తంగా పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని ...9లో

## శాంతిభద్రతల సంరక్షణ మీ బాధ్యత

- బాలిక హత్యపై కఠిన చర్యలు తీసుకోండి
- 'షహబాద్ డెయిరీ' మర్డర్ కేసుపై ఎల్జీకి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ట్వీట్

**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని షహబాద్ డెయిరీలో చోటు చేసుకున్న బాలిక హత్య దేశరాజధానిలో శాంతిభద్రతల పరిస్థితులను మరోసారి ప్రశ్నార్థకంగా మార్చేశాయి. బాలిక హత్య ఇక్కడి శాంతిభద్రతల పరిస్థితులపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. బాలిక హత్య కేసులో కఠిన చర్యలు తీసుకోవాలనీ, నగరంలో ...9లో



# భూపోరాట పేదలపై ఖాకీల జులుం

### కోరుట్లలో అర్ధరాత్రి సీపీఐ(ఎం)నాయకుల అరెస్ట్.. గుడిసెల తొలగింపు

- ఆందోళనకు దిగిన మహిళలను అడ్డుకున్న పోలీసులు
- రాష్ట్ర నాయకుడు బాలకృష్ణను ఈడ్చుకుంటూ స్టేషన్‌కు తరలింపు
- నాయకులు, పలువురు మహిళలకు గాయాలు
- ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకూ పోరాటం ఆపబోమని పిలుపు
- సుమారు రెండు గంటలపాటు ఉద్రిక్తత

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని ఖండన**



**నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / మల్లాపూర్**

ఇండ్ల స్థలాల కోసం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాడుతున్న పేదలపై పోలీసులు జులుం ప్రదర్శించారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గుడిసెల్లో ఉన్న నాయకులను, యువకులను బలవంతంగా అరెస్టు చేశారు. ఆపై రెవెన్యూ అధికారులతో కలిసి గుడిసెలన్నింటినీ కూల్చేశారు. పేదలంతా కష్టపడి తవ్వుకున్న బావిని సైతం పూడ్చారు. దాంతో ఉదయం 8గంటలకే మహిళలంతా ఆర్డీఓ ఆఫీస్‌కు చేరుకున్నారు. అప్పటికే మోహరించిన పోలీసులు మహిళలను అడ్డుకున్నారు. ర్యాలీ చేపట్టేందుకు వచ్చిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు బాలకృష్ణను ఈడ్చుకెళ్లి స్టేషన్‌కు తరలించారు. ఈ సమయంలో మహిళలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దొరికినోళ్లను దొరికినట్టుగా మహిళలని కూడా చూడకుండా పోలీసులు లాగిపడేశారు. సుమారు రెండు గంటలపాటు ఉద్రిక్తత ఏర్పడింది.

**గుడిసెలు కూల్చి.. నాయకులను అరెస్టు చేసి**

49 రోజులుగా సాగుతున్న భూపోరాటాన్ని పలు విధాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం ఇక దాడులకే దిగింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో కరెంటు నిలిపివేసి చిమ్మచీకట్లో దాడులకు తెగబడింది. పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసికట్టుగా వచ్చి జేసీబీలతో గుడిసెలను ధ్వంసం చేశారు. పేదలు తవ్వుకున్న బావిని సైతం కూల్చివేశారు. అక్కడే నిద్రిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్ సహా యువకులను అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న పేదలంతా సోమవారం ఉదయ 8గంటలకే పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. భారీ ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపేందుకు సిద్ధమైన వారందరినీ అప్పటికే ఆర్డీఓ ఆఫీసు పరిసరాల్లోని గల్లిగల్లీలో మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. అక్కడికి చేరుకున్న సీపీఐ(ఎం) రాష్ట్ర ...9లో

# వాళ్లే నాకే రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారు

### పొంగులేటి, జూపల్లి బీజేపీలో చేరడం కష్టమే

- దేశానికి కమ్యూనిస్టు సిద్ధాంతం నేర్పిన గడ్డ తెలంగాణ
- ఖమ్మంలో కమ్యూనిస్టు ఐడియాలజీ ఎక్కువ
- అందుకే పొంగులేటి వెనుకడుగు : ఈటల రాజేందర్



**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు తమ పార్టీలో చేరటం కష్టమేనని బీజేపీ చేరికల కమిటీ చైర్మెన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తన అభిప్రాయపడ్డారు. రోజూ వారిద్దరితోనూ మాట్లాడుతున్నాననీ, అయితే, వారే తనకు రివర్స్‌లో కౌన్సిలింగ్ ఇస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశానికే కమ్యూనిస్టు సిద్ధాంతం నేర్పిన గడ్డ తెలంగాణ అనీ, ఖమ్మం జిల్లా ప్రజల్లో ఇప్పటికీ కమ్యూనిస్టు ఐడియాలజీ ఉందని చెప్పారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్నాయనీ, చివరకు టీడీపీ కూడా ఉందని చెప్పారు. ఆ జిల్లాలో అసలు బీజేపీ లేదన్నారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెనుకడుగు వేస్తున్నారన్నారు. బీజేపీలో చేరటానికి వారికి భౌతికంగా అనేక ఇబ్బందులున్నాయని చెప్పారు. ప్రియాకగాంధీని కలుస్తున్నారనే సమాచారంతోనే అప్పట్లో ఖమ్మంలో పొంగులేటి నివాసానికి వెళ్లామనీ, ఇప్పటివరకు కాంగ్రెస్‌లో చేరకుండా ఆపగలిగామని అన్నారు. కొందరు తాను అనని వ్యాఖ్యలను ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ అవలీలగా మింగేస్తారని ...9లో

**నవతెలంగాణపై స్పందన**
**ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016**

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

**అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.**

# ఢిల్లీ పోలీసుల కస్టడీలో జంతర్ మంతర్

## అగ్రశ్రేణి రెజ్లర్లతో సహా 12 మందిపై కేసు నమోదు

- కాల్చి చంపుతామని రిటైర్డ్ ఐపీఎస్ బెదిరింపులు
- మా ఫిర్యాదుపై కేసు నమోదుకు ఏడు రోజులు, మాపై మాత్రం ఏడు గంటల్లోనే : వినేశ్ ఫోగట్
- 1న దేశవ్యాప్త ఆందోళనలు : పది కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం రోజునే.. అగ్రశ్రేణి రెజ్లర్ల ఆందోళనను పోలీసులు అడ్డుకున్న తీరు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని ఆందోళన చేస్తున్న రెజ్లర్లు.. ఆదివారం కొత్త పార్లమెంట్ వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు సిద్ధమవ్వగా.. వారిని పోలీసులు క్రూరంగా అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు. వారి ఆందోళన కొనసాగితే దేశ ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి.

### అగ్రశ్రేణి రెజ్లర్లతో సహా 12 మందిపై కేసు నమోదు

అల్లర్లకు పాల్పడటం, ప్రభుత్వ అధికారుల విధులను అడ్డుకోవడం వంటి ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్రశ్రేణి రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా సహా 12 మందిపై ఈ ఎఫ్ఐఆర్ నమోదైంది. దీన్ని రెజ్లర్లు తీవ్రంగా ఖండించారు. "బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని మేం ఫిర్యాదు చేస్తే ఆయనపై కేసు నమోదు చేసేందుకు ఢిల్లీ పోలీసులకు ఏడు రోజులు పట్టింది. కానీ శాంతియుతంగా నిరసన చేస్తున్న మాపై ఏడు గంటల్లోనే కేసు పెట్టారు" అని వినేశ్ ఫోగట్ ఆవేదన వ్యక్తం చేశారు.

### మార్ఫింగ్ ఫొటోలు వైరల్..

ఇదిలా ఉండగా.. రెజ్లర్లను బలవంతంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని బస్సుల్లో ఎక్కించి వేర్వేరు చోట్లకు తరలించారు. అయితే ఆ ఫొటోలను కొందరు మార్ఫింగ్ చేయడంతో అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ మార్ఫింగ్ ఫొటోల్లో వినేశ్ ఫోగట్, సంగీత ఫోగట్ పోలీసు వ్యాన్లో కూర్చుని నవ్వుతూ సెల్ఫీ తీసుకున్నట్లుగా ఉంది. దీనిపై సాక్షి మాలిక్ స్పందిస్తూ.. 'అవి నిజమైన ఫొటోలు కాదు. కొందరు కావాలనే మార్ఫింగ్ చేశారు. అలాంటి వారికి సిగ్గు లేదు. మాకు చెడ్డపేరు తీసుకొచ్చేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే ఆ మార్ఫింగ్ ఫోటోతో నిజమైన ఫోటోను జత చేసి రెజ్లర్లకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.

### జంతర్ మంతర్ వద్ద అనుమతి లేదు: ఢిల్లీ పోలీసులు

రెజ్లర్ల ఆందోళనపై ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ తాజాగా స్పందించారు. 'గత 38 రోజులుగా జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేసిన రెజ్లర్లకు మేం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం. కానీ, వారు చట్టాన్ని అతిక్రమించారు. మేం చెప్పినా వారు వినిపించుకోలేదు. అందుకే అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. రెజ్లర్లు తమ దీక్షను కొనసాగించాలనుకుంటే అందుకు అనుమతి కోరుతూ అప్లికేషన్ ఇవ్వొచ్చు. అయితే జంతర్ మంతర్ వద్ద మాత్రం దీక్షకు అనుమతినివ్వలేం. అది కాకుండా మరో చోట వారికి అనుమతి కల్పిస్తాం' అని అన్నారు.

### పోలీస్ కస్టడీలో జంతర్ మంతర్

ఆదివారం ఘటన తరువాత జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల సభాస్థలిని పోలీసులు ధ్వంసం చేశారు. రెజ్లర్ల సామాగ్రిని అక్కడ నుంచి ఖాళీ చేయించారు. ప్రస్తుతం అక్కడ 144 సెక్షన్ విధించారు. ఆందోళనకారులు, ఇతరులను జంతర్ మంతర్ లోపలికి అనుమతించట్లేదు. జంతర్ మంతర్ మొత్తం పోలీస్ కస్టడీలో ఉంది. వందలాది పోలీసుల పహారాలో ఆ ప్రాంతం ఉంది.

### కాల్చి చంపుతామని రిటైర్డ్ ఐపీఎస్ బెదిరింపులు

ఈ వ్యవహారంపై రిటైర్డ్ ఐపీఎస్ ఒకరు ట్విట్టర్‌లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందుకు ఒలింపిక్ పతకం విజేత బజరంగ్ పూనియా ధీటుగా బదులిచ్చారు. రిటైర్డ్ ఐపీఎస్, కేరళ పోలీస్ మాజీ చీఫ్ ఎన్ సి ఆస్తానా ఈ ట్వీట్ చేశారు. 'పరిస్థితులు బట్టి మీపై కాల్పులు జరుపుతారు. తప్ప మీరు చెబితే కాదు. ఒక బస్తా చెత్తను పడేసినట్లే.. మిమ్మల్ని లాగి పడవేస్తాం. సెక్షన్ 129 ప్రకారం పోలీసులకు కాల్పులు జరిపే అధికారం ఉంది.

సమయం వస్తే ఆ కోరిక నెరవేరుతుంది. పోస్ట్‌మార్టం టేబుల్‌పై మళ్లీ కలుద్దాం' అంటూ రెజ్లర్లను ఉద్దేశించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ట్వీట్ పై భజరంగ్ పునియా స్పందిస్తూ.. 'ఈ ఐపీఎస్ అధికారి మమ్మల్ని కాల్చడం గురించి మాట్లాడుతున్నారు. సోదరా, మేము మీ ముందున్నాం. ఎక్కడికి రావాలో చెప్పండి. మీ బుల్లెట్లకు మా ఛాతీని చూపుతామని మీకు ప్రమాణం చేస్తున్నా. ఇప్పటి వరకు రెజర్లు బుల్లెట్లు మినహా మిగతావన్నింటినీ ఎదుర్కొన్నారు. ఇక మిగిలింది అదొక్కటే, అది కూడా తీసుకురండి' అంటూ హిందీలో ట్వీట్ చేశారు.

### జూన్ 1న దేశవ్యాప్త ఆందోళనలు

**పది కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు**

లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ పై కాకుండా, దానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మల్లయోధులపై అణచివేతను నిరసించాలని పది కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చాయి. రెజ్లర్లపై కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అణచివేతను ఖండించాలనీ, దానికి వ్యతిరేకంగా జూన్1న నిరసన కార్యక్రమా లు చేపట్టాలని కేంద్ర కార్మిక సంఘాలు తమ అనుబంధ సంఘాలకు పిలుపునిచ్చా యి. ఈ మేరకు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, ఏఐయూటీయూసీ, టీయూసీసీ, సేవా, ఎఐసీసీటీయూ, ఎల్పీఎఫ్, యూటీయూసీ సంఘాలు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి.

# మహిళా లోకానికి ఇదేం సందేశం?

(మొదటిపేజీ తరువాయి)

ప్రదర్శించారు. మహిళలు భరతమాత ముద్దుబిడ్డలంటూ పొగడ్తలతో ముంచెత్తే పాలకులు రెజ్లర్లపై చూపించే గౌరవం ఇదేనా అని క్రీడాకారులు నిలదీస్తున్నారు. 'ఇదంతా చూసి నేను చాలా విచారించాను. భారత క్రీడా రంగానికే ఇది చీకటి రోజు' అని టోక్యో ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా వ్యాఖ్యానించారు. పోలీసులు ఇలా ప్రవర్తించి ఉండాల్సింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. నిజమే.. పరిస్థితిని చక్కదిద్దడానికి రెజ్లర్లు ప్రభుత్వా నికి కావాల్సినంత సమయం ఇచ్చారు. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్య తీసుకోవాలంటూ రెజ్లర్లు జనవరిలోనే గళం విప్పారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు ఒలింపిక్ పతక విజేతలు ఎంసీ మేరీకోమ్, యోగేశ్వర్ దత్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం అదే నెల 23న ప్రకటన చేసింది. మేరీకోమ్ బీజేపీ మాజీ ఎంపీ కాగా దత్ ఆ పార్టీ సభ్యుడు. విచారణ కోసం భారత ఒలింపిక్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కమిటీలో కూడా వీరిద్దరూ సభ్యులే. ఇలాంటి ఆరోపణలు వచ్చిన సందర్భాలలో జరిపే విచారణల్లో క్రీడా శాఖ, ఒలింపిక్ అసోసియేషన్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి.

గత సంవత్సరం సైక్లింగ్ కోచ్, సెయిలింగ్ కోచ్‌లపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చినప్పుడు క్రీడా శాఖ వెంటనే స్పందించింది. ఫిర్యాదు అందగానే వీరిద్దరి కాంట్రాక్టులను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు చేసింది. అంతేకాక మహిళా అథ్లెట్లకు బాసటగా నిలిచే విషయంలో జాతీయ క్రీడా సమాఖ్యలకు మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఈ ఇద్దరు కోచ్‌లకూ రాజకీయాలతో సంబంధం లేదు. అందుకే అధికారులు వేగంగా స్పందించారు. కానీ ఇప్పుడు ఆరోపణలు వచ్చింది సాక్షాత్తూ అధికార పార్టీ ఎంపీ పైన. ఆయనపై విచారణ కోసం ఏర్పాటు చేసిన రెండు కమిటీలు నివేదికలు అందించినా వాటిని నేటి వరకూ బయటపెట్టలేదు. కనీసం ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు సైతం ఇవ్వలేదు. ఇది చాలదన్నట్లు భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, ప్రముఖ క్రీడాకారిణి పీటీ ఉష రెజ్లర్లపైనే మండిపడ్డారు. వారిలో క్రమశిక్షణ లోపించిందని ఆరోపించారు.

బీజేపీతో 2015 నుండి సంబంధాలున్న అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే కూడా రంగంలోకి దిగారు. రెజ్లర్లు దేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తు న్నారంటూ ఆయన దుయ్యబట్టారు. మహిళా రెజ్లర్లకు పతకాలు వచ్చినప్పుడు వారిని పొగడ్తలతో ముంచెత్తిన ప్రధాని మోడీ ఇప్పుడు మౌనముద్రలోకి జారుకున్నారు. ఇలాంటి నాయకులు మహిళా లోకానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారో గమనించా ల్సిన అవసరం ఉంది.

## గిరిజన ఆశ్రమ సీఆర్టీలకు 12 నెలల వేతనం

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (సీఆర్టీ)కు 12 నెలల వేతనాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రస్తుతం వారికి 10.5 నెలలకు మాత్రమే వేతనం ఇస్తున్నామని తెలిపారు. ఇతర గురుకులాల తరహాలో 2022-23 విద్యాసంవత్సరం నుంచే 12 నెలల వేతనం ఉత్తర్వులను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

**టీఎస్‌యూటీఎఫ్ హర్షం**

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీలకు 12 నెలల వేతనం మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి హర్షం ప్రకటించారు.

**సీఎంకు కృతజ్ఞతలు : పీఆర్టీయూటీఎస్**

రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీలకు 12 నెలల వేతనం మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు టి హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్‌కు పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## 'అమరవీరులను కించ పరిచేలా హరీశ్‌రావు వ్యాఖ్యలు'

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవవేడుకలు చేయడం హాస్యాస్పదమంటూ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించడం ద్వారా అమర వీరులను కించపరిచారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జీ. నిరంజన్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.

# ఏం సాధించారు?

(మొదటిపేజీ తరువాయి)

7.59 మధ్య కొనసాగింది.

**ఆరోగ్య రంగంపై శీతకన్ను**

మోడీ ప్రభుత్వం ఆరోగ్య రంగంపై శీతకన్ను వేసింది. కోవిడ్ మహమ్మారి దేశాన్ని కుదిపేసినా ఈ రంగంపై చేసిన ఖర్చులో పెరుగుదల కన్పించడం లేదు. 2014-15 నుండి 2022-23 వరకూ ఈ రంగంపై పెట్టిన ఖర్చు జీడీపీలో కేవలం 1.2%-2.2% మధ్యే ఉంది. ప్రజారోగ్యంపై పెడుతున్న ఖర్చులో కేంద్ర ప్రభుత్వ వాటా కేవలం 12 శాతమే. కానీ దేశ ప్రజలు మాత్రం తమ ఆదాయంలో 52% వరకూ ఆరోగ్యంపై ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

**పెద్ద నోట్ల రద్దుతో ఒరిగింది శూన్యం**

పెద్ద నోట్ల రద్దు ఓ పెద్ద సాహసోపేత నిర్ణయమని ప్రభుత్వం డాంబికాలు పలికినా ఒరిగింది ఏమీలేకపోగా ఆర్థికవ్యవస్థకు నష్టమే మిగిల్చింది. నల్లధనాన్ని వెలికితీయడం మాట అటుంచితే పన్ను-జీడీపీ దామాషా ఏ మాత్రం పెరగలేదు. నగదు వినియోగం కూడా తగ్గలేదు. ఉదాహరణకు గత తొమ్మిది సంవత్సరాలలో పన్ను-జీడీపీ నిష్పత్తి 4.78-6.02% మధ్యన ఉన్నది. దీనికి భిన్నంగా కరెన్సీ-జీడీపీ నిష్పత్తి 2014-15లో 11.6% ఉంటే 2020-21లో 14.4 శాతానికి పెరిగింది. అయితే ఆ తర్వాతి సంవత్సరం అది కొంత తగ్గింది. డిజిటల్ లావాదేవీలను ఎంతగా ప్రోత్సహించినప్పటికీ ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు.

**ఎగుమతులూ అంతంతే**

మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి చర్యలు ఎన్ని తీసుకుంటున్నప్పటికీ దేశం నుండి సరుకుల ఎగుమతులు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రపంచ సరుకుల ఎగుమతులలో మన వాటా 2014లో 1.69% ఉంటే 2021 నాటికి 1.77% మాత్రమే పెరిగింది.

**నత్తనడకన భారీ ప్రాజెక్టులు**

దేశంలో మౌలిక సదుపాయాల రంగంలో భారీ ప్రాజెక్టులు ఇప్పటికీ నత్తనడకనే సాగుతున్నాయి. బులెట్ ట్రైన్ ప్రాజెక్ట్ అయితే ఇంకా పట్టాలు ఎక్కనే లేదు.

**ఎఫ్‌డీఐలు పెరిగినా...**

మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో (ఎఫ్‌డీఐలు) పెరుగుదల కన్పించింది. 2014-15లో 45 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎఫ్‌డీఐలు 2021-22 నాటికి 84.83 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే 2022-23లో మన దేశానికి 70 బిలియన్ డాలర్ల ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం ముద్ర యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన వంటి పలు పథకాలు ప్రవేశపెట్టినా అవి పేదల బతుకులను ఏ మాత్రం మార్చలేకపోయాయనే చెప్పాలి.



## జూన్ 2న గన్‌పార్కు నుంచి గాంధీభవన్‌కు ర్యాలీ : మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని జూన్ 2న గన్‌పార్కు నుంచి గాంధీభవన్‌కు ర్యాలీ నిర్వహిస్తామని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. అందుకోసం పార్టీ పక్షాన కమిటీని నియమిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరివల్ల వచ్చిందో ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరూ ఎలా మోసపోయారనే విషయాన్ని ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం కష్టపడిన ఎంపీలు, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు సన్మానం చేస్తామన్నారు. కేసీఆర్ కుటుంబానికి తప్ప రాష్ట్రంలోని ఉద్యమకారులకు ఉద్యోగాలు దక్కలేదన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలు ఇంకా సహాయం కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. బంగారు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయన్నారు. ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి కేసీఆర్ ప్రజలందరినీ మోసం చేశారని చెప్పా రు. కేసీఆర్‌కు ఓటేస్తే తెలంగాణ భూములు ఆక్రమించుకున్నారని విమర్శించారు. సోనియా స్థానంలో ఇంకెవరూ ఉన్న తెలంగాణ వచ్చేది కాదన్నారు.

**కర్నాటక సీఎంను కలిసిన వీహెచ్**

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను బెంగళూరులోని ఆయన నివాసంలో కలిసి మాజీ ఎంపీ వి హనుమంతరావు సోమవారం కలిశారు. జూన్‌లో తెలంగాణలో జరగనున్న బీసీ గర్జన సభకు ముఖ్యఅతిథిగా రావాలని ఆయన్ను కోరారు. ఇదే విషయమై తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేత కూడా ఆహ్వానం అందిస్తారని తెలిపారు.వీహెచ్ వెంట తమిళనాడు పీసీసీ అధ్యక్షులు కె.ఎస్.అళగరి తదితరులు ఉన్నారు. కర్నాటక సీఎంగా ఎంపికైనందుకు ఆయనకు వీహెచ్ అభినందనలు తెలిపారు.

# కబ్జాదారులకు అండగా పోలీసులు

## 'కోరుట్ల' లాఠీచార్జిని ఖండిస్తున్నాం : తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నక్రమంలో వారిపై అర్ధరాత్రి పోలీసులు జులూం ప్రదర్శించడం, దొంగలను అరెస్టు చేసినట్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య విమర్శించారు. ప్రజాప్రతినిధులు, కబ్జాదారులకు అండగా ఉంటున్న పోలీసులు పేదలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లాఠీచార్జిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ, జగిత్యాల నాయకులు తిరుపతినాయక్, ఐదుగురు మహిళలతో సహా పది మంది తీవ్రంగా గాయపడ్డారని, ఓ మహిళ పన్ను విరిగిందని తెలిపారు. 50మందిని అరెస్టు చేసి పోలీసుస్టేషన్లలో నిర్బంధించారని అన్నారు. ఇది హేయమైన చర్యగా పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుజామున నిద్రిస్తున్న 40మంది గుడిసెవాసులను అక్రమంగా అరెస్టు చేశారనీ, వారిని విడుదల చేయాలని కోరారు. ఆర్‌డీఓ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నాకు ప్రయత్నించిన వారిని పోలీసులు దాడి చేసి అరెస్టు చేశారని తెలిపారు. గుడిసెవాసుల మీద నిర్బంధం ఆపాలని, వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**మంత్రి జోక్యం చేసుకోవాలి**
**ప్రజాసంఘాల పోరాట వేదిక వినతి**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జెమ్మిగద్దె సర్వే నెం.923లో 52 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమించడానికి రియల్టర్లు ప్రయతిస్తుంటే, సీపీఐ(ఎం), ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో దాన్ని అడ్డుకున్నవారిపై లాఠీఛార్జి చేయడం శోచనీయమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, రజకవృతిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య అన్నారు. ఈ మేరకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వారు సోమవారం వినతి పత్రం సమర్పించారు. లేఖ రాశారు. ఈ విషయంపై జోక్యం చేసుకుని అరెస్టు చేసినవారిని విడుదల చేయించాలని, గుడిసెవాసులందరికీ పటాలను ఇప్పించాలని మంత్రిని కోరారు. మంత్రి స్పందిస్తూ సమస్యను త్వరిగతిన పరిష్కరిస్తామని హామీనిచ్చారు. స్థానిక పోలీసు అధికారులతో ఆయన మాట్లాడారు.

**పోలీసు నిర్బంధకాండ ఆపాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే వారిని పోలీసులు అర్ధరాత్రి దొంగలను అరెస్టు చేసినట్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్ రాములు అన్నారు. అరెస్టు చేసిన గుడిసెవాసులను, నాయకత్వం వహిస్తున్న సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకష్ణ, జగిత్యాల జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుడిసెవాసులను, నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను, ఎమ్మెల్యే అనుచరులను ఏమీ చేయలేని పోలీసులు పేదలపై తమ ప్రతాపం చూపటం దారుణమన్నారు. రెవెన్యూ భూమికి, సివిల్ పోలీసులకు ఉన్న సంబంధమేంటో తెలిపాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పేదలందరూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉండడం నేరం ఎలా అవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి, పేదలపై దౌర్జన్యం, బెదిరింపులకు దిగుతున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



**బిజినెస్**

## ఐటి రంగంలో తగ్గిన ఎఫ్‌డిఐలు

- 2022-23లో 22 శాతం పతనం



**న్యూఢిల్లీ:** గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో భారత్‌లోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లు 22 శాతం పతనమై 46 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయని డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) గణంకాలు తెలిపాయి. ముఖ్యంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఎఫ్‌డిఐలు తగ్గాయని వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది 2021-22లో 58.77 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. ఈక్విటీ, ఇతర పెట్టుబడులను కలిపి స్థూలంగా 2022-23లో 16.3 శాతం పతనమై 70.97 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని డిపిఐఐటి తెలిపింది. ఇంతక్రితం ఏడాదిలో 84.83 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు చోటు చేసుకున్నాయి. తయారీ రంగం, కంప్యూటర్ సర్వీసెస్, కమ్యూనికేషన సర్వీసెస్‌లో అధికంగా ఎఫ్‌డిఐలు పడిపోయాయి.

2022-23 ఏప్రిల్ నుంచి మార్చి కాలంలో సింగపూర్ నుంచి అత్యధికంగా 17.2 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు వచ్చాయి. మారిషాస్ నుంచి 6.13 బిలియన్లు, అమెరికా నుంచి 6 బిలియన్లు, యుఎఇ నుంచి 3.35 బిలియన్ల పెట్టుబడులు నమోదయ్యాయి. నెథర్లాండ్స్ నుంచి 2.5 బిలియన్లు, జపాన్ (1.8 బిలియన్లు), బ్రిటన్ (1.73 బిలియన్లు), సైప్రస్ (1.27 బిలియన్లు) తదితర దేశాల నుంచి పెట్టుబడులు వచ్చాయి. మారిషాస్, అమెరికా, నెథర్లాండ్స్, జర్మనీ దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డిఐల్లో అధిక తగ్గుదల చోటు చేసుకుంది. 2021-22లో ఆటోమొబైల్ రంగంలోకి 7 బిలియన్ల పెట్టుబడులు రాగా.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 1.9 బిలియన్లు మాత్రమే వచ్చాయి. 2022-23లో మహారాష్ట్రలోకి అత్యధికంగా 14.8 బిలియన్ల పెట్టుబడులు వచ్చినప్పటికీ.. ఇంతక్రితం ఏడాది 15.44 బిలియన్లతో పోల్చితే తక్కువగానే నమోదయ్యాయి. కర్నాటక రాష్ట్రంలోకి 10.42 బిలియన్లు, గుజరాత్‌లోకి 4.71 బిలియన్ల చొప్పున వచ్చాయి. తమిళనాడు, తెలంగాణ, హర్యాణ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోకి వచ్చే ఎఫ్‌డిఐల్లో తగ్గుదల చోటు చేసుకుంది. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాల్లో ఈక్విటీ రంగంలోకి వచ్చే ఎఫ్‌డిఐల్లో భారీ తగ్గుదల నమోదయ్యింది.

## నాట్కో ఫార్మా లాభాల్లో 345 శాతం వృద్ధి

**హైదరాబాద్ :** ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ నాట్కో ఫార్మా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 345 శాతం వృద్ధితో రూ.275.8 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.50.5 కోట్లు, గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో రూ.62.3 కోట్ల చొప్పున లాభాలు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ సంస్థ రెవెన్యూ క్రితం క్యూ4లో 51.80 శాతం పెరిగి రూ.926.9 కోట్లుగా చోటు చేసుకుంది. 2021-22 క్యూ4లో రూ.610.6 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఆర్థిక సంవత్సరం 2022-23లో స్థూలంగా నాట్కో రెవెన్యూ 37.6 శాతం పెరిగి రూ.2811.7 కోట్లుగా నమోదయ్యింది. కంపెనీ లాభాలు రూ.715.3 కోట్లుగా ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది రూ.170 కోట్ల లాభాలతో సరిపెట్టుకుంది. బ్రిటన్ కంపెనీ జిస్టా ఫార్మాను పూర్తిగా స్వాధీనం చేసుకోనున్నట్లు తెలిపింది. అదే విధంగా కొలంబియాలో లక్ష డాలర్ల లోపు పెట్టుబడితో అక్కడ ఓ సబ్సీడరీ కంపెనీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. సోమవారం బిఎస్ఇలో నాట్కో షేర్ విలువ 0.91 శాతం పెరిగి రూ.635.10 వద్ద ముగిసింది.

## ఆప్టిమస్‌తో షావోమి జట్టు

**న్యూఢిల్లీ :** ప్రముఖ స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టివి బ్రాండ్ షావోమి ఇండియా తన 'మేక్ ఇన్ ఇండియా' ప్రయాణాన్ని బలోపేతం చేయడానికి ఆప్టిమస్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. కేబుల్‌రహిత ఆడియో ఉత్పత్తులను స్థానికంగా తయారు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ విభాగంలో దేశీయ ఛాంపియన్లతో కార్యకలాపాల విస్తరణ, తయారీ భాగస్వామ్యాల ద్వారా షావోమి భారత్ పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపింది. వచ్చే రెండేండ్లలో స్మార్ట్‌ఫోన్ దేశీయ విలువ జోడింపులో 50 శాతం పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

## వీక్‌ఫీల్డ్ ఫుడ్స్ నుంచి రెండు నిమిషాల్లో డెజర్ట్




**హైదరాబాద్:** ఆహారోత్పత్తుల కంపెనీ వీక్‌ఫీల్డ్ ఫుడ్స్ కొత్తగా ఇన్‌స్టంట్ కస్టర్డ్ మిక్స్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. రెండు నిమిషాల్లో ఈ డెజర్ట్ రెడీ అవుతుందని పేర్కొంది. ఆరు దశాబ్దాలుగా డెజర్ట్ మిక్స్‌ల విభాగంలో ఆధిపత్యం కలిగి ఉన్నామని వీక్‌ఫీల్డ్ ఫుడ్స్ సిఇఒ సచ్‌దేవా పేర్కొన్నారు. నూతన ఇన్‌స్టంట్ కస్టర్డ్ మిక్స్ 2 నిమిషాల్లో గొప్ప రుచిని అందిస్తుందన్నారు. ఒక్క సాచెట్ ధర రూ.25గా నిర్ణయించామన్నారు.

## మోబిల్ ప్రచారకర్తగా హృతిక్ రోషన్

**న్యూఢిల్లీ:**చమురు ఉత్పత్తుల కంపెనీ మోబిల్ తన బ్రాండ్ అంబాసీడర్‌గా హృతిక్ రోషన్‌ను నియమించుకున్నట్లు తెలిపింది., "భారత్‌లో మోబిల్ లూబ్రికెంట్స్ కోసం హృతిక్ రోషన్‌తో భాగస్వామ్యం మాకు ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తుంది. దేశ లూబ్రికాంట్ అవసరాలను పూరిస్తామనే మా మాటకు వ్యాపార భాగస్వాములు, వినియోగదారులలో విశ్వాసం కలిగించేలా హృతిక్ వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుందని మేము నమ్ముతున్నాము." అని ఎక్సాన్ మొబిల్ లూబ్రికెంట్స్ సిఇఒ విపిన్ రాణా పేర్కొన్నారు.

## డికె శివకుమార్‌తో షర్మిల భేటీ

- రాజకీయాలపై చర్చ



**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

కర్నాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్‌ను వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం బెంగళూరులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారి మధ్య రాజకీయ చర్చ జరిగినట్టు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బాధ్యతలు తీసుకుని వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని డికె శివకుమార్ షర్మిలను కోరినట్టు తెలిసింది. ఏపీలో వైఎస్ఆర్, టీడీపీలను ఎదుర్కొనేందుకు షర్మిల బలమైన నేతగా కాంగ్రెస్ భావిస్తున్నది. ఇప్పటికే ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ కూడా షర్మిలతో మాట్లాడినట్టు ప్రచారం జరుగుతున్నది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, వైఎస్ఆర్‌టీపీ పొత్తు పెట్టుకునేందుకు డికే రాయబారం చేస్తున్నట్టు మరో వాదన కూడా వినిపిస్తున్నది. 15 రోజుల్లోనే డికేతో షర్మిల రెండుసార్లు భేటీ కావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమవుతున్నది. .

# చెరువుల 'కబ్జా'

## కనిపించని బఫర్ జోన్లు



**మొరంతో పూడ్చేసి ఇండ్ల నిర్మాణాలు**

- శిఖం భూములు,ఎఫ్‌టీఎల్ పరిధిలో వెంచర్లు, కాలనీలు
- బడా నాయకుల చేతుల్లో శిఖం భూములు
- పట్టించుకోని అధికారులు

**నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి**

చెరువులు, కుంటలకు రక్షణ లేకుండా పోయింది. బఫర్ జోన్లు కనిపించడం మాయమవుతున్నాయి.. తూములు కనుమరుగవుతున్నాయి.. భూముల ధరలు పెరగడంతో.. రియల్ మాఫియా చెరువులు, శిఖం భూములను మొరంతో పూడ్చేసి వెంచర్లు, కాలనీలు ఏర్పాటు చేస్తోంది. ఆ పరిధిలో ఇండ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. ఇందులో కొందరు ప్రజా ప్రతినిధులు కూడా ఉంటున్నారు. ఎప్పటికప్పుడూ చెరువులను సర్వే చేసి హద్దులు నిర్ణయించాల్సిన అధికారులు అక్రమార్కులకే సపోర్ట్ చేస్తుండటంతో హద్దులు చెరిగిపోతున్నాయి. దీంతో చెరువుల గొలుసుకట్టు కూడా తెగిపోయి వరద నీరంతా వృథాగా కృష్ణానదిలో కలుస్తోంది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం 25 ఎకరాల్లోపు విస్తీర్ణం ఉన్న చెరువులకు, 9 మీటర్లు, 25 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న చెరువులకు 30 మీటర్ల వరకు బఫర్ జోన్ ఉండాలి. ఆ పరిధిలో ఎలాంటి నిర్మాణాలకూ అనుమతి ఇవ్వకూడదు. కానీ ఈ నిబంధనలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. ప్రజాప్రతినిధుల అండతో ఆక్రమణదారులు చెరువులను మొరంతో పూడ్చి ఇండ్లు కట్టి అమ్మకానికి పెడుతున్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని పెద్దచెరువు, నాగర్‌కర్నూల్ పట్టణ సమీపాన ఉన్న కేసరి సముద్రం, పుట్నాల చెరువు, తెలకపల్లి పెద్ద చెరువు ఆక్రమణలకు గురవుతున్నాయి. 60 ఎకరాలకు పైగా ఉండాల్సిన మహబూబ్‌నగర్ పెద్ద చెరువు 20 ఎకరాలకు కుచించుకుపోయింది. నాగర్ కర్నూల్ కేసరి సముద్రం ఆక్రమణల కారణంగా ప్రస్తుతం 30 ఎకరాలకు పరిమితమైంది.

**ఆగని ఆక్రమణలు**

అక్రమార్కులు చెరువులను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో వారికి అడ్డూ అదుపు లేకుండా పోయింది. పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి సమీపాన ఉన్న వడ్లోనికుంట గతంలో 70 ఎకరాలకు సాగు ఇచ్చేది. లింగాల పట్టణానికి చెందిన ఓ ప్రముఖ నాయకుడు ఈ చెరువు శిఖం భూములన్నీ రియల్ ఎస్టేట్‌గా మార్చి అమ్ముకున్నారు. వ్యవసాయ బావులను సైతం ధ్వంసం చేశారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్ రహదారి సమీపాన జరుగుతున్న ఈ అక్రమాలు అధికారులకుగానీ ప్రజాప్రతినిధులకుగానీ కనబడకపోవడం విచిత్రం. ఇక్కడి భూముల్లో వెనుకబడిన తరగతులకు చెందిన వారివే అధికంగా ఉన్నాయి. పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామ సమీపాన నరసింహ కుంటను కొందరు అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మొరంతో పూడ్చివేసి రియల్ ఎస్టేట్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జేసీబీలు టిప్పర్లతో రాత్రింబవళ్లు చెరువును పూడ్చుతున్నారు. గతంలో ఈ చెరువు కింద 50 ఎకరాలకు పైగా సాగు అయ్యేది. ప్రస్తుతం చెరువును పూర్చడంతో ఆయకట్టుకు సాగు నీరు అందడం లేదు. ఈ చెరువు పూడ్చివేతలో స్థానిక ప్రజాప్రతినిధుల హస్తమున్నట్టు సమాచారం. ఇదే గ్రామంలోఉన్న శేషయ్య చెరువు కూడా పూర్తిగా ఆక్రమణకు గురి కావడంతో చెరువు ఆనవాళ్లు లేకుండా పోయాయి. తూములు బంద్ చేసి అలుగులు విప్పేశారు. సాతాపూర్ గ్రామ సమీపాన ఉన్న రసూల్ కుంట పాతినేని చెరువు సైతం కనుమరుగవుతున్నాయి. గతంలో ఈ చెరువుల నుంచి సాగునీరు వచ్చి పంట పొలాలు కళకళలాడేవి. నేడు నీళ్ల లేక పశుపక్షాదులకు దాహార్తి కూడా తీరడం లేదు.

**తెగిన గొలుసుకట్టు**

ప్రజల సాగు, తాగునీటి అవసరాల కోసం కాకతీయులు అప్పట్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 6575 గొలుసుకట్టు చెరువులు, కుంటలు నిర్మించారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ విస్తరించడం, కబ్జాలు పెరిగిపోవడం వల్ల సుమారు 1250 చెరువులు, కుంటలు పూర్తిగా కనుమరుగయ్యాయి. దీంతో గొలుసుకట్టు తెగిపోయి అధిక వర్షాలు వస్తే నీరంతా కృష్ణానది పాలవుతుంది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు మొత్తం పంట పొలాలు నీట మునిగాయి. చెరువులు, ఆనకట్టలు ఉంటే వరదలు తగ్గేవి.

**కబ్జాదారులను కట్టడి చేయాలి**
**వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి- నాగర్‌కర్నూల్**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఊరకుంటలు, చెరువులు కబ్జా అవుతున్నాయి. ముఖ్యంగా కేసరి సముద్రాన్ని కొంతమంది కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి ఫామ్‌హౌస్‌లు నిర్మించారు. ప్రతిపక్షాలు ఆందోళనలు చేయడంతో బఫర్ జోన్ పరిమితిని నియమించారు. అయినా అక్రమాలు ఆగడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎఫ్‌టిఎల్ నిర్ణయించి ఆక్రమణ నుంచి రక్షించాలి.

## వీఓఏలను అడ్డుకున్న పోలీసులు..అరెస్టులు



**నవతెలంగాణ- విలేకరులు**

ఐకేపీ వీఓఏల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాకు బయలుదేరిన వీఓఏలను ఎక్కడికక్కడ పోలీసులు అడ్డగించారు. తెల్లవారుజామునే నాయకులను అరెస్టు చేశారు. అరెస్టులను నిరసిస్తూ పలుచోట్ల వీఓఏలు ధర్నా చేశారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో సీఐటీయూ నాయకులను, వీఓఏలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలానికి చెందిన వీఓఏలను పోలీసులు అరెస్టు చేసి నర్సాపూర్(జి) పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరికి కాంగ్రెస్ నాయకులు మద్దతుగా నిలిచారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోనూ మహాధర్నాకు సిద్ధమై వెళ్తున్న వీఓఏలను అరెస్ట్ చేసి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలానికి చెందిన ముగ్గురు గ్రామ దీపికలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు గ్రామదీపికలను ఆదివారం రాత్రే పోలీసులు నిర్బంధించారు. ఇంత నిరంధం విధించినా వీఓఏలు మొక్కవోని దీక్షతో తెగించి హైదరాబాద్ ఇందిరాపార్కు వద్దకు చేరుకుని ధర్నాలో పాల్గొన్నారు.

**మాడ్గులపల్లిలో..**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లోని వీఓఏలు హైదరాబాద్‌కు బయలుదేరగా.. మార్గమధ్యంలో మాడుగులపల్లి మండల కేంద్రంలో టోల్ ప్లాజా వద్ద పోలీసులు అడ్డగించి అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి టోల్‌గేట్ వద్దకు చేరుకుని వీవోఏలతోపాటు ధర్నాలో పాల్గొన్నారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు అనుమతి ఉన్నప్పటికీ అడ్డుకోవడం.. అరెస్టు చేయడం ఏంటని పోలీసులను నిలదీశారు. వీఓఏలను పంపించాలని పోలీసు ఉన్నతాధికారితో ఫోన్‌లో రంగారెడ్డి మాట్లాడారు. అనంతరం వీవోఏలందరినీ వాహనాలు ఎక్కించి హైదరాబాద్ పంపించారు

నల్లగొండల్లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్యను, జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, తిప్పర్తి, చిట్యాల, మాడుగులపల్లి, అనేక చోట్ల వీవోఏలను హైదరాబాదు వెళ్లకుండా అడ్డుకొని ముందస్తు అరెస్టులు చేశారు. చిట్యాలలో సోమవారం తెల్లవారు జామున ఐదు గంటలకు సీపీఐ(ఎం), సీఐటీయూ జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాస్‌ను ఇండ్ల వద్దే అరెస్టు చేశారు.

# రాచరికాన్ని ముందుకు తెస్తున్న మోడీ సర్కార్

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



**నవతెలంగాణ -రామన్నపేట**

రాజ్యాంగ విలువల్ని కాలరాసి రాచరికాన్ని ముందుకు తెస్తున్న మోడీ సర్కార్ విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడం గ్రామంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నూతన భవన నిర్మాణానికి చెరుపల్లి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో మొదటి ప్రతిపక్ష నాయకుడు, ఉత్తమ పార్లమెంటేరియన్ పుచ్చలపల్లి సుందరయ్య పేరున నిర్మించే విజ్ఞాన కేంద్రం గ్రామంలో విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచన, సామాజిక సేవాదక్పథం పెంపొందిస్తుందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం మనదన్నారు. పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంలో భారత లౌకిక, సారభౌమత్వానికి వ్యతిరేకంగా క్రతువులు నిర్వహించి, దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాచరికపు కాలంనాటి రాజదండాన్ని పట్టుకుని మత మౌఢ్యంతో పూజలు నిర్వహించడం, భారత రాష్ట్రపతిని ఆహ్వానించకుండా సాధువులు, సన్యాసుల కాళ్లకు దండం పెట్టడం ఏంటని ప్రశ్నించారు. మోడీ నియంతలా వ్యవహరిస్తూ దేశ ప్రతిష్టతను దేబ్బతీశారని విమర్శించారు. చట్టాలను రూపొందించే భారత పార్లమెంటును మత ఛాందసాల కేంద్రంగా మార్చడంలో బీజేపీ పాలన లక్ష్యం ఎమిటో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. అదే సమయంలో నిరసన తెలిపిన రెజ్లర్లపై దాడి హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో బీజేపీ అండతోనే గిరిజనులపై దాడులు : టీఏజీఎస్

**నవతెలంగాణ- ఆదిలాబాద్**

మణిపూర్‌లో ఆదివాసీ కుకీ, నాగ గిరిజన తెగలపై బీజేపీ అండతో జరుగుతున్న దాడులను తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. గిరిజనులపై దాడులు ఆపడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని, మతోన్మాదులను కఠినం శిక్షించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. మణిపూర్ రాష్ట్రంలో రెండు మాసాలుగా కుకీ, నాగ ఆదివాసీ గిరిజన తెగలపై మతోన్మాద శక్తుల దాడులతో అట్టుడుకుతోందన్నారు. కేంద్రంలో, మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గిరిజనులపై దాడులను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యాయన్నారు. రాష్ట్ర జనాభాలో మెజారిటీగా ఉన్న మైతీ కులస్తులలో తమ బలాన్ని సుస్థిరం చేసుకోవడానికి బీజేపీ చేస్తున్న కుట్రలో భాగంగానే మణిపూర్‌లో కుకీ, నాగ ఆదివాసీ గిరిజన తెగలపై దాడులని పేర్కొన్నారు. బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర జనాభాలో 54శాతం ఉన్న మైతీ కులస్తులను గిరిజన తెగల జాబితాలో చేర్చడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. తద్వారా రాష్ట్ర జనాభాలో మైనారిటీగా ఉన్న కుకీ, నాగ గిరిజన తెగల హక్కులను దెబ్బతీయాలని చూస్తోందని పేర్కొన్నారు. కుకీ, నాగ తెగలను అడవి నుంచి గెంటేయాలని, వారి ఆధీనంలో ఉన్న భూములను గిరిజనేతరులైన మైతీలకు కట్టబెట్టాలని ప్రయత్నిస్తోందన్నారు. అందుకు ఆటంకంగా ఉన్న గిరిజన చట్టాలను అతిక్రమించడానికి మైతీలను గిరిజనులుగా మార్చే ప్రయత్నాలకు బీజేపీ తెరతీసిందని పేర్కొన్నారు. దీన్ని ప్రతిఘటించిన కుకీ, నాగ గిరిజన తెగలపై బీజేపీ అండతో మతోన్మాద శక్తులు దాడులకు పాల్పడుతున్నాయన్నారు. గిరిజనుల ఇండ్లను, ఆస్తులను, చర్చీలను ధ్వంసం చేశారని, 70మందికి పైగా చనిపోయారని పేర్కొన్నారు. శాంతియుతంగా కలిసి మెలిసి జీవిస్తున్న గిరిజన, గిరిజనేతర ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెట్టి మణిపూర్ రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మార్చిందని తెలిపారు. మణిపూర్ ఆదివాసీ గిరిజనులపై జరుగుతున్న జాతి ఉన్మాద, మతోన్మాద దాడులను ప్రజలంతా తీవ్రంగా ఖండించాలని, కుకీ, నాగ ఆదివాసీ గిరిజన తెగలపై మతోన్మాద శక్తుల దాడులను అరికట్టేందుకే తక్షణం చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# వడదెబ్బతో ఇద్దరు మృతి



**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

నాలుగు రోజులుగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, పరిసర గ్రామాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 45 నుంచి 46 సెంటీగ్రేడ్ల ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఈ క్రమంలో సోమవారం వడదెబ్బకు గురై పట్టణంలోని దీక్షిత్‌నగర్‌కాలనీలో నివాసముంటున్న భవన నిర్మాణ కార్మికురాలు పల్లపు మరియమ్మ(60), దద్దనాల చెరువు కాలనీలో నివాసం ఉంటున్న పటాన్ ముస్తక్‌ఖాన్(74) మృతిచెందారు. ముస్తక్‌ఖాన్ రోజువారి కూలీ పనులకు వెళ్తుంటాడు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆర్‌ఎంపీపీఎంపీల అసిసోయేషన్ నాయకులు ఎస్‌కె.మన్సూర్‌అలీ ప్రభుత్వాన్ని కోరారు.

# అర్ధరాత్రి హైవేపై..దొంగల ముఠా హల్‌చల్

- రెండు రౌండ్ల కాల్పులు జరిపిన పోలీసులు
- కారు వదిలి పారిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ చోరీ దుండగులు



**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

అర్ధరాత్రి వేళ.. 44వ జాతీయ రహదారిపై దొంగలముఠా హల్‌చల్ చేసింది. కొన్ని రోజులుగా వ్యవసాయ క్షేత్రాల్లో ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్, కాపర్ వైర్‌లను దొంగిలిస్తున్న ముఠా.. వస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి టోల్‌ప్లాజా వద్ద అర్ధరాత్రి వేళ కాపు కాశారు. బారీ కేడ్‌లను పెట్టి తనిఖీలు చేపట్టగా.. ఒక కారు వేగంగా వచ్చి బారికేడ్‌లను ఢీకొట్టి వెళ్తుండగా.. పోలీసులు రెండు రౌండ్‌లు కాల్పులు జరిపారు. కొద్ది దూరం వరకు వెళ్లిన దుండగులు కారును వదిలేసి తప్పించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..

వ్యవసాయ క్షేత్రాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైర్‌ను దొంగల ముఠా చోరీకి పాల్పడుతోంది. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు సైతం నమోదు కావడంతో పోలీసులు ఈ ముఠాను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో జరిగిన దొంగతనాల్లో ఒక కారును పోలీసులు అనుమానించారు. ఆ కారు ఆదివారం రాత్రి ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచరిస్తున్నట్టు అన్ని పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం అందించి అలర్ట్ చేశారు. దానిలో భాగంగానే టాస్క్‌ఫోర్స్, సీసీఎస్, ధర్పల్లి సీఐతో పాటు డిచ్‌పల్లి, ఇందల్వాయి, జాక్రన్ పల్లి, దర్పల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో కలిసి ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్‌ప్లాజా సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత మూడు గంటల సమయంలో రాజస్థాన్‌కు చెందిన కారు వస్తుండటంతో గమనించిన ధర్పల్లి ఎస్ఐ వంశీ కృష్ణారెడ్డి కారుని ఆపే ప్రయత్నం చేయగా పక్కనే ఉన్న బారికేడ్‌లను కారు ఢీకొట్టుకుంటూ వెళ్లిపోయింది. వెంటనే ఎస్ఐ గాల్లో రెండు రౌండ్ల కాల్పులు జరపడంతో వెంటనే అక్కడ ఉన్న పోలీసులు అలర్టయ్యారు. కారును పట్టుకోవడానికి పోలీసులు ఛేజ్ చేయగా.. నిందితులు సదాశివనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లుపేట్ వద్ద కారు వదిలేసి నలుగురు దుండగులు పారిపోయారు. వారిని పట్టుకునేందుకు పోలీసులు టీమ్‌లుగా ఏర్పడి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రాజస్థాన్ దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. సదాశివనగర్ మండలంలోని మల్లుపేట వద్ద కారును గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన కొద్దిసేపటికి పోలీసులు మల్లుపేట చేరుకొని కారును స్వాధీనం చేసుకొని ఇందల్‌వాయి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ధర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ముఠాపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

**అప్రమత్తంగా ఉండాలి**

**సదాశివనగర్ :** మండలంలోని మల్లూపేట్ గ్రామ శివారులో ఆదివారం రాజస్థాన్ దొంగల ముఠా కారును వదిలి పారిపోయారు. దుండగులను పట్టుకునేందుకు ఇందల్‌వాయి టోల్‌గేట్ నుంచి పోలీసులు చేజ్ చేస్తుండగా.. వారు కారును సదాశివనగర్ మండలం మల్లుపేట్ గ్రామ శివారులో వదిలిపారిపోయినట్టు ఎస్ఐ రాజేశ్ తెలిపారు. గ్రామస్తులు, సర్పంచ్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి

- వచ్చే ఎన్నికల్లో బాధితులందరూ నామినేషన్ వేయాలి : ప్రజా గాయకులు గద్దర్
- కలెక్టరేట్ ఎదుట భూ నిర్వాసితుల ధర్నా



**నవతెలంగాణ- భువనగిరిరూరల్**

త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని, ఒకవేళ మార్చకుంటే ఎకరం భూమికి, మూడెకరాల భూమి ఇవ్వాలని ప్రజాగాయకులు గద్దర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ భూనిర్వాసితులు సోమవారం యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వారికి గద్దర్ మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో మొదటి నుంచి భూ సమస్య పైనే పోరాటాలు జరిగాయని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కూడా భూమికోసం, భుక్తి కోసం జరిగిందని చెప్పారు. మహాభారత యుద్ధం సైతం భూమి కోసమే జరిగిందని గుర్తు చేశారు. 'మా భూమి మాకు కావాలి' అనే నినాదంతో ఓట్ల విప్లవం రావాలని, ఓటు ఆయుధం కావాలని అన్నారు. రాష్ట్రంలో ధరణి పేరుతో భూములను అమ్ముకుంటున్నారన్నారు. అలైన్‌మెంట్ మార్చకుంటే వచ్చే ఎన్నికల్లో బాధితులందరూ నామినేషన్ వేయాలని సూచించారు.త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌లో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు అండగా సీపీఐ(ఎం), రైతు సంఘం ఉంటుందని తెలిపారు. త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక ప్రమోద్ కుమార్ అన్నారు. అలైన్‌మెంట్ కోసం అవసరమైతే రాజీనామాలు చేస్తామని చెప్పారు. ధర్నాకు మద్దతుగా బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడారు. త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, స్థానిక ఎమ్మెల్యే కోసం మార్పులు చేశారని ఆరోపించారు. మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు కల్పించుకొని అలా మాట్లాడటం సరికాదన్నారు. ఇదే సందర్భంలో బీఆర్‌ఎస్, బీజేపీల మధ్యల మాటల యుద్ధం ముదిరింది. కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. టీపీసీసీ బీర్ల ఐలయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు తంగేళ్లపల్లి రవికుమార్, పల్లెర్ల యాదగిరి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ కన్వీనర్ కాశపాక మహేష్, వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు ఎండి.అవతార్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, కౌన్సిలర్ నాయిని పూర్ణచందర్, కిరణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బీస్కుంట్ల సత్యనారాయణ, రఘుబాబు పాల్గొన్నారు.

# అక్రమంగా లింగనిర్ధారణ పరీక్షలు

- 18మంది అరెస్ట్ : సీపీ రంగనాథ్



**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

హన్మకొండ జిల్లాలో అక్రమంగా లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడుతూ గర్భస్రావాలు చేస్తున్న 18మందిని హ్యూమన్ ట్రాఫికింగ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారని, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. వారి నుంచి మూడు లింగనిర్ధారణకు వినియోగించే స్కానర్లు, 18 సెల్‌ఫోన్లు, రూ.73 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వరంగల్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఘటనపై సీపీ వివరాలు వెల్లడించారు. అరెస్టయిన వారిలో వేముల ప్రవీణ్, వేముల సంధ్యారాణి, డాక్టర్ బాల్నె పార్థు, డాక్టర్ మోరం అరవింద, డాక్టర్ మోరం శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ బాల్నె పూర్ణిమ, వార్ని ప్రదీప్‌రెడ్డి, కైత రాజు, కల్లా అర్జున్, డి. ప్రణయ్‌బాబు, కీర్తి మోహన్, బాల్నె ఆశలత, కొంగర రేణుక, భూక్యా అనిల్, చెంగెల్లి జగన్, గన్నారపు శ్రీలత, బండి నాగరాజు, కాసిరాజు దిలీప్ ఉన్నారు.

ప్రధాన నిందితుడు వేముల ప్రవీణ్‌కు గతంలో స్కానింగ్ కేంద్రంలో టెక్నీషియన్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో దాని ద్వారా సులభంగా డబ్బులు సంపాదించాలనుకొని తన భార్య సంధ్యారాణితో కలిసి గోపాల్‌పూర్ వెంకటేశ్వర కాలనీలో కొద్ది మంది సిబ్బందితో పోర్టబుల్ స్కానర్ల సహాయంతో స్కానింగ్ కేంద్రాన్ని రహస్యంగా నిర్వహిస్తున్నారు. ఈ స్కానింగ్ కేంద్రానికి ఆర్‌ఎంపీలు, పీఆర్‌ఓలు, ఆస్పత్రి మేనేజ్‌మెంట్, సిబ్బంది, డాక్టర్‌లతో కలిసి ఒక నెట్‌వర్క్‌గా ఏర్పాటు చేసుకొని వారి సాయంతో గ్రామీణ ప్రాంతాల నుంచి గర్భిణులను లింగనిర్ధారణ పరీక్షల కోసం నగరానికి తీసుకొచ్చేవారు. లింగనిర్ధారణకు వచ్చే మహిళలకు పరీక్షలు చేసి పుట్టబోయేది ఆడబిడ్డ అయితే గర్భస్రావం కోసం ఈ ముఠాకు చెందిన ఆస్పత్రులు.. హన్మకొండలో లోటస్, గాయత్రి ఆస్పత్రులు, నెక్కొండలోని ఉపేందర్ (పార్థు ఆస్పత్రి), నర్సంపేటలోని బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో సంబంధింత డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి పంపించేవారు. ఇందుకోసం ఒక్కొక్క గర్భస్రావానికి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు డబ్బులు వసూలు చేసి వాటిని ఆ ముఠా సభ్యులు కమిషన్ల రూపంలో పంచుకునే వారు. ఇప్పటి వరకు ఈ ముఠా 200కుపైగా గర్భస్రావాలు చేశారు. అక్రమంగా లింగానిర్ధారణ పరీక్షలు చేస్తున్నందుకు గతంలోనూ ప్రవీణ్‌ను హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన అదనపు డీసీపీ పుష్ప, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సుజాత, శ్రీనివాసరావు, జనార్ధన్‌రెడ్డి, వినయ్‌కుమార్, ఎస్ఐలు ఫసీయుద్దీన్, మల్లేశం, శరత్‌కుమార్, భాగ్యలక్ష్మి, ఏఏఓ సాల్మన్, ఏహెచ్‌టీయూ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సైబర్ క్రైం సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, చైల్డ్ కోఆర్డినేటర్లు కృష్ణమూర్తి, కృతిను పోలీసు కమిషనర్ అభినందించారు.

# 10 శాతం తరుగు డబ్బులను రైతుకు చెల్లించాలి

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు
- కలెక్టరేట్ ముట్టడి



**నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి**

ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, తరుగు పేరుతో కోతపెట్టిన 10 శాతం ధాన్యం డబ్బులను రైతు ఖాతాలో చెల్లించాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం రైతులు నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు రాత్రింబవళ్లు కష్టపడి సాగు చేసిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొస్తే దళారులు నిలువునా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి నిబంధనలూ పెట్టకుండా కొనుగోలు చేయాల్సి ఉందని, అధికారులు నిబంధనలను బేకాతర్ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మార్కెట్లో కొనుగోళ్లలో సంచి దగ్గర రెండు కేజీల ధాన్యం అదనంగా తీసుకుంటున్నారని చెప్పారు. మిల్లర్లకు ప్రభుత్వమే తరుగు పేరుతో నూటికి పది రూపాయలు ఇస్తుంటే, మరో పది రూపాయలు రైతుల నుంచి ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇలా ఒక లారీకి రూ.35 వేలు మిల్లర్లు లాభపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆరుగాలం కష్టం చేసిన రైతుకు మిగిలేది నూటికి పది రూపాయలు అయితే.. అవి కూడా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఈ విధంగా దగా చేస్తుంటే ప్రజాప్రతినిదులు ఎందుకు నిలదీయడం లేదన్నారు. 2018 ఎన్నికలకు ముందు ఇస్తామన్న రుణమాఫీ ఇంకెప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటివరకు తూకం చేసి రైతుల దగ్గర నుంచి 10శాతం తరుగు పేరుతో తీసుకున్న ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆయన్ని అరెస్టు చేశారు. దీన్ని నిరసిస్తూ ఆందోళనకారులు రాస్తారోకో చేశారు. రైతులతో చర్చలకు వచ్చిన జాయింట్ కలెక్టర్ మోతిలాల్ ఏమీ మాట్లాడకుండానే వెనుతిరిగి పోయారు. జూపల్లి కృష్ణారావుతోపాటు ఎంపీపీ ప్రతాప్‌గౌడ్‌ను, ముఖ్య కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తీసుకెళ్లారు.

# భారత దేశానికి గర్వకారణం

- ఎనిమిది గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన శివనారాయణ్ జ్యువెలర్స్



**నవతెలంగాణ-హైదరాబాద్**

నగరంలోని అగ్రశ్రేణి వారసత్వ ఆభరణాల సంస్థ శివ నారాయణ్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎనిమిది గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్స్ సాధించింది. చరిత్రలో ఇటువంటి ఘనతను సాధించిన మొదటి భారతీయ ఆభరణాల వ్యాపార సంస్థగా నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రముఖులు, సెలబ్రిటీలు హాజరు కాగా, భారీ వేడుకను చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచే, శివనారాయణ మహోన్నత వారసత్వాన్ని ప్రశంసించా డానికి సరైన వేదికగా ప్రతిబింబించే తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహిం చారు. ఈ వేడుకలో బాలీవుడ్ ఫ్యాషన్ ఐకాన్ దిశా పటానీ, శివనారాయణ్ అత్యున్నత ఆభరణాలను ధరించి ర్యాంపై పై ప్రదర్శించారు. దివినుంచి భువికి వచ్చిన దేవకన్యలా ఆమె ర్యాంప్ పై నడిచి వస్తుంటే, ఆభరణాలు సంక్లిష్టత మాత్రమే కాకుండా హస్తకళ నైపుణ్యం, వాటి గాంభీర్యత సైతం అంతే గొప్పగా ప్రదర్శితమయ్యాయి. ఈ కార్యక్రమంలో మరో ఆకర్షణీయమైన అంశంగా అపూర్వమైన ఎక్స్పీరియన్షియల్ జోన్ నిలిచింది. ఈ ప్రతిష్టాత్మక విజయం పట్ల సంస్థ ఎండీ తుషార్ అగర్వాల్ మాట్లాడుతూ ఆనందం వ్యక్తం చేశారు.ఎనిమిది గిన్నిస్ వరల్డ్ సాధించటం పట్ల ఉద్యోగుల కృషి కూడా ఉందన్నారు.

సంపాదకీయం


# తిరోగమన పాఠాలు

ఇక మనం 'చదువని వాడజ్ఞుండగు' అనే పోతన పద్యాన్ని 'చదివిన వాడజ్ఞుండగు' అని తిరగేసి చదువుకోవాలి. మత పరమైన, మనువాద భావజాలంతో విద్య వ్యవస్థను కలుషితం చేసే కుట్రలు వేగం పుంజుకుంటున్నాయి. పురాణాలు, వేదాలు, జ్యోతిష్యం, హస్త సాముద్రికం, చిలుక జోస్యాలు వంటివి ప్రవేశపెట్టి, విద్యార్థుల మెదళ్లను వికసించకుండా

దేశ ఔన్నత్యానికి ప్రతీక అయిన భిన్నత్వంలో ఏకత్వం, లౌకికత అంటే పడని పాలకుల కనుసన్నల్లో తయారైన ఈ విద్యావిధానం రానున్న రోజుల్లో భావి భారత విద్యార్థిని మతతత్వంలో మూఢత్వంలో మునిగితేలేలా చేస్తుంది. ఇందుకు అనుగుణంగా కేంద్రమే చరిత్రను పూర్తిగా వక్రీకరించే పనికి పూనుకుంది. ఇప్పటిదాకా ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య ఇకపై కేంద్ర ప్రభుత్వ పెత్తనంలోకి వెళ్లనుండడంతో రాష్ట్రాల హక్కులకు భంగం కలుగనుంది.

మూఢత్వాన్ని నింపుతుంటే ఇక శాస్త్రీయభావాలకు చోటుందా? విద్యా ప్రగతికి బాటుంటుందా?! తాజాగా 'మహర్షి పాణిని సంస్కృతం, వేద విశ్వవిద్యాలయం' కాన్వకేషన్‌లో పాల్గొన్న ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... "ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు సంస్కృతాన్ని చాలా ఇష్టపడతారు. ఇది కంప్యూటర్ల భాషకు సరిపోతుంది. కృత్రిమ మేధస్సు నేర్చుకునే వారు దానిని నేర్చుకుంటారు. గణన కోసం సంస్కృతాన్ని ఎలా ఉపయోగించవచ్చనే దానిపై చాలా పరిశోధనలు జరుగుతున్నాయి" అని సెలవిచ్చారు. సాక్షాత్తు ఇస్రో చైర్మనే ఇలా మాట్లాడితే విద్యార్థులకు సైన్స్ మీద నమ్మకం ఎలా కలుగుతుంది? అసలు ఇలాంటి వ్యక్తికి ఒక్కక్షణమైనా ఆ పదవిలో కొనసాగే అర్హత ఉందా?

డెబ్బైఐదేండ్లుగా స్వాతంత్ర్య దేశంలో మనశక్తిని మనం పెంచుకోవటానికి, సాధికారతను సాధించుకోవటానికి, సొంతఆలోచనతో శాస్త్రసాంకేతికరంగంలో, పరిశోధనలో ప్రగతిని పొందేందుకు తగిన విద్యను మలచుకునేందుకు నిదానంగానైనా కొన్ని అడుగులు పడ్డాయి. కానీ, గత దశాబ్దకాలంగా పరిశోధనలో ఒక్క ముందడుగు లేదు. ప్రపంచానికి భారతదేశం ఆదర్శమనే ప్రచారాలకైతే తక్కువేం లేదు గానీ, దాని వెనకాల ఉన్న చేదునిజాలివి.



ఢిల్లీ విశ్వవిద్యాలయం(డియూ) పాలక మండలి గతవారం రోజులుగా తీసుకుంటున్న నిర్ణయాలు విద్యావేత్తలను, మేధావులను విస్మయానికి గురి చేస్తున్నాయి. మొన్నటి వరకు కర్నాటక పయినించిన బాటలో నేడు డియూ నడుస్తోంది. భారత రాజ్యాంగ నిర్మాత 'అంబేద్కర్ ఫిలాసఫీని', స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశభక్తిని పాదుకొల్పిన 'సారే జహాసే అచ్చా' గీత రచయిత ఇక్బాల్‌కు సంబంధించిన 'మోడ్రన్ ఇండియన్ పొలిటికల్ థాట్' అనే చాప్టర్‌ను పొలిటికల్ సైన్స్ నుంచి తొలగింపు నిర్ణయం తీసుకుంది. 'హిందూత్వపై అధ్యయన కేంద్రం', 'దేశ విభజనపై అధ్యయన కేంద్రం' ఏర్పాటుకు యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాజనీతి శాస్త్రం కోర్సులో ఉన్న మహాత్మాగాంధీ జీవితం, ఆలోచనలపై ఉన్న పాఠ్యాంశాన్ని తొలగించి కరడుకట్టిన హిందూత్వవాది సావర్కర్ పాఠానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇది అత్యంత దారుణమైన గర్హనీయమైన నిర్ణయం. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా యూనివర్సిటీలు కాషాయరంగు పులుముకుంటున్నా యనడాని ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి?

శాస్త్రీయ విద్యావిధానం అమలుకై విద్యావ్యవస్థలో సమూలమార్పులు రావాలని అందరం ఏన్నో ఏండ్లుగా ఆశిస్తున్నాం. దీనిని అదనుగా తీసుకున్న బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అత్యంత లోపభూయిష్టమై విద్యావిధానం అమలుకు పూనుకుంది. దీనికి విద్యావేత్తల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా లెక్కచేయకుండా అమలు చేయాలని రాష్ట్రాలపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోంది. నూతనత్వం పేరుతో మధ్యయుగాల నాటి విద్య మళ్లీ రాజ్యమేలబోతోంది. ప్రధాని మొదలుకొని వర్సిటీల ఉపకులపతుల దాకా మూఢత్వంలో కూరుకుపోతున్నారు. తాజాగా ఆ కోవలోకి ఇస్రో కూడా చేరిపోతే అది 21 శతాబ్దపు అత్యంత విషాదం.

దేశ ఔన్నత్యానికి ప్రతీక అయిన భిన్నత్వంలో ఏకత్వం, లౌకికత అంటే పడని పాలకుల కనుసన్నల్లో తయారైన ఈ విద్యావిధానం రానున్న రోజుల్లో భావి భారత విద్యార్థిని మతతత్వంలో మూఢత్వంలో మునిగితేలేలా చేస్తుంది. ఇందుకు అనుగుణంగా కేంద్రమే చరిత్రను పూర్తిగా వక్రీకరించే పనికి పూనుకుంది. ఇప్పటిదాకా ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య ఇకపై కేంద్ర ప్రభుత్వ పెత్తనంలోకి వెళ్లనుండడంతో రాష్ట్రాల హక్కులకు భంగం కలుగనుంది. హిందుత్వ నినాదాలైన 'ఒకే దేశం-ఒకే జాతి- ఒకే మతం-ఒకే దేవుడు-ఒకే భాష.' వరుసలోకి ఒకే విద్య కూడా చేరబోతోంది. అంటే కాషాయీకరణకు మార్గం సుగమం అవుతోంది.

ప్రగతిశీల భావాలను అడ్డుకుంటూ విశ్వవిద్యాలయాలకు నిధుల్లో కోతలు పెడుతోంది. విద్య కాషాయీకరణ, మతోన్మాద ధోరణులు పెచ్చరిల్లుతున్న క్రమంలో నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతోంది. మరింత హీన సంస్కృతిని పెంచి, విద్యను అంగడి సరుకుగా మారుస్తోంది. ఒక ప్రగతిశీల రాజ్యం అవతరణకు శాస్త్రీయ దృక్పథం గల ప్రజలు అవసరం. అందుకే శాస్త్రీయ పురోగతిని సాధించడం మన రాజ్యాంగ లక్ష్యాలలో ఒకటిగా నిర్దేశించుకున్నాం. కానీ ఏడున్నర దశాబ్దాలుగా ఈ లక్ష్యానికి చేరువకావడానికి సాగుతున్న ప్రయత్నాలన్నింటికీ ఇప్పుడు ప్రమాదమేర్పడింది. ఆ ప్రమాదం నుండి తప్పించుకోవటానికి మనకున్న మార్గం దాన్ని ఓడించడమే.

# కరెన్సీ మారకపు రేటు - నిజ వేతనాలు

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యలోటును తగ్గించడానికి ఒకానొక దేశం తన కరెన్సీ మారకపు విలువను తగ్గించుకుంటే, దాని పర్యవసానంగా కార్మికుల నిజవేతనాలు అనివార్యంగా పడిపోతాయి. ఈ వాస్తవాన్ని చాలామంది ఆర్థిక నిపుణులు సైతం గ్రహించడం లేదు. ఇక మామూలు ప్రజానీకానికి అవగతం అయ్యే పరిస్థితి ఎక్కడుంటుంది? ఒక పెట్టుబడిదారీ వ్యవస్థ తన వాణిజ్యంలో ఎగుమతులకు, దిగుమతులకు మధ్య ఉన్న తేడాను తగ్గించుకోవాలంటే ఎగుమతులను బాగా పెంచాలి. అందుకోసం అంతర్జాతీయ మార్కెట్‌లో తను పోటీ పడగల సామర్ధ్యాన్ని పెంచుకోవాలి. అందుకోసం తన సరుకుల విలువను తగ్గించుకోవాలి. అంటే తన కరెన్సీ మారకపు రేటును తగ్గించుకోవాలి. దాని వలన పెట్టుబడి దారులు నష్టపోకుండా ఉండాలంటే దేశంలో కార్మికుల నిజవేతనాల స్థాయిని తగ్గించాలి. ముందు కరెన్సీ మారకపు రేటును తగ్గిస్తే అప్పుడు అది కార్మికుల నిజవేతనాలను కుదించడానికే దారి తీస్తుంది.



ప్రభాత్ పట్నాయక్


ఈ వాస్తవాన్ని అర్థశాస్త్రానికి సంబంధించిన చాలా పాఠ్యగ్రంథాలు ఎక్కడా చెప్పవు. సాధారణంగా ఆ పుస్తకాలను బూర్జువా అర్థశాస్త్ర కోణం నుండే రాస్తారు. అందులో చిత్రించే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నమూనా వాస్తవంలో ఎక్కడా ఉనికిలో ఉండదు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అంటే కొన్ని మార్కెట్ల సమూహంగా ఆ గ్రంథాలు పరిగణిస్తాయి. ఆ మార్కెట్లలో ధరలు పెరిగితే సరుకులకు ఉండే అదనపు డిమాండ్ తగ్గుతుంది అని చెప్తారు. విదేశీ మారకానికి సంబంధించిన మార్కెట్‌ను

కొన్ని సందర్భాలలో నిజవేతనాలు పడిపోయినందువలన కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోయి, దేశం మొత్తం మీద డిమాండ్ తగ్గిపోతుంది. అప్పుడు సరుకుల ఉత్పత్తి తగ్గుతుంది. దాని పర్యవసానంగా ఆ సరుకుల తయారీలో పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారు. ఆ విధంగా పొరుగుదేశాలను వెనక్కి నెట్టి తాను మాత్రం ముందుకు పోవాలన్న తాపత్రయం ప్రదర్శించే పెట్టుబడిదారీ దేశాలన్నీ అంతకు మునుపు ఉన్న స్థితి కన్నా ఇంకా కిందకి దిగజారిపోతాయి. పెట్టుబడిదారీ విధానం ఎంత అర్థం లేనిదో దీనిని బట్టి విదితమవుతుంది.

సైతం వారు ఆ విధంగానే చూస్తారు. ఆ మార్కెట్‌లో విదేశీ కరెన్సీకి ఎక్కువ డిమాండ్ ఉంటే దానిని తగ్గించడానికి మన దేశీయ కరెన్సీ మారకపు రేటును తగ్గించడం పరిష్కారం అని చెప్తారు. మన కరెన్సీ మారకపు రేటును తగ్గించడం అంటే విదేశీ కరెన్సీ మారకపురేటును పెంచడమే అవుతుందని, ఆ విధంగా విదేశీ కరెన్సీ మారకపు రేటు గనుక పెరిగితే ఆటోమేటిక్‌గా ఆ విదేశీ కరెన్సీకి డిమాండ్ తగ్గిపోతుందని వారు చెప్తారు. అప్పుడు వాణిజ్య లోటు కూడా తగ్గుతుందని చెపుతారు.

ఈ విశ్లేషణ యావత్తూ లోపభూయిష్టంగా ఉంది. చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలకు చమురు, సహజవాయువు వంటి ముడి పదార్థాలు దిగుమతులద్వారా రావలసివుంటుంది. చమురు ఉత్పత్తి చేసే దేశాలకు తమవద్ద పండని ఇతర ముడి పదార్థాలు దిగుమతులద్వారానే లభిస్తాయి. అలా దిగుమతులద్వారా సమకూరిన ముడి పదార్థాలకు దేశీయంగా లభించే ఇతర ముడి పదార్థాలను, కార్మికుల శ్రమను కూడా జత చేస్తే అవి మొత్తం పరిశ్రమకు అవసరమైన ఇన్‌పుట్ అవుతుంది. అన్ని పెట్టుబడిదారీ దేశాలలోనూ, సరుకుల ధరలను నిర్ణయించేటప్పుడు ఈ ఇన్‌పుట్ కు అవసరమైన ఖర్చును లెక్కించి దానికి అదనంగా తమ లాభాన్ని జోడిస్తారు. ఇది గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థకు వర్తిస్తుంది. బడా పారిశ్రామిక గుత్త సంస్థలన్నీ ఈ విధంగానే తమ సరుకుల ధరలను నిర్ణయించి, ఆ రేటుకు తమ సరుకులను అమ్మితే ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి ఆమేరకు తమసరుకులను ఉత్పత్తి చేస్తారు. పెట్టుబడిదారీ విధానం మొదటినుంచీ ఇదే మాదిరి పద్ధతిలో నడిచేదని కొందరు వాదిస్తూంటారు. మరికొందరు సాంప్రదాయ పెట్టుబడిదారీ ఆర్థిక శాస్త్రంలో స్వేచ్ఛాయుతమైన పోటీ నెలకొనివుండి, సరుకుల రేట్లను మార్కెట్‌లో ఉండే పోటీయే నిర్ణయిస్తుంది తప్ప వ్యక్తులు నిర్ణయించరు అని చెప్తారు. అయితే ఇక్కడ ఈ చర్చ ప్రస్తుతానికి పక్కన పెడదాం. ఇక్కడ మౌలికమైన విషయం ఏమంటే ఏ ఆధునిక ఆర్థిక వ్యవస్థలోనైనా, సరుకుల ధరలను బడా కార్పొరేట్ సంస్థలు నిర్ణయిస్తాయి. తాము ఇన్‌పుట్స్ నిమిత్తం చేసిన ఖర్చుకు అదనంగా తమ లాభాన్ని కలిపి ఆ ధరలను నిర్ణయిస్తాయి.

ఇప్పుడు ఒక కరెన్సీ విలువను 10శాతం మేరకు తగ్గించారనుకుందాం. అప్పుడు దిగుమతి చేసుకున్న విదేశీ సరుకుల విలువ ఈ దేశంలో 10శాతం మేరకు పెరుగుతుంది. ఆ సరుకులను ఇన్‌పుట్స్‌గా వాడి చేసే ఉత్పత్తుల విలువలో ఆ మేరకు (దిగుమతి చేసుకున్న సరుకులను వాడినమేరకు) 10శాతం పెరుగుదల ఉంటుంది. కార్మికుల నిజవేతనాలు యధాతథంగా కొనసాగాలంటే అప్పుడు ఆ వేతనాలు డబ్బు రూపంలో(ప్రస్తుత డబ్బు విలువ ప్రకారం) 10శాతం పెరగాల్సి ఉంటుంది. అప్పుడు ఆ సరుకుల ధరలు కూడా స్థానికంగా 10శాతం మేరకు పెరుగుతాయి. అటువంటప్పుడు కరెన్సీ విలువను 10శాతం తగ్గించినందువలన వాణిజ్య లోటులో ఏ విధంగానూ మార్పు ఉండదు.



కరెన్సీ విలువ 10శాతం మేరకు తగ్గి, దాని పర్యవసానంగా సరుకుల దేశీయ ధరలు 10శాతం పెరిగినప్పుడు విదేశీ మారకంలో ఆ సరుకుల ధరలు ఏ మార్పూ లేకుండా యథాతథంగా ఉంటాయి. అప్పుడు ఎగుమతులలో పెరుగుదల ఏమీ ఉండదు. సరుకుల ధరలు విదేశీ కరెన్సీలో తగ్గితేనే వాటి ఎగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. అదే మాదిరిగా కరెన్సీ విలువ 10శాతం తగ్గిన ఫలితంగా దేశీయ ధరలు 10శాతం పెరిగితే, అప్పుడు దిగుమతి చేసుకునే విదేశీ సరుకుల ధరలు కూడా 10శాతం పెరుగుతాయి. అదే సమయంలో ఇతర స్థానిక సరుకుల ధరలు కూడా 10శాతం పెరుగుతాయి. అందుచేత దిగుమతులు తగ్గిపోవడం అనేది జరగదు. అంటే నిజవేతనాల విలువలు యథాతథంగా కొనసాగినంతకాలం, కరెన్సీ మారకపు రేటును తగ్గించినందువలన ఎగుమతులు పెరేది ఏమీ ఉండదు, అదే విధంగా దిగుమతులు తగ్గేదీ ఏమీ ఉండదు. వాణిజ్యలోటు అంతకు మునుపు ఏ విధంగా ఉండిందో, అదే మోతాదులో ఇప్పుడూ కొనసాగుతుంది.

అందుచేత కరెన్సీ మారకపు రేటు తగ్గించినందువలన వాణిజ్యలోటు తగ్గాలి అంటే, అందుకు ఎగుమతులు పెరగాలి. అంటే తప్పనిసరిగా దేశీయ సరుకుల ధరలు (దేశీయ కరెన్సీలో) పెరగకుండా యధాతథంగా కొనసాగాలి. అవి అలా కొనసాగాలి అంటే కార్మికులకు చెల్లించే వేతనాలు (అప్పటి డబ్బు రూపంలో) పెరగకుండా యధాతథంగా కొనసాగాలి. అంటే వాటి నిజవేతనాల విలువ తగ్గాలి.

ఇదెలాగోచూద్దాం... వాణిజ్యలోటును తగ్గించడానికి కరెన్సీ మారకపు రేటును 10శాతం తగ్గించారు అనుకుందాం. దాని వలన ప్రయోజనం ఉండాలంటే దేశీయంగా ధరలు 10శాతం పెరిగితే ఏ ప్రయోజనమూ ఉండదు (ఈ విషయాన్ని ముందే వివరించాను). కనుక దేశీయంగా సరుకుల ధరలలో పెరుగుదలను అంతకన్నా తక్కువ మోతాదులో, ఉదాహరణకి 7శాతం మేరకు పరిమితం చేయవలసివుంటుంది. ఏదైనా సరుకు తయారీకి అయ్యే ఖర్చులో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది దాని తయారీలో వినియోగించబడిన కార్మికుల శ్రమకు అయ్యే ఖర్చు, రెండవది, ఆ సరుకు తయారీలో ఉపయోగించిన విదేశీ ఇన్‌పుట్స్ ఖర్చు (సరుకు తయారీలో దేశీయంగా లభించే ఇన్‌పుట్స్ కూడా ఉంటాయి. అయితే వాటి ధరలు సరుకు అంతిమంగా అమ్ముడుపోయే రేటు ఏ మేరకు పెరుగుతుందో ఆ నిష్పత్తిలోనే పెరుగుతాయి గనుక వాటిని ఇక్కడ పరిగణనలోకి తీసుకోనవసరం లేదు). సరుకు తయారీలో వాడే విదేశీ ఇన్‌పుట్స్ ధర 10శాతం పెరుగుతుంది. కాబట్టి కార్మికుల శ్రమకు 7శాతం కన్నా తక్కువ ఖర్చు అయినప్పుడే సరుకు అంతిమ ధరను 7శాతానికి పరిమితం చేయడం సాధ్యపడుతుంది. అందుచేత కార్మికులకు డబ్బు రూపేణా చెల్లించే వేతనాలలో పెరుగుదలను 5శాతానికే పరిమితం చేయవలసివుంటుంది. ధరలు 7శాతం పెరిగి కార్మికుల వేతనాలు 5శాతం మాత్రమే పెరగడం అంటేనే వారి నిజవేతనాలు తగ్గిపోవడం.

కరెన్సీ మారకపు రేటును తగ్గించడం ద్వారా అటు విదేశీ వాణిజ్యలోటు తగ్గాలని, ఇటు కార్మికుల నిజవేతనాలు పడిపోకుండా యధాతథంగా కొనసాగాలని అనుకుంటే అందుకు ఒకటే మార్గం ఉంది. పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడమే ఆ మార్గం. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడం అనేది జరగని పని. కాబట్టి కరెన్సీ మారకపు రేటును తగ్గించడం అంటే కార్మికుల నిజవేతనాలను తగ్గించడమే.

ఆ విధంగా తమ నిజవేతనాలు తగ్గినా కార్మికులు ఆ చర్యను ప్రతిఘటించేంత బలంగా లేరనుకుందాం. అప్పుడు వాణిజ్యలోటు తగ్గాలి కదా! కాని గ్యారంటీగా వాణిజ్యలోటు తగ్గుతుందని చెప్పలేం. వాణిజ్యలోటు తగ్గాలంటే దేశీయంగా ఉపాధికల్పన పెరగాలి, దేశీయంగా ఉత్పత్తి పెరగాలి. ఆ విధంగా పెరిగిన ఉత్పత్తిని

కరెన్సీ మారకపు రేటును తగ్గించడం ద్వారా అటు విదేశీ వాణిజ్యలోటు తగ్గాలని, ఇటు కార్మికుల నిజవేతనాలు పడిపోకుండా యధాతథంగా కొనసాగాలని అనుకుంటే అందుకు ఒకటే మార్గం ఉంది. పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడమే ఆ మార్గం. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడం అనేది జరగని పని. కాబట్టి కరెన్సీ మారకపు రేటును తగ్గించడం అంటే కార్మికుల నిజవేతనాలను తగ్గించడమే.

అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మి మన వాణిజ్యలోటును తగ్గించుకోవడం జరగాలి. మనదేశంలో ఉత్పత్తి పెరిగి అది అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముడుపోవడం అంటే వేరే ఏవో దేశాలలో ఉత్పత్తి అయిన సరుకు ఆ మేరకు అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముడుపోకుండా ఉండడం. అంటే అంతర్జాతీయ మార్కెట్‌లో ఇతరదేశాల వాటా తగ్గి మనదేశ వాటా పెరిగినప్పుడే మన వాణిజ్యలోటు తగ్గుతుంది. దానికి ప్రతిస్పందనగా ఆ దేశాలు కూడా తమ తమ కరెన్సీల మారకపు రేట్లను తగ్గించుకుంటే అప్పుడు ఏమవుతుంది? మళ్ళీ వాణిజ్యలోటు మొదటికే వస్తుంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడుతున్న దేశాలు తమ తమ కరెన్సీ మారకపు రేట్లను తగ్గించుకుంటే అప్పుడు ఆ యా దేశాలలోని కార్మికుల నిజ వేతనాలు కూడా పడిపోతాయి. దేశంలో ఆదాయాల పునఃపంపిణీ జరిగి కార్మికుల ఆదాయాలు పెరిగే విధానాలను ప్రభుత్వాలు చేపట్టకుండా, తద్వారా దేశీయంగా కొనుగోలుశక్తిని పెంచకుండా కేవలం కరెన్సీ మారకపు రేటును తగ్గించడానికే పరిమితం అయితే కార్మికుల శ్రమను మరింత చౌకగా పిండుకోవడం తప్ప వేరేమీ జరగదు.

ఒకానొక దేశం కరెన్సీ మారకపు రేటును తగ్గించి తద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో తన ఉత్పత్తులను మరింత ఎక్కువగా అమ్ముకోడానికి, తద్వారా వాణిజ్యలోటు తగ్గించుకోడానికి ప్రయత్నించి ఆ క్రమంలో తన దేశంలో మరింత ఎక్కువమందికి ఉపాధి కల్పించడానికి ప్రయత్నించడం అంటే పొరుగుదేశాలను మరింత వెనక్కినెట్టి తాను ముందుకు పోవాలన్న ప్రయత్నమే. ఈ మాదిరి విధానాన్ని అమలు చేసినపెట్టుబడిదారీ దేశాలలో అదనంగా ఉద్యోగాలు ఎక్కడా కల్పించడం అన్నది జరగలేదు కాని అక్కడి కార్మికుల నిజవేతనాలు మాత్రం పడిపోయాయి.

అక్కడితో ఇది ఆగదు. కొన్ని సందర్భాలలో నిజవేతనాలు పడిపోయినందువలన కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోయి, దేశం మొత్తం మీద డిమాండ్ తగ్గిపోతుంది. అప్పుడు సరుకుల ఉత్పత్తి తగ్గుతుంది. దాని పర్యవసానంగా ఆ సరుకుల తయారీలో పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారు. ఆ విధంగా పొరుగుదేశాలను వెనక్కి నెట్టి తాను మాత్రం ముందుకు పోవాలన్న తాపత్రయం ప్రదర్శించే పెట్టుబడిదారీ దేశాలన్నీ అంతకు మునుపు ఉన్న స్థితి కన్నా ఇంకా కిందకి దిగజారిపోతాయి. పెట్టుబడిదారీ విధానం ఎంత అర్థం లేనిదో దీనిని బట్టి విదితమవుతుంది.

ఈ మాదిరి అనుభవాలు 1930 దశకంలో చాలా ఉన్నప్పటికీ, వాటినుండి నేర్చుకోకుండా ఇప్పుడు మళ్ళీ డాలర్ మారకపు రేటును తగ్గించి అమెరికన్ ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా చేయాలన్న డిమాండ్ అమెరికాలో వినవస్తోంది.

(స్వేచ్ఛానుసరణ)




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు దేశాల పర్యటన ముగించుకొని గురువారం భారత్‌కు తిరిగివచ్చారు. రాబోయే మరో 40రోజుల్లో అమెరికాతో సహా పలు దేశాల్లో ఆయన పర్యటించ నున్నారు. అయితే ఇంట గెలిచి రచ్చ గెలవాలన్నది నానుడి. కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ ప్రధాని హోదాలో మోడీ చేస్తున్న విదేశీ పర్యటనలు గమనిస్తే ఇంట ఓడినప్పుడు లేదా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తున్నప్పుడల్లా గోడీ మీడియా బాకాల సహకారంతో 'బయట భళా' అనిపించుకోవడం రివాజుగా మారింది. ప్రస్తుతం దేశంలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నిరుద్యోగం కోరలు చాచి అంతకంతకూ విస్తరిస్తోంది. ద్రవ్యోల్బణం రంకెలేస్తోంది. కొద్దిరోజులైతే అది సంక్షోభానికి దారితీసే అవకాశం కనిపిస్తోంది. బేటీ బచావో... బేటీ పఢావో నినాదాలను అవహేళన చేసేలా అధికార బీజేపీ నేతలే లైంగికదాడులకు ఒడిగడుతున్నారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులను నిరసిస్తూ జంతర్‌మంతర్ వద్ద ప్రఖ్యాత రెజ్లర్లు నిరవధిక ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికీ ఐదు నెలలు గడుస్తున్నా దాని గురించి పట్టించుకునే తీరిక లేదు ఏలికలకు. కర్నాటక ఎన్నికల్లో మతవిద్వేషాలు రాజేసి లబ్ది పొందాలని చూసినా... అక్కడి ఓటర్లు కర్రు కాల్చి వాతపెట్టడంతో బీజేపీ నాయకులకు ఒక్కసారిగా దిమ్మ తిరిగింది. నూతన పార్లమెంటు ప్రారంభానికి ఆహ్వానించకుండా తొలి ఆదివాసీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మోడీ సర్కార్ అవమానించడంపై విమర్శలు బహిరంగంగానే వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. వరుసగా చుట్టుముట్టిన ఈ ఇబ్బందులు, పరాభవాల నుంచి ప్రజల దృష్టి మళ్లించి 'లోకనాయకుడి'గా టామ్‌టామ్ చేసుకునేందుకు మోడీ తన విదేశీ పర్యటనలను రూపొందిం చినట్లు ఆయన పర్యటనల తీరు చూస్తుంటే తెలిసిపోతోంది.

దేశాభివృద్ధి కోసం ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు తప్పనిసరి. దేశాధినేతల పర్యటనలు ఇందుకు దోహదం చేస్తాయి. కానీ ఇరుగుపొరుగు దేశాలతో మైత్రిని పెంపొందించుకొని బహుళ ధ్రువ ప్రపంచాన్ని కోరుకునేలా దౌత్యనీతిని, విదేశాంగ విధానాలను మలచుకోవడం సార్వభౌమత్వం కలిగిన ఏ దేశమైనా చేసే పని. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికా ప్రాపకం కోసం పాకులాడు తున్నారు. ఏ దేశానికి వెళ్లినా భారీ సభలు నిర్వహించడం, ప్రవాస భారతీయులతో వేడుకలు జరుపుకోవడం ఆయన పర్యటనలో తప్పనిసరి. తాజా విదేశీ పర్యటనల్లోనూ అదే కనిపించింది. జపాన్ ఆహ్వానంతో జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోడీ హాజరుకావడం, చైనాకు వ్యతిరేకంగా ఆ దేశాలు చేసిన తీర్మానానికి ఔననలేక, కాదనలేక ఇబ్బందులు పడటం చూశాం. అక్కడితో మోడీ తన పర్యటనను సరిపెట్టివుంటే పెద్ద చర్చనీయాంశం అయ్యేది కాదు. జీ7 సమావేశాల తర్వాత పపువా న్యూగినియాకు వెళ్లి అక్కడ జరిగిన భారత్-పసిఫిక్ దీవుల దేశాధినేతల సమావేశంలోనూ పాలు పంచుకున్నారు. అమెరికా విదేశాంగ మంత్రి పపువా న్యూగినియాతో రక్షణ ఒప్పందం కుదుర్చుకున్న మరుసటి రోజే మోడీ ఈ దేశాన్ని సందర్శించడంలో ఉద్దేశం తెలియనదేమీ కాదు.

చైనాకు పక్కలో బల్లెంలా నాటో అనుబంధ సైనిక కూటమి తయారీ లక్ష్యంగా అమెరికా రూపొందించిన వ్యూహంలో భాగమే ఇది. చతుష్టీయ కూటమి (క్వాడ్) దేశాల సమావేశం రద్దు అయినా అమెరికా నిర్దేశించిన లక్ష్యాన్ని మోడీ భుజాన వేసుకున్నట్లు కనిపిస్తోంది. ఆ తర్వాత మోడీ ఆస్ట్రేలియాలో పర్యటించారు. కోవిడ్ వైరస్ సృష్టించి ప్రపంచాన్ని చైనా నాశనం చేస్తోందంటూ మహమ్మారి విజృంభణ సమయంలో అమెరికా చేసిన దుష్ప్రచారానికి వంత పాడిన దేశాల్లో ఆస్ట్రేలియా కూడా ఒకటి. మోడీ పర్యటనకు ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ అమితానందంతో స్వాగతం పలికారు. 'బాస్' అంటూ కీర్తించారు. మోడీ సన్నిహితుడు గౌతమ్ అదానీకి విద్యుత్ ప్రాజెక్టులను ఆస్ట్రేలియాలో కట్టబెట్టడం, పర్యావరణం నాశనమవుతోందని అక్కడి ప్రజలు తీవ్ర వ్యతిరేకత తెలిపినా మునుపటి మోరిసన్ సర్కార్ అదానీ సేవలో తరించడం, ఇప్పుడు ఆయన వారసుడు మోడీకి ఘన స్వాగతం పలికారా? అమెరికాకు అంటకాగుతూ 'ఆశ్రిత' మిత్రుల ప్రయోజనాలను పరిరక్షించుకునేందుకే మోడీ విదేశీ పర్యటనలు అని ఇవన్నీ చూస్తే అర్థమైపోతుంది.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

సత్య

# సరిలేరు నీకెవ్వరూ 'మోడీ' రాజా..!

షీ ఇన్ అనే ఒక చైనా కంపెనీతో మన దేశ బడాసంస్థ రిలయన్స్ కుదుర్చుకున్న ఒప్పందానికి కేంద్రం ఆమోద ముద్రవేసినట్లు వార్త. దీని గురించి మీడియా చాలా పరిమితంగా మాత్రమే వార్తలు ఇచ్చింది. పెద్ద హడావుడి లేదు. ఎందుకంటే చైనా వ్యతిరేకతను వెల్లడించటమే అసలు సిసలు దేశ భక్తి అన్నట్లు అవకాశం దొరికినప్పుడల్లా ప్రదర్శిస్తున్న వారికి ఇది తేలుకుట్టిన దొంగ పరిస్థితే మరి. అమెజాన్ మన మార్కెట్‌ను పూర్తిగా ఆక్రమించకుండా తనకు మద్దతు ఇస్తున్న అంబానీ కంపెనీ కోసం నరేంద్రమోడీ సర్కార్ శాయశక్తులా చూస్తోంది.గతంలో అమెజాన్ అధిపతి బెజోఫ్ ఢిల్లీ వచ్చినపుడు కలిసేందుకు అంగీకరించ కుండా పడిగాపులు పడేట్లు చేసి నరేంద్రమోడీ నాడు అంబానీకి సంతోషం కలిగించారు. ఇంతకీ షీ ఇన్ కంపెనీ, దాని యాప్ మీద ఇప్పుడు అంబానీలకు ఎందుకు కన్ను పడిందంటే మూడేండ్ల క్రితం దాన్ని నిషేధించినా అమెజాన్ కంపెనీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తూ లాభపడుతున్నది. ఆ లబ్దిని తామే నేరుగా ఎందుకు పొందకూడదన్నది ముకేష్ అంబానీ కుటుంబ ఆలోచన. డబ్బు ఎవరికి చేదు. వారు తలచుకుంటే దేశభక్తి స్వభావం, రూపమే మారిపో తుంది. జనానికి జ్ఞాపకశక్తి తక్కువ, అసలు ఉండదు అన్నది కొందరి ప్రగాఢ విశ్వాసం. నరేంద్రమోడీ లేదా మోడీని తీర్చిదిద్దిన సంఘ్ పరివార్ కూడా అంబానీల ముందు మోకరిల్లాల్సిందే. వారి దేశ భక్తి అలాంటిది. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీకి తోడుగా నిలిచిన బిర్లా కుటుంబం గురించి తెలిసిందే. స్వామి కార్యంతో పాటు స్వకార్యాన్ని కూడా నెరవేర్చు కోవచ్చన్నది బిర్లా కుటుంబ ఆలోచన. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అదే జరిగింది. ఇప్పుడూ జరుగుతున్నది అదే, కాకుంటే లబ్దిదారు అంబానీ. నరేంద్రమోడీతో 2014లో అసలైన స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పేవారి గురించి తెలిసిందే.

తాజాగా అంబానీకి అందిస్తున్న లబ్ది గురించి చూద్దాం. చైనాకు చెందిన షీ ఇన్ కంపెనీ ప్రపంచంలో అతిపెద్ద ఆన్‌లైన్ ఫాషన్ దుస్తుల విక్రయాల కంపెనీ. 2022 ఏప్రిల్ నాటికి 150 దేశాల్లో దాని లావాదేవీల విలువ 100బిలియన్ డాలర్లు. ఫ్యాషన్ దుస్తులను తక్కువ ధరలతో అందుబాటులోకి తెచ్చి కుర్రకారుకు దగ్గరైన సదరు సంస్థ అనేక దేశాల నుంచి మార్కెట్లో దుస్తులను కొనుగోలు చేసి విక్రయించటంలో పేరుగాంచింది. దాని వెబ్‌సైట్, యాప్‌తోనే లావా దేవీలు జరుపుతుంది. గత ఏడాది నాటికి మూడువేల సరఫరాదారుల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. షీ ఇన్ కంపెనీ ప్రధాన కార్యాలయం ఇప్పుడు సింగపూర్‌లో ఉంది కనుక గతంలో మన ప్రభుత్వం దానిపై విధించిన నిషేధం ఇప్పుడు వర్తించదు గనుక రిలయన్స్ దానితో ఒప్పందం చేసుకోవచ్చని, మన ప్రభుత్వం తిరిగి అనుమతించనున్నదని పత్రికలు రాశాయి. ఒక పత్రికలో " షి ఇన్ తిరిగి భారత్‌కు వస్తున్నది, గతంలో దాన్ని ఎందుకు నిషేధించారు" అంటూ రాసిన వార్తలో అదే రాశారు. ఈ కంపెనీ ఇంకేమాత్రం చైనాకు చెందినదిగా భారత్ భావించకపోవచ్చని పేర్కొన్నారు. అసలు సంగతి ఏమంటే మరింతగా విస్తరించేందుకు, పన్నుల భారాన్ని తగ్గించుకొనేందుకు గాను తన ప్రధాన కార్యాలయాన్ని 2019లోనే చైనా నుంచి సింగపూర్‌కు మార్చుకుంది. 2020లో నిషేధం విధించేటపుడు అది చైనా కంపెనీ అని చూశారు తప్ప దాని ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉందని కాదు. ఇప్పటికీ అది చైనా కంపెనీనే కదా ! రిలయన్స్ దానితో ఒప్పందం చేసుకోనుంది గనుక దాని ఒత్తిడి మేరకు సింగపూర్ పేరును ముందుకు తెచ్చారు.

గాల్వన్ ఉదంతం తరువాత 2020 జూన్‌లో కేంద్ర ప్రభుత్వం షీ ఇన్‌తో పాటు చైనాకు చెందిన 58యాప్‌లను నిషేధించింది. వీటి ద్వారా దేశ




సార్వభౌమత్వం, సమగ్రత, రక్షణ, భద్రతలకు ముప్పు తలెత్తినట్లు కారణంగా చెప్పారు. ఐటి చట్టంలోని సెక్షన్ 69ఏ ప్రకారం చేసినట్లు వెల్లడించారు. ఆ తరువాత నిషేధిత జాబితాను 270కి పెంచారు. ఇప్పటికీ అదే అమల్లో ఉంది. షీ ఇన్ కంపెనీ దెబ్బకు అనేక దేశాల్లోని సంస్థలకు దిమ్మతిరిగింది. దాంతో దాన్ని అడ్డుకొనేందుకు అనేక సాకులను ముందుకు తెచ్చి అడ్డుకొనేందుకు చూశారు. వివిధ దేశాల సమాచారాన్ని అపహరిస్తున్నదని, మూడో పక్షానికి దాన్ని విక్రయిస్తున్నదన్నది వాటిలో ఒకటి. సమగ్ర సమాచారం ఇవ్వలేదనే పేరుతో అమెరికాలో 19లక్షల డాలర్ల జరిమానా విధించారు. మేథోసంపత్తి హక్కులను ఉల్లంఘించిందని, వేరే బ్రాండ్లను పోలిన బ్రాండ్లను ముందుకు తెచ్చిందని, ట్రేడ్‌మార్క్ హక్కులను ఉల్లంఘించిందని, ఇతరుల డిజైన్లను కాపీ కొట్టిందని, బలవంతంగా కార్మికులతో పని చేయించి కార్మికుల హక్కులను ఉల్లంఘించిందని, చైనాలోని ఉఘీర్ ముస్లింలతో బలవంతగా పనులు చేయించిందని, ఇలా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు చైనా మీద చేస్తున్న ఆరోపణలన్నింటినీ ఈ కంపెనీకి కూడా ఆపాదించి అడ్డుకోవాలని చూశారు.


ఇక రిలయన్స్‌తో ఒప్పందానికి వస్తే పత్రికల్లో వచ్చిన వార్తల ప్రకారం రిలయన్స్ రిటెయిల్స్ సేకరణ సామర్ధ్యాలు, గోదాములు, రవాణా సదుపాయాలు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దుకాణాలు షీ ఇన్‌కు అందుబాటులోకి వస్తాయి. ఇతర వివరాలేమీ చెప్పం గానీ రిలయన్స్‌తో మా భాగస్వామ్యం పక్కా అని షీ ఇన్ ప్రతినిధి చెప్పినట్లు, రిలయన్స్ స్పందించలేదని, ఈ లావాదేవీ గురించి తొలుత వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించిందని ఫైనాన్సియల్ టైమ్స్ తాజాగా తన విశ్లేషణలో పేర్కొన్నది. గత ఏడాది మన దేశంలో జరిగిన ఆన్‌లైన్ ఫ్యాషన్ దుస్తుల లావాదేవీల విలువ పది బిలియ డాలర్లు ఉండవచ్చని అంచనా. చైనాతో తలెత్తిన విబేధాల కారణంగా అమెరికా, ఐరోపాలో షీఇన్ మార్కెట్ తగ్గుతున్నందున ఇతర చోట్లకు విస్తరించాలని అది చూస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం మన దేశంలో మైంత్రా ప్రధాన విక్రేతగా ఉంది. షీ ఇన్‌కు అనుమతిస్తే దాని మార్కెట్‌ను సవాలు చేస్తుందని చెబుతున్నారు.

ఫైనాన్సియల్ టైమ్స్ పేర్కొన్న దాని ప్రకారం లైసెన్సు ఒప్పందాన్ని ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భారత్‌లో ద్వారా వచ్చే లాభాల్లో కొంతశాతం షి ఇన్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. చైనాలో ఉన్న తన 8వేల మంది సరఫరాదారుల నుంచి సేకరించే దుస్తులతో పాటు భారత్‌లో రిలయన్స్ సేకరించే వాటిని కూడా ప్రపంచమంతటా విక్రయిస్తుంది. ఆర్‌బిఐ మాజీ డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య వంటి వారు సి ప్లస్ 1 అంటే చైనా ప్లస్ ఒకటి అనే అవగాహన ప్రకారం మన దేశంలోని ఐదు పెద్ద రిలయన్స్, టాటా, బిర్లా, అదానీ, భారతీ గ్రూపు కంపెనీలు లబ్ది పొందవచ్చని చెబుతున్నారు. చైనాలో పెట్టుబడులతో పాటు మరొక దేశంలో పెట్టుబడులు పెట్టటమే దీని అర్థం. మన దేశంలోని బడా కంపెనీలు చిన్న చిన్నవాటిని మింగివేస్తున్నాయి. ప్రభుత్వం వాటికి రక్షణలు కల్పిస్తున్నది. ఉదాహరణకు అమెజాన్ నుంచి రిలయన్స్‌కు రక్షణగా నిలుస్తున్న మాదిరి అని చెప్పవచ్చు. చైనాలో 2010 తరువాత వేతనాలు, అక్కడి కార్పొరేట్ కంపెనీలపై పన్నులు గణనీయంగా పెరిగాయి. ఈ పూర్వరంగంలో 2013లోనే అంటే నరేంద్రమోడీ అధికారానికి రాకముందే సి ప్లస్ 1 అనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. అది ఇటీవలి కాలంలో పెరిగింది. ఇది మరింత విస్తరిస్తే పెట్టుబడులు భారత్‌కు రావచ్చని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ

ఇతర దేశాలలో పెట్టుబడులు పెట్టటంతో పాటు ఆ చైనాలో పెరిగిన కంపెనీలతోనే చేతులు కలిపి కూడా లాభాలు పొందవచ్చని రిలయన్స్ ముందుకు వచ్చింది. అమెజాన్‌తో పోటీని తట్టుకోవాలంటే దాన్ని ఢీకొట్టే మరో కంపెనీ అవసరం అని గుర్తించటమే దీనికి కారణం. అందుకే అంబానీ ఒత్తిడికి లొంగి నిషేధించిన చైనా కంపెనీని తిరిగి నరేంద్రమోడీ అనుమతించారన్నది స్పష్టం. ఒకటి మాత్రం నిజం, అంగీకరించక తప్పదు. ఒకసారి చెప్పిందాన్ని మరోసారి ప్రస్తావించకపోవటం, ఎప్పటికప్పుడు కొత్త అంశాలతో జనాన్ని ఎలా రెచ్చగొట్టాలో, మనోభావాలను ముందుకు తెచ్చి వారితో ఎలా ఆడుకోవాలో, ఓట్లు ఎలా దండుకోవాలో, అంబానీ, అదానీల వంటి కార్పొరేట్లను ఎలా వాడుకోవాలో నరేంద్రమోడీకి తెలిసినంతగా మరొకరికి తెలియదు.

ఇతర దేశాలకు తరలుతున్నాయి. ఇతర దేశాలలో పెట్టుబడులు పెట్టటంతో పాటు ఆ చైనాలో పెరిగిన కంపెనీలతోనే చేతులు కలిపి కూడా లాభాలు పొందవచ్చని రిలయన్స్ ముందుకు వచ్చింది. అమెజాన్‌తో పోటీని తట్టుకోవాలంటే దాన్ని ఢీకొట్టే మరో కంపెనీ అవసరం అని గుర్తించటమే దీనికి కారణం. అందుకే అంబానీ ఒత్తిడికి లొంగి నిషేధించిన చైనా కంపెనీని తిరిగి నరేంద్రమోడీ అనుమతించారన్నది స్పష్టం. ఒకటి మాత్రం నిజం, అంగీకరించక తప్పదు. ఒకసారి చెప్పిందాన్ని మరోసారి ప్రస్తావించకపోవటం, ఎప్పటికప్పుడు కొత్త అంశాలతో జనాన్ని ఎలా రెచ్చగొట్టాలో, మనోభావాలను ముందుకు తెచ్చి వారితో ఎలా ఆడుకోవాలో, ఓట్లు ఎలా దండుకోవాలో, అంబానీ, అదానీల వంటి కార్పొరేట్లను ఎలా వాడుకోవాలో నరేంద్రమోడీకి తెలిసినంతగా మరొకరికి తెలియదు. •

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం 30 మే 2023

## కస్టమర్ సర్వీస్ పాయింట్ సేవలను సద్వినియోగం చేసుకోండి : ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం

**నవతెలంగాణ-తల్లాడ**
కస్టమర్ సర్వీస్ పాయింట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ తల్లాడ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం కోరారు. తల్లాడ మండలం కేంద్రాల్లోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కస్టమర్ సర్వీస్ పాయింట్ ను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కస్టమర్ సర్వీస్ పాయింట్లలో ఖాతాదారులకు బ్యాంకు సేవలు సులభంగా అందుతాయన్నారు. నగదు జమ ఉపసంహరణతో పాటు 0 నగదు ఖాతాలు సామాజిక భద్రతా పథకాలు వంటి సర్వీసులు అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయింట్ డిస్ట్రిక్ మేనేజర్ ప్రణయ్, గుంటుపల్లి వెంకటయ్య, పొన్నం కృష్ణయ్య, ఎండి ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## కోన లిఖితను సత్కరించిన కళాకారులు

**నవతెలంగాణ-మధిర**
ఆదివారం విజయవాడలో కౌతు పూర్ణనందం కళ వేదికలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 100 జయంతి సందర్భంగా గానలహరి (సినీ సంగీత విభావరి) వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అలరించిన కోన లిఖితను కళాకారులు ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర కేఎన్‌జీ ఫౌండర్ తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ సెక్రటరీ కోన నర్సింహా రావు, కనపర్తి ప్రకాష్, నవీన్ ప్రముఖ జానపద కళాకారులు లంక కొండయ్య రాంబాబు పాల్గొన్నారు.

## కంటి వెలుగు - తెలంగాణ ప్రజలకు వరం

### మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత

**నవతెలంగాణ-మధిర**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున తెలంగాణ కంటి వెలుగు పథకంలో భాగంగా దెందుకూరు పిహెచ్సి వైద్యులు డా.వృధ్వి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ శీలం విద్యాలత వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో 6వార్డు కౌన్సిలర్ తొగరు లక్ష్మి ఓంకర్, పిహెచ్సి కంటి వెలుగు సిబ్బంది డా హేమలత, హెచ్ఇఓ గోవింద్, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి, హెచ్ఎస్ కొండయ్య, ఎఎన్ఎమ్ జె విజయలక్ష్మి, ఎఎన్ఎమ్ విజయ, డీఈవో శివ సుబ్రహ్మణ్యం, ఒప్టో మెట్రిస్ట్ నిఖిత, ఆశ అంగన్వాడీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### జడ్పీ చైర్మన్

**నవతెలంగాణ-మధిర**
మధిర మండల పరిషత్ కార్యాలయం నందు విద్యుత్ అధికారులతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల రాజు సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లింగాల కమల్ రాజు విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరుపుతున్న విద్యుత్ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, తెలంగాణ రాకముందు విద్యుత్ ఏ విధంగా ఉందో, తెలంగాణ వచ్చిన తర్వాత నాణ్యమైన విద్యుత్ ఏ విధంగా అందుతుందో, అలాగే విద్యుత్ వృధా కాకుండా పొదుపుగా వాడుకునే సూచనలను, ప్రమాదాలు జరగకుండా తీసుకునే జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించి విద్యుత్ విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్, ఎంఈఓ

**నవతెలంగాణ-మధిర**
తెలంగాణ గురుకుల వి-టిజి సెట్ ఫలితాలను సోమవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో మధిర మండలం, సిరిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ విద్యార్థులు 15 మంది జిల్లాలోని ఏన్కూరు 3, ముదిగొండ 5, బోనకల్ 4, వైరా 3 గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించారు. పరీక్ష రాసిన అందరు విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో సీట్లు సాదించడం పట్ల మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్, గ్రామ సర్పంచ్ పెద్ద బుచ్చయ్య అభినందించారు. సీట్లు సాధించడానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాణి, సుధారాణి లను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**నవతెలంగాణ మధిర:**
మధిర-మడుపల్లి మూలమలుపు వద్ద కారు మోటర్ సైకిల్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహాదేవపురం గ్రామానికి చెందిన మరస్కట్ల అభిషేక్ (16) మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బీటెక్ ఫస్టియర్ ఫైనల్ ఫలితాల్లో...

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన సాయిస్ఫూర్తి

- అభినందించిన ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

**నవతెలంగాణ-సత్తుపల్లి**
జేఎన్టీయూహెచ్ ప్రకటించిన బిటెక్ ఫైనల్ ఇయర్ పరీక్షా ఫలితాల్లో సత్తుపల్లి మండలంలోని గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పలు విభాగాల్లో విద్యార్థులు 9 పాయింట్లకు పైగాఎస్జీపీఏ సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన షేక్ రహిమత్, ఎం మేఘన, ఎస్ శ్రీవిద్య, టి రమ్య షేక్ అసిఫా, జి సాయి, ఎం ఇందు సిహెచ్ వర్షిని షేక్ సమీరా, ఎస్ తేజశ్రీ, సిహెచ్ సాయి మైధిలిలను విద్యార్థులను రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత, కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ చెన్నుపాటి విజయకుమార్, ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి, చీఫ్ కౌన్సిలర్ కె.వి జవహర్, సైన్స్ అండ్ హ్యూమనటీస్ విభాగాధిపతి షేక్ మీరా సాహెబ్, వివిధ విభాగాధిపతులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పెండ్లి ఖర్చులకు మత్స్య సంఘం చేయూత

**నవతెలంగాణ-సత్తుపల్లి**
సత్తుపల్లి మండలం మత్స్య సహకార సంఘ సభ్యురాలు కొర్సా మహాలక్ష్మి కుటుంబంలో జరిగే వివాహ ఖర్చుల నిమిత్తం సంఘ బాధ్యులు సోమవారం రూ. 8వేలు ఆర్థిక చేయుతను అందించారు. ఇటీవల కాలంలో మత్స్య సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న కుటుంబాల్లో ఏ ఆపద వచ్చినా సంఘం ఆర్థికచేయుతనందిస్తూ చేదుడువాదోడుగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు కన్నారావు, డైరెక్టర్లు, రామచంద్రరావు, కానిస్టేబుల్ నరసింహారావు, ఎల్ఐసి సోయం నాగేశ్వరావు, సత్యనారాయణ వెంకటేశ్వరరావు, కరాటే రమేష్ , చలమారావు, మాజీ సభ్యులు కోటేశ్వరరావు ఎంపిటిసి సభ్యులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఇదే సందర్భంలో అనారోగ్యంతో బాధపడుతున్న సంఘ సభ్యుడు కన్నారావుకు సంఘం తరపున మరో రూ. 4వేలు సాయం అందించారు.

## జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-ఆళ్ళపల్లి**
గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కారోబార్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరమ ప్రభుదాస్, మల్కపురి శేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర జేఏసీ కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రములోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకన్న, కన్నయ్య, అశోక్, నారాయణ, పాపమ్మ, ప్రేమత, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పాత పద్ధతిలోనే నిర్వహించాలి

### రోజు కూలి రూ.600 ఇవ్వాలి - వ్యకాస

**నవతెలంగాణ-కారేపల్లి**



గ్రామీణ ఉపాధి పథకంలో పనులను పాత పద్ధతిలోనే నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి మండలంలో ఉపాధి పనులను వ్యకాస బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కూలీలతో నాగేశ్వరరావు మాట్లాడుతూ పని ప్రదేశంలో వసతులు కల్పించకుండా రెండు పూటల పనులు చేయాలని, పని ప్రదేశం నుండి ఫొటోలు అఫ్‌లోడ్ చేయాలని నిబంధనలు విధించారన్నారు. ఉపాధి పనులలో కనీస కూలి పడటం లేదని దీంతో ఉపాధి పనులకు పేదలు ఆసక్తి కనపర్చటం లేదన్నారు. 200 రోజుల పని దినాలు, రోజు కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో టెంట్, త్రాగునీరు. మెడికల్ కిట్స్ సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కూలీల సమస్యలపై వ్యకాస ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించనుందని దానికి కూలీలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు తురక రాంబాబు, పాసిన్ని నాగేశ్వరరావు, బద్దె రాధమ్మ, సోమందుల నిర్మల, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గంగరబోయిన శేషమ్మ, సీతారాములు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ ఎర్ర జెండా..

- బీజేపీని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యం...

-సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**నవతెలంగాణ-ఖమ్మం రూరల్**
పేదలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని తల్లంపాడు గ్రామంలో సోమవారం సుందరయ్య వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సీపీఎం జెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా వట్టికోట నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడుతూ బిఆర్ఎస్ తో ఐక్యత కొనసాగించినంత మాత్రాన వారు చేసే తప్పులను ఒప్పుకోమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ,ఆదానీలకు కారు చౌకగా అమ్ముతూ ప్రజలపై పెనుబారం మోపుతున్న మోడీని గద్దెదించేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని కోరారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పడం అభినందనీయమన్నారు. 2024 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించేందుకు కమ్యూనిస్టు పార్టీలు కృషి చేస్తున్నాయన్నారు. బిజెపిని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యం అన్నారు. సుందరయ్య జీవితం మహోన్నతమైనదని సుందరయ్య జీవిత చరిత్రను నేటి యువత చదివి ఆయన బాటలో పయనించాలని కోరారు. పేదలకు సేవ చేసినప్పుడే ఆ జీవితానికి సార్ధకత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిపిఎం మండల నాయకులు నందిగామ కృష్ణ, పి.మోహన్ రావు, ఉపసర్పంచ్ యామిని ఉపేందర్, సిపిఎం నాయకులు పల్లె శ్రీనివాసరావు, డాక్టర్ రంగారావు, గింజుపల్లి మల్లయ్య, వరగాని మోహన్ రావు, నువ్వుల నాగేశ్వరరావు, గుడిబోయిన అరవింద్ పాల్గొన్నారు.





## ధాన్యం, మొక్కజొన్న సేకరణలో వేగం పెంచాలి

**నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**
ధాన్యం, మొక్కజొన్న సేకరణలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రాల్లో సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు రవాణా అయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 236 ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, ఇప్పటి వరకు 198 కేంద్రాల ద్వారా 14,954 మంది రైతుల నుండి 122619.240 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చెందినట్లు ఆయన తెలిపారు. 120045.320 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లులకు తరలించినట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 2270 మంది రైతులకు 31 కోట్ల 65 లక్షల 32 వేల 496 లు ధాన్య మొత్తం వారి వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆన్లైన్ నమోదులు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. రవాణాకు వాహనాల ఏర్పాటు వెంట వెంటనే చేపట్టాలన్నారు. ధాన్య సేకరణ ఎక్కువగా జరుగుతున్న కేంద్రాల వద్దకు అవసరమైన లారీల ఏర్పాటు చేయాలన్నారు. గన్నీ బ్యాగులు అవసరమైన చోట ముందస్తుగా అందజేయాలన్నారు.

జిల్లాలో 44 మొక్కజొన్న సేకరణ కేంద్రాలను ప్రతిపాదించి, ఇప్పటికి 37 కేంద్రాలను పారంభించినట్లు తెలిపారు. 31 కొనుగోలు కేంద్రాల్లో 5,331 మంది రైతుల నుండి 31913.953 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఏక్యూ ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. కేంద్రాల వద్ద రైతులు, హమాలీలకు నీడకు షామియానా, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఆయా ప్రదేశాల్లో ధాన్యం, మొక్కజొన్నల దిగుబడిని బట్టి కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులు ముందస్తుగా ఇండెంట్ చేసుకోవాలని, లారీలు వెంటనే వచ్చేలా అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు ఏ దశలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, డీఆర్డీవో విద్యాచందన, డిసిఓ విజయ కుమారి, డిసిఎస్ఓ రాజేందర్, ఆర్డీవో కిషన్ రావు, డిఎంసీఎస్ సోములు, డిఎం మార్క్ ఫెడ్ సునీత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు రాజేశ్వర రావు, అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# దిక్కుమాలిన ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుదాం

**మాజీ మంత్రి సంభాని**

**నవతెలంగాణ-కల్లూరు**
ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వలుకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 51వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం కల్లూరు పట్టణంలో శాంతినగర్ నుండి కప్పలబందం రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్ గాంధీ సందేశాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంబాని మాట్లాడాతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సమయంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాన్నారు, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్లు కావస్తున్న ఇప్పటికీ అమలు చేయకుండా ప్రజలను దగా చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ... దళితబంధు పేరుతో దళితుల ఓట్ల కోసం రూ. 10లక్షల ప్రకటించి అరకొరగా ఇచ్చి దళితులను మోసం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి, రైతులకు పంట రుణ మాఫీ వంటి హామీలు ఇచ్చి నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి ఒకేసారి రైతు రుణమాఫీ రూ.2 లక్షలు, వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా 5 లక్షలు, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపు, 18 ఏళ్లు పైబడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి కార్యదర్శి కొత్తా సీతారాములు, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, రాష్ట్ర జడ్పిటీసీ సంఘం అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, గోళ్ళ అప్పారావు, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, పాయపూర్ సర్పంచ్ శర్మ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్రపాటి సాల్మన్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివ వేణు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెలికాని రాజబాబు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## బాధితురాలికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-కారేపల్లి**
కారేపల్లి మండలం గుంపెళ్లగూడెంలో ఇటీవల ఈదురుగాలి వానతో వాంకుడోత్ శాంతి ఇల్లు కూలి నిర్వాసితురాలైంది. శాంతి ఆర్థిక పరిస్థితి సరిగా లేక ఇంటిని పునరుద్ధించే స్థితిలో లేదు. ఈ విషయం తెలుసుకున్న గుంపెళ్లగూడెం ఎంప్లాయిస్ ఫోరం సోమవారం రూ.5 వేల ఆర్థికసాయం అందించింది. ఎంప్లాయిస్ ఫోరంకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు బీ.వీరన్న, బీ.వీరభద్రం, జీ.శంకర్, బీ.శివ, ఏ.వీరు, బీ. వెంకట్, బీ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



### శాటిలైట్ సర్వే పేరుతో

# పోడు రైతుల పొట్ట కొట్టొద్దు

-గ్రామ సభలను విశ్వాసంలోకి తీసుకోవాలి

-సాగుదారులందరికీ పోడు పట్టాలివ్వాలి

**నవతెలంగాణ-వైరా**
దశాబ్ద కాలంగా పోడు రైతులు సాగించిన ఉద్యమాల ఫలితంగా పోడు భూములకు పట్టాలు ఇచ్చే దశలో అందుకు రూపొందించిన ప్రమాణాలలో ఒకటైన శాటిలైట్ సర్వే ప్రకారం కాక గ్రామ సభల తీర్మానాలను, ఇప్పటివరకు సాగిన ఉద్యమాలలో ప్రభుత్వం,అటవీ అధికారులు గిరిజనులు, పేద పోడు రైతులపై పెట్టిన కేసులను కూడా పరిగణనలోకి తీసుకుని సాగులో ఉన్న గిరిజన, గిరిజనేతర పేదలకు పట్టాలివ్వాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో 13 లక్షల ఎకరాల భూమి పోడు సాగుదారుల చేతిలో ఉందని చేసిన ప్రకటనకు అనుగుణంగా పట్టాల పంపిణీ జరగాలని వీరభద్రం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2450 గ్రామాలలో పోడు భూములు సాగులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఒక లక్షా 55,393 మంది పోడు రైతులకు 4లక్షల 903 ఎకరాలను పంపిణీ చేయటానికి సన్నాహాలు చేస్తుంది. రాష్ట్రంలో పోడు సాగులో ఉండి దరఖాస్తు చేసుకున్న వారు నాలుగు నుండి నాలుగున్నర లక్షల మంది ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షా ఒక వెయ్యి 828 మంది రైతులు 3 లక్షల, 42 వేల,482 ఎకరాలు చేసుకుంటూ ప్రభుత్వం నియమించిన జిల్లా, డివిజన్ స్థాయి కమిటీలకు దరఖాస్తు చేసుకున్నారని వీరభద్రం తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు రైతులు, పోడు భూములు సాగులో ఉన్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో కొణిజర్ల, కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, రఘునాథ పాలెం, పెనుబల్లి, సత్తుపల్లి, చింతకాని, తల్లాడ మండలాల్లో 43,193 ఎకరాలకు 18,487 మంది దరఖాస్తు చేసుకున్నారని వీరంతా గత 60 ఏళ్ల పై బడి సాగులో ఉన్నారని తెలిపారు. వీరిలో 5857 మంది గిరిజన రైతులకు వారు సాగులో ఉన్న భూములకు పట్టాలిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. 12,630 మంది రైతుల దరఖాస్తులను శాటిలైట్ సర్వే పేరుతో, గిరిజనేతర రైతుల పేరుతో దరఖాస్తులు తిరస్కరించారని అన్నారు. 33,414 ఎకరాల పంపిణీ నిలిపి వేశారు. దీని వలన గిరిజన, గిరిజనేతర రైతులు నష్టపోతున్నారని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రకటనకు, పట్టాలిస్తామనే భూములకు పొంతన కుదరటం లేదని అన్నారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాతనే పోడు రైతులపై క్రూరత్వం పెరిగిందని ఆయన విమర్శించారు. అటవీ అధికారుల జోక్యం పెరిగి సాగులో ఉన్న పంటల ధ్వంసం, ఆస్తులను నష్టపెట్టటం, మహిళలను కూడా తీవ్రమైన సెక్షన్ లతో కేసులు నమోదు చేసి జైళ్లకు పంపించటం ఈ కాలంనే చూశామని అన్నారు. ప్రభుత్వం ఎఫ్ఆర్‌సి కమిటీలను ఏర్పాటు చేయగా దరఖాస్తులు స్వీకరించి గ్రామ సభల్లో ఆమోదించబడిన వాటిని కూడా తిరస్కరించినట్లు వీరభద్రం తెలిపారు. దరఖాస్తుల ఆమోదానికి 15 అంశాలు ఉన్నప్పటికీ ప్రధానమైన అంశాలను వదిలి కేవలం శాటిలైట్ సర్వేపై ఆధారపడి పోడు రైతులకు అన్యాయం చేస్తుందన్నారు. తొలుత ప్రభుత్వ ప్రకటనలో అడవినే నమ్ముకుని ఏళ్ల తరబడి సాగులో ఉన్న ఇతర పేదలకు కూడా హక్కు కల్పిస్తామని ఆశ చూపి ఇప్పుడు విస్మరిస్తున్నదన్నారు.

కారేపల్లి మండలం ఎర్ర బోడు, మాణిక్యారం 100 మంది రైతులకు చెందిన 200 ఎకరాలు గుంజుకుని అధికారులు మొక్కలు నాటారని, గ్రామ సభలు ఆ భూములు కూడా రైతులకు పట్టా ఇవ్వాలని తీర్మానించినట్లు తెలిపారు. అలాగే చీమలపాడులో 30 మంది రైతుల సేద్యంలోని 90 ఎకరాలను లాక్కున్నట్లు వివరించారు. ఏన్కూరు మండలం మూల పోచారం గ్రామంలో పేద గిరిజన రైతుల సేద్యంలోని 60 ఎకరాలను లాక్కున్నట్లు తెలిపారు. కొంత మంది గిరిజన పోడు రైతులు అటవీ అధికారుల దాష్టీకాలను భరించలేక భూములు వదిలి ఖమ్మం, హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు వలసలు పోయారని అటువంటి వారిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని వారి భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంలో జిల్లాలో 3000 వేల మందిపై కేసులు పెట్టి వేధించి జైళ్ల పాలు చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నందున సాగులో ఉన్న ప్రతి పోడు రైతుకు పట్టాలివ్వాలని, కేసులు ఎత్తి వేయాలని, సాగులో ఉన్న గిరిజనేతర రైతులకు మూడు తరాల నుంచి ఉన్నవారికి కూడా పట్టాలు ఇవ్వాలని అటవీ హక్కుల చట్టంలో పేర్కొన్నట్లు వారి ఆకాంక్షల మేరకు పట్టలివ్వాలని లేకుంటే మరలా పోడు పోరు రగిలే అవకాశం ఉందన్నారు.



ఫైల్





## నటరాజ్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**దుమ్ముగూడెం:** మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో గల నటరాజ్ సూపర్ మార్కెట్ వారి ఆధ్వర్యంలో సోమవారం నుండి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాని లాంచనంగా ప్రారంభించారు. వేసవి ఎండల దృష్ట్యా మండల కేంద్రానికి వివిధ పనుల పై వచ్చే వారి కోసం ఉచితంగా మజ్జిగ పానీయాలు అందజేస్తున్నట్లు సూపర్ మార్కెట్ అధినేత వాకచర్ల గౌరీశంకర్ తెలిపాడు. నటరాజ్ సూపర్ మార్కెట్ వద్ద 365 రోజుల పాటు వివిద పనుల మీద మండల కేంద్రానికి వచ్చే వారి కోసం మినరల్ వాటర్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ, పానీయాలు అందజేస్తున్న నటరాజ్ సూపర్ మార్కెట్ వారిని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారనే చెప్పవచ్చు.

## దొంగలకు కాపాలకాదండి...

## కోతుల మూకను తరిమే యత్నం

**నవతెలంగాణ-కారేపల్లి**
కోతి చేష్టలతో విసిగివేసారి పోయారు. ఇంట్లో ఉన్న ఏ వస్తువు ఆగటం లేదు... మహిళలను భయపెడుతున్నాయి. చిన్నారులను గాయాల పాలు చేస్తున్నాయి. ఇక కోతి పని పట్టాల్సిందే అని కారేపల్లి మండలం మాధారం ఊరంత ఏకమైంది. పనులు పక్కన పెట్టి కర్రలు చేబట్టి కోతులను తరిమే పని చేపట్టారు. ఒక కోతి లేకుండా ఊరికి కిలో మీటరు దూరం తరిమారు. ప్రస్తుతానికైతే కోతుల పీడ విరగడైందని గ్రామస్తులు సంతోషిస్తున్నారు. వారి సంతోషం ఎన్నాళ్లో చూడలి మరి....

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ

**నవతెలంగాణ-కారేపల్లి**
వడదెబ్బతో మృతి చెందిన కారేపల్లి మండలం తులిశ్యాతండా కు చెందిన వాంకుడోత్ సునిత కుటుంబానికి పీఎస్ఆర్ యూత్ నాయకులు సపావట్ నాగులు క్వింటా బియ్యం, కారేపల్లికి చెందిన కిరాణా వ్యాపారి ఎనికె రవీందర్ 25 కేజీల బియ్యంను అందజేశారు. సోమవారం సునిత కుటుంబాన్ని సందర్శించిన వారు కుటుంబ సభ్యులకు 125 కేజీల బియ్యంను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు గుగులోత్ లచ్చిరాం, భూక్య సుక్యా వాంకుడోత్ హర్యా, గుగులోత్ వీరన్న, వాంకుడోత్ చిన్న లక్క, కోట తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రికెట్ క్రీడా శిబిరం ముగింపు

**నవతెలంగాణ-మణుగూరు**
వేసవి క్రికెట్ క్రీడా శిబిరం విజయవంతంగా ముగిసిందని మణుగూరు ఎస్‌హెచ్ఓ ముత్యం రమేష్ అన్నారు. భగత్ సింగ్ నగర్ ఏరియాలో ఎస్.ఏ.ఆర్ క్రికెట్ అకాడమీ నిర్వహించిన వేసవి క్రికెట్ క్రీడా శిబిరం ముగింపు కార్యక్రమంలో క్రీడాకారులకు క్రికెట్ ఆటలు నిర్మించమన్నారు. ఆరంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగ డీఈ సెఫ్ట్ బీటీపీఎస్ ఆనంద్ ప్రసాద్ ఆటలు ఆరంభించారు. బహుమతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌హెచ్ఓ ముత్యం రమేష్ ముఖ్య అతిథిగా హాజరు కాగా విజేతలకు బహుమతులను అందజేశారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో ఆరోగ్యం ఉందని అందరు శ్రద్ధగా ఆడి కోచ్‌కి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ సొలం శ్రీనివాస్, తల్లిదండ్రులు ఎస్.కె రైసాబ్, పాయం వెంకటేశ్వర్లు, జాటోత్ బాలాజీ, ఏ.రాంబాబు, సొలం నరసింహారావు, తోలేం శ్రీకాంత్ సుమన్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలలో చేరండి

**నవతెలంగాణ-కల్లూరు**

అర్హత గల అధ్యాపకులతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని ప్రభుత్వ కళాశాలలో చేరాలంటూ అధ్యాపకులు ఇంటింటికి తిరిగి పాఠశాలలో విద్యార్థులు చేర్చుకున్నాయి. పనిలో నిమగ్నం అయ్యారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సంవత్సరంలో 20 మంది పరీక్షలు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంసెట్ కోచింగ్ ద్వారా ఇద్దరు విద్యార్థులకు ఏజీబీఎస్, హార్టికల్చర్, కళాశాలలో సీట్లు సాధించారు. కళాశాలలో ఉన్న వసతులు సౌకర్యాలు విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరిస్తూ ఉచితంగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతు విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రైవేట్ కళాశాలలో వేలకు వేలు ఫీజులు కట్టే దానికంటే ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌కే అతహర్ అలీ, కే.శ్రీనివాసరావు, కే.కిరణ్ కుమార్, బి.వీరభద్రం, కే.వరలక్ష్మి, జేవిఎల్ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికలు అరెస్ట్

**నవతెలంగాణ-ముదిగొండ**



కఐకేపీ (వివోఎలు) గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని గత 42 రోజులుగా సీఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె వంది గ్రామం ఢ లో నిర్వహిస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామదీపికలు చలో హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు సోమవారం తరలివెళ్తున్న గ్రామ దీపికలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్టయిన వారిలో గ్రామదీపికలు కందుల పద్మ కె పరమేశ్వరి, కె భారతిలు ఉన్నారు.



## రైతు అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే హరిప్రియ**

**నవతెలంగాణ-కామేపల్లి**

రైతు అభివృద్ధే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. సబ్సిడీపై ఎరువుల విత్తనాలను మండల కేంద్రంలో ఎమ్మెల్యే హరిప్రియ చేతుల మీద రైతులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను సహకర సొసైటీల ద్వారా అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు రారాజు కావడమే తమ ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి తిరిగి పట్టం కట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు, ఏఓబి తారా దేవి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య ఎంపీపీ బాణోతు. సునీత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

**నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్**

ఖమ్మం నగరంలో స్థానిక చెరువు బజార్‌లో ఇమ్మిద్దాదుల్ ఉలూం మదర్స ప్రాంగణంలో ప్రభుత్వ వైద్యాధికారుల బృందంచే హజ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్‌తో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 36 మంది హాజరు కాగా వారిలో పురుషులు 20 మంది, స్త్రీలు 16 మంది ఉన్నారు. తమ జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్ర చేయాలని ప్రతి ముస్లిం ఆకాంక్ష, ప్రభుత్వం తరఫున వెళ్లే హజ్ యాత్రికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అనేక ఇతర సౌకర్యాలు , రాయితులు కల్పిస్తారు. ప్రైవేటుగా వెళ్లే వారికి ప్రభుత్వం తరఫున వెళ్లేవారి కంటే ఖర్చు రెండింతలుగా ఉంటుందని అన్నారు. జూన్ 1న కొత్తగూడెం పట్టణంలో మరోసారి హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉంటుందని హజ్ కమిటీ సభ్యులు షేక్. మక్బూల్ తెలిపారు. వ్యాక్సిలేషన్ సందర్భంగా వారి పత్రాలను పరిశీలిస్తూ, వారి వయసు రీత్యా అనారోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. సలహా, సూచనలు ఇస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య బృందం హజ్ యాత్రికులకు వివరించింది. మదర్సా నిర్వహకులు ముఫ్తీ జలాలుద్దీన్ హజ్ యాత్రికులకు, వైద్య బృందానికి ప్రత్యేకంగా భోజన సౌకర్యాన్ని గావించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు షేక్ మక్బూల్, డాక్టర్ ప్రమీల, డాక్టర్ జి.సురేందర్, డాక్టర్. ఇవాంజని, డాక్టర్ తబ సుమ్, వాక్సినేషన్ మేనేజర్ రమణ, సూపర్వైజర్లు శ్రీకాంత్, సత్యనారాయణ, నర్సులు గోపమ్మ, ఉమా, హకీమ్, మునిర్, పర్వేజ్, ఖుర్షీద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గర్జన

**సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్.**

**నవతెలంగాణ-పెనుబల్లి**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 4న కొత్తగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో జరగనున్న ప్రజా గర్జన బహిరంగ సభకు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. లింగగూడెం గ్రామంలో మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ అధ్యక్షతన సోమవారం పెనుబల్లి మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడం కోసమే ప్రజా గర్జన చేపట్టామన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోడీ కనీసం సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. అర్హులైన ప్రతి పోడు భూముల సాగుదారుడికి పోడు పట్టాలు ఇచ్చి రైతుబంధు అమలు చేయాలన్నారు. అసంఘటితరంగా కార్మికులకు పిఎఫ్, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణ సౌకర్యం, పోడు భూముల పట్టా పంపిణీ, కౌలు రైతుల భద్రత భరోసా, సింగరేణి ఆర్టీసీ జీపిఎస్ రెండో ఏఎన్ఎంలు, రైతు రుణ మాఫీ,తదితర ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో పాటు వారి జీతభత్యాలు పెంచాలని తదితర డిమాండ్ల ను పరిష్కరించాలని ప్రజా గర్జన ద్వారా ప్రభుత్వానికి తెలియజేయునున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు రావి శివ రామకృష్ణ, తోట రాంజనేయులు,లింగగూడెం, గట్టుగుడెం శాఖ కార్యదర్శులు మడకం రమేష్, పైదా కిరణ్,వట్టం శ్రీను, మడకం శివ, సీతారాములు వెంకటేష్ పాల్గొన్నారు

## టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**నవతెలంగాణ-భద్రాచలం**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)గా ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా సోమవారం టిపిటిఎఫ్ భద్రాచలం కార్యాలయం ముందు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి టిపిటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మునిగడప రామాచారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాజు, కె.ముత్తమ్మ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విత్తనాల అవగాహన సదస్సులో ఎస్సై జి.నరేష్**

**నవతెలంగాణ-ముదిగొండ**



వ్యవసాయ సీజన్లో నకిలీ విత్తనాలు, పురుగు మందులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గజ్జెల నరేష్ అన్నారు. మండల పరిధిలో పమ్మి రైతు వేదికలో నకిలీ విత్తనాలు, పురుగు మందులపై రైతులకు అవగాహన సదస్సు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈసదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విత్తనాలతోపాటు, పురుగుమందుల రైతులు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ లైసెన్స్ కలిగిన ఎరువుల దుకాణంలో కొనుగోలు చేయాలన్నారు. డీలర్స్ నకిలీ విత్తనాలను పురుగుమందులు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో మందుల రాధ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**కలెక్టర్ విపి గౌతమ్**

**నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**

జూన్ 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను వివిధ సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం తన పదో అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. క్రొత్త రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. మిషన్ భగీరథ, దళిత బంధు, రైతు బంధు, టీఎస్ ఐపాస్, ఆసరా పెన్షన్లు తదితర పథకాల అమలుతో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉన్నామన్నారు. తెలంగాణ ఏర్పాటుతో గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిపై ప్రణాళికాబద్ధంగా అన్ని శాఖలు స్పీచ్ తయారు చేసుకుని ఆయా తేదీలలో వారి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో మాట్లాడాలని తెలిపారు. ప్రతి శాఖ వారిగా కార్యాచరణ చేసుకుని ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, గొర్రెల పంపిణీ, ఇండ్ల ప్లాట్ ల పంపిణీ, బిసి శాఖచే చెక్కుల పంపిణీ తదితర సంక్షేమ పథకాల పంపిణీ ఆయా శాఖల వారీగా సిద్ధం చేసుకోవాలన్నారు. జూన్ 2వ తారీఖున అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం తొమ్మిది గంటలకు ఐడిఓసి లో పతాకావిష్కరణ, ముఖ్య అతిథులుగా పాల్గొనే మంత్రి ద్వారా జండావిష్కరణ, సందేశం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 3న రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదికల వద్ద వేయి మంది రైతులతో రైతు సంక్షేమం గురించి వారికి వివరించాలన్నారు. ముందస్తు వరి నాట్లు, పంట మార్పిడి లపై అవగాహన కల్పించాలన్నారు. రైతు వేదికలను తోరణాలు అందమైన లైట్లు ముస్తాబు చేయాలన్నారు. 4 న శాంతి భద్రతలపై స్నేహపూర్వకంగా ప్రజలతో కలిసిమెలిసి ఉండే పోలీసువారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించాలన్నారు. 5న విద్యుత్ విజయాలపై ప్రజలకు వివరించాలన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సబ్ స్టేషన్లు తదితర వాటిపై విద్యుత్ అధికారులు వివరించాలన్నారు. 6న పారిశ్రామిక విప్లవం ఐటి కారిడార్ తదితర కార్యక్రమాలపై పరిశ్రమల శాఖ వివరించాలన్నారు. 7న అధికారులు ఇరిగేషన్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సాగునీటి వసతులు తదితర కార్యక్రమాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించాలన్నారు. 8న ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఊరూర చెరువుల పండుగలో భాగంగా జిల్లాలోని చెరువుల పరిధిలో ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని, బోనాలు బతుకమ్మ తో వెయ్యి మంది రైతులు, ప్రజలు పాల్గొనేలా చేసి వారికి భోజనాలు పెట్టాలన్నారు. 9న సంక్షేమ సంబరాలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎంతమంది లబ్ధి పొందారు, జిల్లాలోని పూర్తి వివరాల సేకరించి వారిచే మాట్లాడించాలన్నారు. బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో కులవృత్తుల వారి వివరాలు సేకరించాలన్నారు. 10న సుపరిపాలన దినం పాటించాలని, డిపిఓ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలు కొత్తగా ఏవేవి ఏర్పాట్లు అయ్యాయో వాటి పై కరపత్రాలు పంపిణీ చేసి జరిగిన అభివృద్ధి వివరించాలన్నారు. 11న కవి సమ్మేళనం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమం, 14న బస్తీ దవాఖాన ఏర్పాటు వల్ల లాభాల గురించి వివరించాలని ఉత్తమ అంగన్వాడీ ఏఎన్ఎం లకు డాక్టర్లకు నర్సులకు సన్మానం చేయాలన్నారు. 15న పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలలో చేపట్టిన కార్యక్రమాలను గ్రామపంచాయతీల దగ్గర డిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. 16న పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీలలో నిర్వహించిన అభివృద్ధి పనులపై వివరించాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం పచ్చదనం కార్యక్రమాలపై మాట్లాడాలన్నారు. 17న గిరిజన ఉత్సవం, 18న త్రాగునీటి సరఫరా, 19 తెలంగాణ హరిత ఉత్సవం గ్రీన్ సిటీ, 20న విద్యా దినం, 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినం, 22 న అమరవీరుల స్మరణ కార్యక్రమం చేపట్టాలన్నారు.



ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి బోస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి ఎంపిడివో లు, తహశీల్దార్లు, వ్యవసాయ, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ వేడుకల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 21 రోజులపాటు జరిగే వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, 21 రోజులు పోలీస్ శాఖ, సంబంధిత శాఖలతో ఒక టీమ్ గా పనిచేయాలన్నారు. సమూహం ఎక్కువగా వున్న వేడుకల్లో పోలీస్ శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు...అంబరాన్నంటాలి

- 21రోజుల పాటు పండుగలా చేద్దాం
- జరిగిన, జరుగుతున్న అభివృద్ధి ప్రజల్లోకి
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- ఉత్సవాలపై నియోజకవర్గస్థాయి సమావేశం

**నవతెలంగాణ-సత్తుపల్లి**



జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అంబరాన్నంటే విధంగా వినూత్నంగా ఉండాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గస్థాయి అధికారులను కోరారు. సోమవారం స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాలులో పైన తెలిపిన వారితో ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఉత్సవాలను ఆషామాషీగా జరపొద్దన్నారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపొచ్చేలా కార్యక్రమాలను రూపకల్పన చేసుకోవాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో జరిగిన అభివృద్ధిని ఆయా శాఖల ప్రధాన బాధ్యులు నివేదిక ద్వారా తెలియజేయాలన్నారు. తయారుచేసిన అభివృద్ధి నివేదికలను సంబంధిత ప్రజా ప్రతినిధులకు ఒకరోజు ముందుగా అందించాల్సి ఉంటుందన్నారు. గత 60 యేండ్ల కాలంలో జరగన్నంత అభివృద్ధి తెలంగాణ వచ్చాక కేసీఆర్ సారథ్యంలో ఈ 9 యేండ్ల కాలంలో జరిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధి పథకాలు ఏదీ చూసినా అది దేశానికే రోల్‌మోడల్‌గా ఉందన్నారు. చేసిన అభివృద్ధిని, జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మనం విఫలం కాకూడదన్నారు. అభివృద్ధి అనేది చెప్పడమంటే కాగితాల మీద కాదని, మనం చెప్పే ఏ అభివృద్ధి కార్యక్రమమైనా అది క్షేత్రస్థాయిలోకి వెళ్లి చూస్తే కనపడుతుందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరు రాజకీయ నాయకులు అదిచేస్తాం, ఇదిచేస్తామంటూ హామీలు ఇస్తున్నారని, వారి ప్రభుత్వాలు చాలాకాలం పాటు పాలన సాగించిన కాలంలో ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అప్పుడు వారెందుకు తీసుకురాలేదని సండ్ర ప్రశ్నించారు. మాయమాటలు చెప్పే అలాంటి నాయకులను ప్రజలు నిలదీయాలని, బీఆర్ఎస్ శ్రేణులు ఎండగట్టాలని సండ్ర పిలుపునిచ్చారు.

**జూన్ 2 నుంచి ఉత్సవాలు ప్రారంభం...**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2న మొదలై 22వ తేదీతో ముగుస్తాయి. ప్రారంభం నుంచి ముగింపు వరకు తలపెట్టిన ఉత్సవాల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను రూపొందించుకోవాలని ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులోనూ, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఫ్లెక్సీలను డిస్ప్లే చేయాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, ఆత్మ ఛైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, డీసీఎంఎస్ ఛైర్మెన్ రాయల శేషగిరిరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో తలారి సీతారామ్, ఏసీపీ బొజ్జ రామానుజం, విద్యుత్‌శాఖ డీఈ రాములు, తహసీల్దారు శ్రీనివాసరావు, కమిషనర్ కోడూరు సుజాత, సింగరేణి పీవో వెంకటాచారి, ఐదు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి, రుణమాఫీ హామీలను అమలు చేయాలి

- ప్రజాగర్జనకు తరలిరండి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో
- పార్టీ జాతీయ సమితి సభ్యులు హేమంతరావు

**నవతెలంగాణ-ఖమ్మం**



పాలకులు ఎవరైనా ఇచ్చిన హామీలను విస్మరించి పాలన సాగిస్తే ప్రజా పోరాటాలు తప్పవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు హెచ్చరించారు. సోమవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు రకరకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఖాతాలో డబ్బులు జమ సహా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టు కోలేదన్నారు. పాలనను విస్మరించి మత ప్రచారానికి ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. పార్లమెంటు భవన ప్రారంభోత్సవ సందర్భంగా నిమ్న వర్గాల పట్ల మోడీ వైఖరి.. బహిర్గతమైందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీ సర్కార్‌ను సాగనంపాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నిరుద్యోగ భృతి, రుణమాఫీ, పోడు భూములకు పట్టాలు మొదలైన వాటిపై స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ అందులో ఏ ఒక్కటి పూర్తి చేయలేదన్నారు. పోడు భూములకు హక్కు పత్రాల "విషయమై నాన్చివేత ధోరణి అవలంభిస్తుందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ నాలుగున కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా నుంచి 300 బస్సులు, 100 ఇతర వాహనాల్లో తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## కాల్వలో పల్టీ కొట్టిన ఆటో

- మహిళ మృతి
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**నవతెలంగాణ-వైరా**



వైరాలోని ఇందిరమ్మ కాలనీ వద్ద వైరా–మధిర ప్రధాన రహదారిపై అడ్డుగా వచ్చిన గేదెను తప్పించబోయిన ఆటో అదుపుతప్పి వైరా ప్రాజెక్ట్ కుడి కాల్వలో పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన పాపగంటి నాగేంద్రమ్మ(50) తీవ్రంగా గాయపడింది. ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి గాయాలు కాగా 108 ద్వారా ఖమ్మం తరలించారు. కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన పాపగంటి ఏసు పాదం, ఎల్లమ్మ దంపతుల కుమార్తె వివాహం జూన్ 5న జరగనుండగా షాపింగ్ చేసేందుకు ఏసుపాదం, ఎల్లమ్మ దంపతులు తమ బంధువులతో కలిసి వైరాకు ఆటోలో వస్తుండగా, వైరాలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో రిజర్వాయర్ కుడి కాల్వ వద్ద వీరు ప్రయాణిస్తున్న ఆటో గేదెను తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పిన ఆటో కుడి కాల్వలోకి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పాపగంటి మరియమ్మ, పాపగంటి ఏసు పాదం, గంధం సత్యానందం, పాపగంటి మరియమ్ములకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను వైరా బ్లూ కోల్ట్ పోలీసులు 108 వాహనంలో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పాపగంటి నాగేంద్రమ్మ(50) మృతి చెందింది. **వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.**

### రోడ్డు ప్రమాదంలో

### సీపీఎం వార్డు సభ్యురాలు నాగేంద్రమ్మ మృతి

**నవతెలంగాణ-కొణిజర్ల**

వైరా మండలం సోమవారం గ్రామం వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో మండల పరిధిలోని చిన్నమునగాల గ్రామానికి చెందిన సిపియం ఏడవ వార్డు సభ్యురాలు పాపగంటి నాగేంద్రమ్మ మృతి చెందారు. మరణవార్త తెలుసుకుని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, బొంతు రాంబాబు మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు గ్రామ శాఖ కార్యదర్శి చింత నింపు నరసింహారావు చెరుకుమల్లి మోహన్ రావు, పాపగంటి వెంకటేష్, కస్తాల శ్రీను కంపాసాటి శివ, పాపగంటి జనార్దన్, అక్కలు, బెంజి, గోపావరం సొసైటీ ఛైర్మన్ చెర్కుమల్లి రవి, గ్రామ సర్పంచ్ కంపల్లి స్వప్న, ఉప సర్పంచ్ దమ్మలపాటి వెంకటయ్య ఇలారపు మురళి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## బ్రహ్మలకుంట

## పోడు సాగుదారులందరికీ పట్టాలి ఇవ్వాలి

**సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**

**నవతెలంగాణ-పెనుబల్లి**

బ్రహ్మలకుంట పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బ్రహ్మలకుంటకు చెందిన 32 మంది గిరిజన కుటుంబాలు పోడు చేసుకుంటున్నారని, అటవీ హక్కులచట్టం ప్రకారం కమిటీ ఏర్పడి వారందరినీ అధికారులు అర్హులుగా గుర్తించారని తీరా 15 మందికి పోడు పట్టాలు ఎంపిక చేసినట్లు ప్రచారం జరగడంతో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమాదేవికి ఎంపీడీవో మహాలక్ష్మికి వినతి పత్రాలు అందజేశారు. జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ పోడు చేసుకున్న 32 మందికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిటీ ద్వారా అందరూ అర్హులని అధికారులు గుర్తించి కేవలం 15 మందికి అటవీ హక్కుల చట్టం పట్టాలి ఇస్తున్నారని ప్రచారం జరగడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామంలో విచారణ జరిపి అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు అందజేస్తామని తాసిల్దార్ పేర్కొన్నారు.

## రెజ్లర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

**నవతెలంగాణ-తల్లాడ**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి రెజ్లర్ల అరెస్టును ఖండించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పందా ఖమ్మం జిల్లా నాయకులు షేక్ లాల్ మియా, తల్లాడ మండల అధ్యక్షురాలు గొట్ల పుల్లమ్మ మాట్లాడుతూ భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని జంతర్ మంతర్ వద్ద 36 రోజుల నుండి దీక్ష చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ నాయకులు సిహెచ్ రాయలు, నూకపోవు మరియమ్మ, గొట్ల భారతి నారమ్మ ప్రజాపంథా నాయకులు షేక్ జానీ, రాజారత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలులో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**నవతెలంగాణ-తిరుమలాయపాలెం**


మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో వైద్య శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీపీ బోడ మంగీలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా కంటి వెలుగు రెండవ విడత శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి రామారావు, ఎంపీడిఓ జయరాం , జెడ్పీటీసీ బెల్లం. శ్రీనివాసరావు, ఎంపీటీసీ పులుగుజ్జు. వెంకటేశ్వర్లు, సర్పంచ్ నామ. ప్రసాద్, గ్రామ కార్యదర్శి, బాలాజీ ఏఎన్ఎం పప్పుల ధనమ్మ ఆశా వర్కర్లు పప్పుల ఎఫ్‌సీబా, గోగినపల్లి జ్యోతి, గ్రామస్తులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటియు నేతల అక్రమ అరెస్టులను ఖండించండి

**మండల కన్వీనర్ వసపొంగు వీరన్న**



**తిరుమలాయపాలెం :** ఐకేపీ వివోఏల సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ ప్రగతి భవన్ ముట్టడికి వెళుతున్న సందర్భంలో సిఐటియు నేతలు మండల కన్వీనర్ వసపొంగు వీరన్న, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎస్కే పాషలను తిరుమలాయపాలెం మండల పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వసపొంగు వీరన్న మాట్లాడుతూ ఐకెపిలో పనిచేస్తున్న వివోఏలు గత 25 రోజులుగా తమను రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని సమ్మె నిర్వహిస్తున్నారు. అయినా కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని సోమవారం రోజు ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది. వివోఏల న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ వెళ్లకుండా సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేయటాన్ని వారు తీవ్రంగా ఖండించారు.



www.praja.khammam@gmail.com

అనుదినం...జనస్వరం

నవతెలంగాణ

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 30, మే 2023




## అని రంగాలల్లో పినపాక అభివృద్ధి

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**నవతెలంగాణ-మణుగూరు**

పినపాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని విప్, ఎమ్మెల్యే రేగా కాంతరావు నాయకత్వంలో పినపాక నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్‌గా రూపాంతరం చెందుతుందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం రేగాతో కలిసి మణుగూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా మండలంలో గుట్ట మల్లారం గ్రామంలో సుమారు రూ.50 లక్షలతో నిర్మించనున్న ఆర్టీవో కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ సెంటర్ నుండి కోడిపుంజుల వాగు వరకు ఆర్‌అండ్‌బి రోడ్డుకి ఇరువైపులా సుమారు రూ.2 కోట్ల 60 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన అంబేద్కర్ సెంటర్ నుండి చినరావి గూడెం మీదగా నెల్లిపాక వరకు సుమారు రూ.2 కోట్లతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దిండిగాల రాజేందర్, కూరాకుల నాగభూషణం, జడ్పీటీసీ పోశం నరసింహారావు, పీఏసీఎస్ ఛైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) పోరాటాల ఫలితమే బీటీ రోడ్డు



**నవతెలంగాణ-బూర్గంపాడు**

బూర్గంపాడు మండలం లక్ష్మీపురం-టేకుల చెరువు గ్రామాల మధ్య బీటీ రోడ్డు సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగానే మంజూరైనట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల 87 లక్షలు మంజూరు చేసిన పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు ప్రత్యేక కృతజ్ఞతలను ఆయన తెలిపారు. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో సోమవారం శంకుస్థాపన చేపించినందుకు కాంతారావుకు అభినందనలు తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గతంలో ఆ రోడ్డు కోసం 2021లో పెద్ద ఎత్తున రాస్తారోకో 7 గంటలు చేశామని ఆయన అన్నారు. మండల అధికారులు, జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత కూడా ఆరోజు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈరోజు శంకు స్థాపన చేసినందుకు అభినందనలు తెలుపుతూ శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డును ఎన్నికలు రాకముందే పూర్తి చేయాలని ఆయన అన్నారు. మంచి పనులు చేసినప్పుడు ప్రజలు మర్చిపోరని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



## కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**నవతెలంగాణ-మణుగూరు**

కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటిబోయినా నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం మణుగూరు మండలం చిక్కుడు గుంట గ్రామంలో గల భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నందు కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ నాయకత్వంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, నియోజవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి హాజరై కార్మికుల డిమాండ్లు న్యాయబద్ధమైనవని అన్నారు. ప్లాంట్ నిర్మాణంలో భాగమైనటువంటి కార్మికుల పట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం యాజమాన్యం సరైన పద్ధతి కాదన్నా వెంటనే యాజమాన్యం చర్చలు జరిపి కార్మిక చట్టాలను వారి డిమాండ్లను అమలు చేసే విధంగా చర్యలు తీసుకొని ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, 8 గంటల పని విధానం అన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మీ సమస్యను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి కార్మికుల పోరాటానికి న్యాయం జరగటానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సత్యనారాయణ, షేక్ లతీఫ్, కన్నెబోయిన లాలు, మునగల కళ్యాణ్, సమ్మయ్య, కలబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాయిగూడెంలో పర్యటించిన ఎమ్మెల్యే

- ధ్వంసమైన గృహాలు, క్షతగాత్రుల పరామర్శ



**నవతెలంగాణ-అశ్వారావుపేట**

మండలంలో ఆదివారం సంభవించిన గాలివాన బీభత్సానికి మల్లాయిగూడెంలో ధ్వంసం అయిన ఇండ్లను, పొగాకు బ్యారెన్, క్షతగాత్రులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరిశీలించి, పరామర్శించారు. ఆయన వెంట ఉన్న తహశీల్ధార్ లూదర్ విల్సన్‌తో నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. బ్యారేన్ వద్ద గాయాలు అయిన ఇద్దరి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులు డబుల్ బెడ్ రూంలు కావాలని కోరడంతో ప్రభుత్వం వచ్చే నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు ఇస్తుందని, అర్హులందరికీ వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. మళ్లాయి గూడెం-అనంతారం వెళ్ళే మార్గం తారు రోడ్డు కావాలని కోరడంతో వెంటనే ఐటీడీఏ ఏఈ ప్రసాద్ ఫోన్ చేసి అంచనా వేసీ ఇవ్వాలని ఆదేశించారు. మంత్రి అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళి, ఐటీడీఏఈ పీఓతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. అలాగే మంచి నీరు త్వరగా అందించాలని, కరెంట్ కూడా త్వరగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్ నారం రాజశేఖర్, నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1 కోటి విలువైన గంజాయి స్వాధీనం

- అరటన్ను గంజాయిని సీజ్ చేసిన పోలీసులు



**నవతెలంగాణ-భద్రాచలం**

భద్రాచలంలో భారీగా గంజాయి పట్టుబడింది. రూ.1 కోటి విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....సోమవారం ఉదయం భద్రాచలం కూనవరం రోడ్ చెక్ పోస్ట్, సి.ఆర్.పి.ఎఫ్ క్యాంపు వద్ద శ్రీకాంత్ ఎస్సై, పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేస్తుండగా మల్కాన్ గిరి, ఒరిస్సా రాష్ట్రంనకు చెందిన ఇద్దరు వ్యక్తులు ట్రాక్టర్‌లో తరలిస్తున్న 485 కిలోల గంజాయినీ పట్టుకున్నట్లు తెలిపారు. ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దులలోగల మల్కాజ్ గిరి వద్ద నుంచి కరీంనగర్ కు భద్రాచలం మీదుగా అక్రమంగా తరలిస్తుండగా రఘునాథ్, రబింద్ర అను ఇద్దరినీ పట్టుకోవడం జరిగిందని ఎ.ఎస్.పి వెల్లడించారు. మరో ఆరుగురు కూడా ఈ అక్రమ గంజాయి తరలింపులో భాగస్వాములుగా ఉన్నట్లు వెల్లడించారు.

ఒక్కొక్క గంజాయి ప్యాకెట్ 5 కిలోల బరువు ఉంటుందని, మొత్తం 97 ప్యాకెట్‌లు ఉంటాయని పట్టుబడిన గంజాయి విలువ సుమారు కోటి రూపాయల వరకు ఉంటుందని ఏఎస్‌పి పేర్కొన్నారు. ఇట్టి గంజాయి తరలింపుకు ట్రాక్టర్ ట్రాలీకి సీక్రెట్ ఛాంబర్‌ను ఏర్పాటు చేసుకొని పలుమార్లు విజయవాడ, గుంటూరు, కరీంనగర్‌లలో వీరు అమ్మినట్లుగా ఏఎస్పి తెలిపారు. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## పీజీటీ ఇంగ్లీష్ అధ్యాపకుల పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**నవతెలంగాణ-ఇల్లందు**

పట్టణంలోని 24 ఏరియా పాత యూపిఎస్ భవనంలో కొనసాగుతున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ టీఎంఆర్‌ఎస్ బాలుర పాఠశాలలో పీజీటి ఇంగ్లీష్ అధ్యాపకుల పోస్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు ప్రిన్స్‌పాల్ కృష్ణ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎంఏ బీఈడీలో 50 శాతం మార్కులు ఉండాలని తెలిపారు. 18 నుండి 44 ఏండ్లు ఉండాలని తెలిపారు. 3 నుండి 5 సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. జూన్ ఒకటి సాయంత్రం 4 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 7331170863కు సంప్రదించాలని కోరారు.

## పంచాయతీ కార్యాలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా



**నవతెలంగాణ-భద్రాచలం రూరల్**

రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో భద్రాచలంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేసి, కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఎ.జె.రమేష్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల క్రితం 54 రోజులు నిరవధిక సమ్మె చేస్తే వేతనాలు 8,500 పెరిగాయని, ఈ ఐదు సంవత్సరాల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు 300 శాతం పెరిగాయని, అయినప్పటికీ వేతనాలు నేటికీ పెంచలేదని అన్నారు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయి కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, గ్రామ పంచాయతీ యూనియన్ సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు గోపాల కృష్ణ, రాయల రాములు, శ్రీను, రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాముని కొలువులో రాబందులు...!



## మితిమీరిన అవినీతి ఉద్యోగుల ఆగడాలు

### రాముని సొమ్ముతో జలసాలు

- దేవస్థానంలో వెలుగు చూస్తున్న అక్రమాలు
- తీవ్ర ఆవేదనలో రామభక్తులు

**నవతెలంగాణ-భద్రాచలం**

భద్రాచలం మహా పుణ్యక్షేత్రం. శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని భక్తులు తమ ఇలవేల్పుగా కొలుస్తారు. దేశ నలమూలల నుంచి నిత్యం భక్తులు భద్రాచలంకు తరలివస్తారు. భద్రాద్రి రామునికి భక్తులు భారీగానే కానుకలు సమర్పిస్తారు. ఈ కానుకలతోనే ఆలయ ఆలనా పాలన నిర్వహిస్తారు. అయితే భద్రాచల రామాలయంలో రాముని సొమ్మని కొందరు ఉద్యోగులు రాబంధులా తన్నుకు పోతున్నారు. జలసాలకు అలవాటు పడ్డ ఈ అవినీతి జలగలు ఏళ్ల తరబడి దేవస్థానంలో పాతుకుపోయి తమ అరాచకాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వీరు ఆడిందే ఆట పాడిందే పాటగా దేవస్థానంలో కార్యకలాపాలు కొన సాగుతున్నాయి. అయితే ఇటీవల కాలంలో నూతన ఈవో రంగ ప్రవేశంతో వీరి అక్రమాల పుట్ట పగిలి రోజుకో అవినీతి బాగోతం బట్టబయలు అవుతోంది. జరుగుతున్న పరిణామాలతో రామభక్తులు తీవ్ర కలవరానికి లోనవుతున్నారు.

**రాముని కొలువులో రాబందులు :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కొందరు ఉద్యోగులు చేతివాటానికి పాల్పడుతున్నారు. గతంలో ఇటువంటి సంఘటనలు అనేకం జరగగా, తాజాగా కొన్ని అక్రమాలు మళ్లీ వెలుగు చూడటంతో అవినీతి చిట్టా బహిర్గతమవుతోంది. దేవస్థానం స్టోర్ విభాగంలో కొందరు ఉద్యోగులు చేతివాటానికి పాల్పడిన విషయం బహిర్గతమైనట్లు వినికిడి. తనిఖీ కమిటీ దృష్టికి పలు విషయాలు వచ్చినట్లు తెలిసింది. 2021 ఏప్రిల్, 2023 ఏప్రిల్ వరకు లెక్కలను పరిశీలించగా ఓ జూనియర్ అసిస్టెంట్ వద్ద రూ.3 లక్షల 22 వేలు, మరో జూనియర్ అసిస్టెంట్ దగ్గర రూ.2లక్షల 50 వేలకు లెక్కలు తేల లేదని తెలిసింది. ఈ నిధులు స్వాహాకు గురైనట్లు గుర్తించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి దేవస్థానం అధికారులు వీరికి మెమో జారీ చేశారు. ఈ నిధుల పైన వివరణ కోరినట్లు తెలిసింది. ఈ తనికిలు ప్రాథమిక విచారణ మాత్రమే జరిగినట్లు సమాచారం. ఇంకా అన్నదానం, పడతారం, ప్రచార శాఖ తదితర రిజిస్టర్లు తనిఖీలు చేపట్టాల్సి ఉంది. వీటిల్లో కూడా భారీగానే అక్రమాలు చోటు చేసుకున్నాయని ప్రచారంలో ఉంది. స్టోర్స్ విభాగంలో రిజిస్టర్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నట్లు తెలిసింది. అసలు పలు రిజిస్టర్ల ఆచూకీ లేదన్నట్లు ప్రచారంలో ఉంది. వీఐపీలకు సంబంధించి శాలువా లెక్కలు గోలు మాల్‌గా ఉన్నట్లు సమాచారం. తనిఖీ కమిటీ ఇంకా చాలా రిజిస్టర్లు పరిశీలించాల్సింది ఉందని, ఈ తనికిలో మరిన్ని అవకతవకలు బయల్పడే అవకాశం ఉందని సమాచారం. ఇదిలా ఉండగా దేవస్థానానికి సంబంధించిన నాదస్వరం విద్వాంసులు ఒకరు పలువురికి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లంచ అవతారం ఎత్తి ఇటీవల అధికారుల సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఇది దేవస్థానానికి చెడ్డ పేరు తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఘటన తీవ్ర చర్చకు దారి తీసింది. కమిషనర్ స్థాయి వరకు ఇబ్బందులు తెచ్చిపెట్టింది.

**రామాలయ భద్రత ప్రశ్నార్థకం...!**



ఆలయ ఈవోకు గాని, సదర్ కాంట్రాక్టర్‌కు గాని తెలియకుండా ఇద్దరు వ్యక్తులు రామాలయం సెక్యూరిటీ విభాగంలో పనిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూడటం ఆలయ భద్రత ప్రశ్నార్థకంగా నిలిచింది. ఈ విషయం ఆలయ రక్షణ, శాంతి భద్రతల పర్యవేక్షణ ఎంత పటిష్టంగా ఉందో తేటతెల్లమైంది. సాక్షాత్తు రాష్ట్ర గవర్నర్ పర్యటన ముందే ఈ ఘటన వెలుగు చూడటం గమనార్హం. భద్రత వ్యవస్థ లోపం బట్టబయలు అయింది. ఈ విషయం ఎస్పీఎఫ్ అధికారులు గుర్తించకపోవడం శోచనీయం. మూడు నెలల పాటు అనధికార వ్యక్తులు సెక్యూరిటీ విభాగంలో...ఎలా విధులు నిర్వహించారు...? వీరికి అసలు ఆ ఉద్యోగ అవకాశం ఎవరిచ్చారు...? అన్నది మిస్టరీగా మారింది. ఈ వ్యవహారంపై రామాలయం ఈవో స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై పట్టణ సీఐ విచారణ నిర్వహించారు. ఆ తదుపరి దీనిపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. ఈ ఇద్దరి అనధికార వ్యక్తుల నియామకంలో కూడా దేవస్థానం కార్యాలయం కీలక విభాగాల్లో పనిచేసే ఇద్దరు ఉద్యోగుల పాత్ర ఉందని దేవస్థానం ఉద్యోగుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీసుల విచారణలో ఏమి తేలిందో పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

**అవినీతి ఉద్యోగులపై చర్యలేవి...?!**

దేవస్థానంలో దీర్ఘకాలికంగా విధుల్లో పాతుకుపోయిన కొందరు ఉద్యోగుల అవినీతి, అక్రమాలతో రాముని సొమ్ము పక్క దారి పడుతోందని, ఆలయ ప్రతిష్టతకు భంగం వాటిల్లుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ ఆదాయ వ్యయాల్లో సైతం ప్రతిసారి ఆడిట్ అభ్యంతరాలు వ్యక్తమవుతున్నప్పటికీ గత ఈఓలు విచారణ నిర్వహించి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. నూతన ఈవో రమాదేవి ఆలయ బాధ్యతలు తీసుకున్నాక కీలక విభాగాల ప్రక్షాళన జరుగుతుండటంతో అవినీతి ఉద్యోగుల అక్రమాలు రోజురోజుకు వెలుగు చూస్తున్నాయి. దేవస్థానంలో జరుగుతున్న వివిధ ఆర్థిక అవినీతి బాగోతం రామ భక్తులను తీవ్ర కలవరానికి లోను చేస్తోంది. మరి రాష్ట్ర స్థాయిలో దేవస్థానం అధికారులు ఈ ఉద్యోగులు ఆగడాలకు ఎందుకు చెక్ పెట్టడం లేదో...? వారికే తెలియాలి.

## వీఓఏల అక్రమ అరెస్టులు

- ఖండించిన సీపీఐ(ఎం), సీఐటీయూ



**నవతెలంగాణ-ఇల్లందు**

గత 43 రోజులుగా వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకేపి, వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరవదిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వుంటున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. దీనికి వెళుతున్న వీఓఏలను ఎక్కడికక్కడ పోలీసులు నిర్బంధించారు. అందులో భాగంగా ఇల్లందులో వీఓఏ నాయకురాళ్ళు చొప్పరి ప్రమీల, పూనెం వెంకట లక్ష్మీ, సీఐటీయూ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణలను అరెస్టు చేశారు. జిల్లా వ్యాప్తంగా కొత్తగూడెం, మణుగూరు, పినపాక, అశ్వరావు పేట తదితర ప్రాంతాలలో హైదరబాద్ వెళ్ల కుండా అనేక మంది వీఓఏలను ప్రభుత్వ ప్రోద్బలంతో పోలీసులు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి తీవ్రంగా ఖండించారు. ఇంత నిర్బందం విధించిన వీఓఏలు మొక్కవోని దీక్షతో తెగించి హైదరాబాద్ ఇందిరా పార్కు వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు.

## అమరజీవి గుడ్ల శివరావు స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా



**నవతెలంగాణ-దుమ్ముగూడెం**

నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం తుది శ్వాస వరకు పోరాడిన అమరజీవి గుడ్ల శివరావు స్ఫూర్తితో నేటి యువత భవిష్యత్ ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. లక్ష్మీనగరం స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న యలమంచి సీతారామయ్య, గుడ్ల శివరావుల స్థూపం వద్ద అమరజీవి గుడ్ల శివరావు 11వ వర్థంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను మాజీ డిసిసిబి ఛైర్మన్ యలమంచి రవికుమార్ ఎగురవేయగా శివరావు, సీతారామయ్యల చిత్రపటాలకు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వర్దంతి సభలో మచ్చా మాట్లాడుతూ... శివరావు నిత్యం బడుగు, బలహీనవర్గాల ప్రజలు పడుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేసేవాడన్నారు. 2012 మే 29వ తేదీన మండలంలోని ఓ మారుమూల గిరిజన గ్రామంలో భూ సమస్య పరిష్కారం కోసం వెళ్లి వడదెబ్బ తగిలి మృతి చెందాడన్నారు. అమరజీవి యలమంచి సీతారామయ్య అడుగుజాడల్లో నమ్ముకున్న సిద్దాంతం కోసం కడ వరకు కమ్యూనిస్టుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తుది శ్వాస విడిచిన శివరావు నేటి యువతకు ఆదర్శం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలను విపరీతంగా పెంచడం వలన పేదల నడ్డి విరుగుతుందని పెంచిన డీజిల్, గ్యాస్, పెట్రోలు ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీలుగా ఉన్న పేదల ందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరి చేయాలని, ఇంటి స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు. సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, నాయకులు యలమంచి శ్రీనివాస రావు(శ్రీనుబాబు), మర్మం సమ్మక్క, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, మహమద్ బేగ్, గుడ్ల సాయిరెడ్డి, అంజిరెడ్డి, గుడ్ల తాతారావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లించాలి

- పీఓకు సీఐటీయూ వినతి



**నవతెలంగాణ-భద్రాచలం**

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు రావలసిన 21 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా మూడున్నర నెలల డైలీ వేజ్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం పిఓకు వినతి పత్రం అందజేశారు. 21 నెలలుగా కార్మికులు వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏడు నెలల వేతనాలకు సంబంధించి బడ్జెట్ వచ్చి రెండు నెలలు గడిచినా వేతనాలు చెల్లింపులో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని పీఓకి వివరించారు. స్పందించిన ఐటీడీఏ పీవో సంబంధిత సెక్షన్ అధికారులను పిలిచి తక్షణం వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డైలీ వేజ్ వర్కర్లుగా పని చేస్తూ మరణించిన కార్మికుల వారసులకు డైలీ వేజ్ వర్కర్‌గా గాని లేదంటే ఐటిడిఏ పర్యవేక్షణలో నడుస్తున్న గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల్లో వర్కర్లుగా నియమించాలని సిఐటియు కోరింది. 1993కి ముందు నుంచి డైలీ వేజ్ వర్కర్లుగా పనిచేస్తున్న 23 మంది కార్మికుల సమగ్రమైన వివరాలను కమిషనర్ కార్యాలయానికి పంపించి వారి ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పిఓను సిఐటియు కోరింది. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈసారైనా కార్మికులందరికీ యూనిఫాంలో అందజేయాలని పిఓను కోరారు. సమస్యల పరిష్కారం కోసం కమిషనర్‌కు లేక పెడతామని కమిషనర్ ఆదేశాల అనుసారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పిఓ హామీ ఇచ్చినట్లు సిఐటియు నేతలు తెలిపారు. సమస్యల పరిష్కారం చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని ఐటీడీఏ కార్యాలయం ముందు నిరవధిక ధర్నా చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, యూనియన్ జిల్లా నాయకులు రామ, జలంధర్, సీఐటీయూ పట్టణ నాయకులు ఉన్నారు.



## బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- భూమి పూజ చేసిన మంత్రి పువ్వాడ, రేగా

**నవతెలంగాణ-బూర్గంపాడు**

బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం నుండి టేకుల చెరువు వరకు సుమారు రూ.3 కోట్ల 87 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావులు శంకుస్థా పన చేశారు. సోమవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించటమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషణం, భద్రాచలం ఐటిడిఏ పిఓ గౌతమ్ పొట్రు, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, సొసైటీ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపిరెడ్డి రమణారెడ్డి, జక్కం సుబ్రహ్మణ్యం, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, యువజన విభాగం మండల అధ్యక్షులు గోనెల నాని, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరుపల్లి వంశీకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సాబీర్ పాషా, పాల్గొన్నారు.

## ధ్వంసమైన గృహాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) నాయకులు పుల్లయ్య



**నవతెలంగాణ-అశ్వారావుపేట**

మండలంలోని మల్లాయిగూడెంలో ఆదివారం సంభవించిన భారీ గాలులకు నష్టపోయిన గృహవాసులకు, బ్యారెన్ రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేసారు. మల్లాయిగూడెం గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించి ధ్వంసం అయిన గృహాలను, బ్యారెన్‌ను పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్మత్స శ్రీనివాస రాజుకు చెందిన బ్యారెన్‌తో పాటు గెలలు దిగుబడి ఇచ్చే ఆయిల్ ఫాం వృక్షాలు సైతం గాలులకు నేలకొరిగాయి అని ఆవేదన వ్యక్తం చేసారు. సారిన నాగేశ్వరరావు, పాగి సీతారాములు, గురివింద ముత్యాలు, మొడియం ధర్మయ్యకు చెందిన గృహాలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. ఈ గాలులకు లేచి పడిన ఇంటి రేకులతో ఇరువురు గాయాలు పాలయ్యారని అన్నారు. ధ్వంసం అయిన గృహవాసులకు డబుల్ బెడ్ రూంలు నిర్మించాలని, బ్యారెన్ ధ్వంసం అయిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఆయన వెంట మండల కార్యదర్శి చిరంజీవి, స్థానిక కార్యకర్తలు ఉన్నారు.

## కారుణ్య నియామకాల కోసం ముఖాముఖీ

**ఇల్లందు** ఏరియా జీఎం ఎం.షాలెం రాజు ఆదేశాల మేరకు మరణించిన ఉద్యోగి వారసుడికి పర్సనల్ విభాగం నందు సోమవారం ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భముగా డీజీఎం(పర్సనల్) జి.వి.మోహన్ రావు మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబసభ్యుల, సాక్షుల సమక్షంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించామని, వారు ఉద్యోగం తీసుకోడానికి అంగీకరించారని వారి అన్నివివరాలు నమోదు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం (పర్సనల్) జి.శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారి కే.సాయి స్వరూప్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమరాజుల మనోహర్ మృతి

- రేపు రేగళ్లలో అంతక్రియలకు ఏర్పాట్లు
- భారీగా తరలి రానున్న అభిమానులు...ప్రజలు



**నవతెలంగాణ-కొత్తగూడెం**

రేగళ్ల దొరగారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇండియన్ గ్యాస్ అధినేత సోమరాజుల మనోహర్ బాబు (56) శనివారం అర్ధ రాత్రి హైద్రాబాద్‌లోని ప్రయివేటు అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రేగళ్ల దొరగారుగా పిలువబడే మనోహర్‌బాబు కొత్తగూడెంలో సుదీర్ఘ కాలంగా ఆయన కాంగ్రెస్ నాయకులుగా పనిచేశారు. 2006-11లో కొత్తగూడెం మండల ప్రజాపరిషత్ ఉపాధ్యాక్షులుగా, 2012లో మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, 2016 తెరాస లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులుగా, కొత్తగూడెం సొసైటీ మాజీ డైరెక్టర్‌గా నిరుపమానమైన సేవలందించారు. గత రెండు దశాబ్దాల క్రితం కొత్తగూడెంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి ప్రజానికానికి ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారు. ఆయన గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. కిడ్నీల సమస్య తలెత్తడంలో మెరుగైన వైద్యం కోసం లక్ష్మీదేవిపల్లి మండలంలోని, రేగళ్ల గ్రామంలోని తన సొంత ఇంటి నుండి హైద్రాబాద్‌కు మకాం మార్చారు.అక్కడే చికిత్స పొందుతున్నారు. మాజీ ప్రధాని పివి.నర్సింహారావు అల్లుడికి స్వయాన సోదరుడైన మనోహర్‌బాబు వ్యక్తిత్వం, సేవదృక్పదం మరువలేనిది. కుటుంబ సభ్యులు విదేశాల నుండి వచ్చిన తరువాత స్వగ్రామం రేగళ్లలో ఈ నెల 31వ తేదీన అంతక్రియలు నిర్వహించనున్నట్లు మిత్రులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

## గిరిజన దర్బార్‌కు విశేష స్పందన

**నవతెలంగాణ-భద్రాచలం**

రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతతో నిర్వహించి కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని పీఓ గౌతమ్ పోట్రూ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు అందించి వారు జీవనోపాధి పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో సబ్సిడీ ద్వారా లభించే ట్రైకర్ రుణాలకు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, రైతుబంధు రుణాలకు, గిరిజన గ్రామాలకు రోడ్లు, కరెంట్ సౌకర్యం ఇప్పించుటకు, కిరాణా, ఫ్యాన్సీ స్టోర్‌లకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటార్లకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయంకు, మత్స్య సొసైటీలు ఏర్పాటుకు ,భూ సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్థిక సహాయం అందించుటకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించు కోవడానికి శిక్షణలు ఇప్పించుటకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో భీమ్, డీఎంజిసిసి విజయ్ కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, ఏపీవో పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఏసీఎంఓ రమణయ్య, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ శాఖలకు చెందిన సిబ్బంది నాగభూషణం, ప్రమీల బాయ్, దుర్గయ్య, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సత్కారం



**నవతెలంగాణ-ఇల్లందు**

స్థానిక రాందేవ్ బాబా మందిరంలో మాతృశ్రీ సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభ కనపరిచిన 32మంది విద్యార్థినీ, విద్యార్థులకు సత్కారం చేశారు. మండలంలో టెన్త్, ఇంటర్, ఒకేషనల్ కోర్స్‌లో అత్యంత ప్రతిభ కనపరిచిన 32 విద్యార్థులకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే హరిప్రియ, మునిసిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు మొమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. వ్యామసాని వెంకటేశ్వర్లు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారి కుమారుడు వ్యామసాని జనార్దన్ రావు ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్‌తో పాటు రూ.1000 నగదును బహుమతిగా అంద చేసారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ సేవ సంస్థ అధ్యక్షులు గౌరిశెట్టి పురుషోత్తమ్, సెక్రటరీ తాటిపల్లి సుబ్బారావు, ట్రెజరర్ ఖండ్ రమేష్ సభ్యులు వ్యామసాని జనార్దన్ రావు, అర్వపల్లి రాధాకృష్ణ ఎలుగూరి మధుబాబు, చందా చక్రధర్, వ్యామసాని రవి, వ్యామసాని శ్రీకాంత్, కండే శ్రీనివాస్, గందే సురేష్, నాగమల్ల జయశంకర్, రామిడి శంకర్, బోనగిరి రమేష్, అరవపల్లి గణేష్, నూక అనంద రావు, తాటిపల్లి లక్ష్మణరావు, సుగ్గుల మహేష్, సైఫా శ్రీనివాస్,సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్, కామవరపు రమేష్, మేడా రాకేష్, కె.రసూల్, ఆకుల సతీష్, చారుగుళ్ల మధు కుమార్, మైలవరపు బసవయ్య ఈ సభ్యులందరూ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## సింగరేణి కార్మికులకు జూలై నెల నుండి కొత్త జీతం



**నవతెలంగాణ-కొత్తగూడెం**

దేశంలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో బొగ్గు గనుల్లో కార్మిక సంఘాల ఐక్యత వల్లే మెరుగైన వేతన ఒప్పందం సాధించటం జరిగిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మంద నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 5 సంవత్సరాల కాలపరిమితికి 19 శాతం అగ్రిమెంటు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలలో ఎక్కడా జరగని విధంగా అగ్రిమెంట్ జరగటంతో పాటు అన్ని అలవెన్సులు, ఇతర సదుపాయాలు 25 శాతం పెంచుకోవడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు ఫ్రీజింగ్ చేయడం వల్ల అండర్ గ్రౌండ్స్ 9శాతం నుంచి 11.25 శాతం స్పెషల్ అలవెన్స్ 4 శాతం నుండి 5 శాతం హెచ్‌ఆర్‌ఏ 2 శాతం నుంచి 2.5 శాతం పెరుగుదల వల్ల కార్మికులకు లాభం చేకూరిందని ఆయన తెలియజేశారు. డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ మరియు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, స్టడీ లీవ్ ఇతర సౌకర్యాలు సాధించడం జరిగిందని ఆయన అన్నారు. ఎల్టీసీలు రూ.8000ల నుంచి రూ.10,000లకు, ఎల్ఎల్‌టీసి రూ.12,000ల నుంచి రూ.15000 వరకు అలాగే ఇతర సదుపాయాలు కూడా 25 శాతం పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు. దీనితో పాటు జూలై నెల కొత్త జీవితం ఆగస్టు మూడో తారీఖున 11వ వేతన జీతం కార్మికులు తీసుకోబోతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఏరియర్స్ విషయంలో ఆ కంపెనీల ఆర్థిక పరిస్థితి ఆధారంగా యూనియన్లతో సంప్రదించి ఏరియర్స్ చెల్లింపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై అన్ని యూనియన్లు ఒత్తిడి తీసుకువచ్చి ఒకేదఫా చెల్లించేందుకు కార్మిక సంఘాల ఐక్యత అవసరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, కూరపాటి సమ్మయ్య, మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ అథ్లెటిక్స్‌లో అభినవ్ నాయక్‌కు సిల్వర్ మెడల్



**కొత్తగూడెం :** రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిసున్న సీఎం కప్ రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన అభినవ నాయక్ లాంగ్ జంపులో 6.24 మీటర్లు జంప్ చేసి సిల్వర్ మెడల్ గెలుపొందారని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ సందర్భముగా అభినవ్ కోచ్ పి.నాగేందర్‌ను, స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ టి.స్టెల్లా, బట్టు ప్రేమ్ కుమార్, ఫీజికల్ డైరెక్టర్స్‌ను అభినందించారు.

## నూతన ఎస్ఐగా రాజారామ్ బాధ్యతల స్వీకరణ



**కరకగూడెం :** కరకగూడెం పోలీసు స్టేషన్ ఎస్సైగా రాజారామ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ జీవన్ రాజ్‌ను జిల్లా ఎస్పీ కార్యాలయనికి బదిలి చేశారు.

## వెల్‌నెస్ సెంటర్లను పరీశీలించిన జాతీయ వైద్య బృందం



**నవతెలంగాణ-దుమ్ముగూడెం**

మండలంలోని పర్ణశాల ప్రాదమిక ఆరోగ్య కేంద్రంతో పాటు చిన్ననల్లబల్లి గ్రామంలో గల వెల్‌నెస్ సెంటర్లను జాతీయ వైద్య బృందం సోమవారం పరీశీలించారు. ముందుగా పర్ణశాల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలతో పాటు రోగులతో మాట్లాడారు. ఈ సందర్బంగా వైద్యశాలలో సరిపడా బెడ్స్ లేవని రోగులు బృందం దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం వారు వైద్యశాలలోని డెలివరీ గది, ఫార్మసీ గదులను పరీశీలించి రికార్డులను పరీశీలించారు. అనంతరం చిన్ననల్లబల్లి గ్రామంలో గల వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వెల్ నెస్ సెంటర్లో అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బృందంలో బాలసుబ్రహ్మణ్యం, అనంత, పద్మనాభభట్, సాహిద్ అలీవార్సి, డిఎమ్‌హెచ్ఓ శిరీష, ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ నాయక్, వైద్యాధికారులు చైతన్య, రేణుకారెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రగతి ప్రతిబింబించేలా

# 'దశాబ్ది' సంబురాలు నిర్వహించాలి

- అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి పువ్వాడ పిలుపు
- తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని పల్లెపల్లెన ఆవిష్కరింపజేయాలి



**నవతెలంగాణ-పాల్వంచ**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సీఎం కేసీఆర్ ఆదేశానుసారం అట్టహాసంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ పల్లెపల్లెన తెలంగాణ ప్రగతిని ఆవిష్కరింపజేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో పనిచేస్తూ దశాబ్ది ఉత్సవాల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని వారిని కార్యోన్ముఖులు చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో దశాబ్ది ఉత్సవ ఏర్పాట్లపై అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమావేశమై వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, అన్ని వర్గాల వారి కృషితో గడిచిన తొమ్మిదేళ్లలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను పునఃశ్చరణ చేసుకుంటూ ప్రజలకు వీటి గురించి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను చేపడుతోందని అన్నారు. తొమ్మిదేళ్లలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, వివిధ వర్గాల ప్రజలకు చేకూరిన మేలు గురించి శాఖల వారీగా కరపత్రాలు, ఫ్లెక్సీలు, బుక్ లెట్ల ద్వారా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమం ఉంటుందని, 3న అన్ని రైతు వేదికల్లో రైతు దినోత్సవం జరుపాలని, 4న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా దివస్, 5న విద్యుత్ విజయోత్సవం, 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాలను నిర్వహించాలని వివరించారు. 9న తెలంగాణ సంక్షేమ సంబరాలను, 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవాన్ని, 11న సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమ దినోత్సవం, 14న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం, 15న పల్లె ప్రగతి దినోత్సవం, 16న పట్టణ ప్రగతి దినోత్సవం, 17న తెలంగాణ గిరిజనోత్సవం, 18న తెలంగాణ మంచినీళ్ల పండుగ, 19న తెలంగాణ హరితోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.

20న తెలంగాణ విద్యా దినోత్సవంలో భాగంగా అన్ని కళాశాలలు, పాఠశాలల్లో జెండాను ఎగురవేయాలని, విద్యాలయాలను అందంగా ముస్తాబు చేయాలని, విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయాలని, వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించాలని, మన ఊరు -మన బడి పనులు పూర్తయిన చోట పాఠశాలలను ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవాలు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఆలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలను అలంకరింపజేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగేలా చూడాలన్నారు. 22న అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో సాగు రంగం ఐదింతలు అభివద్ధి చెందిందని అన్నారు. 2014 వరకు కేవలం 16 లక్షల ఎకరాల్లో మాత్రమే రాష్ట్ర వ్యాప్తంగా వరి పంట సాగయ్యేదని, ప్రస్తుతం పంటల పెట్టుబడి, ఉచిత విద్యుత్, సాగు నీటి వసతి కల్పించడంతో 56 లక్షల ఎకరాల్లో వరి పంట పండిస్తున్నారని వివరించారు. వరి సాగులో పంజాబ్‌ను సైతం అధిగమిస్తూ, దేశం మొత్తంలో యాభై శాతం ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రమే సాగు చేసే స్థాయికి ఎదిగిందన్నారు. వ్యవసాయం అనే కాకుండా ఏ రంగాన్ని చూసినా కనీసం మూడింతల అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. అనంతరం కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంతం తరపున విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వేంకటేశ్వర రావు, హరిప్రియ నాయక్, డీసీసీబీ ఛైర్మన్ కురాకుల, ఐటీడీఏ పీవో గౌతమ్ పొట్రు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతా మాలక్ష్మీ, లైబ్రరీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## బీటీపీఎస్‌లో కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె

- సంఘీభావం తెలిపిన రాజకీయ పార్టీలు



**నవతెలంగాణ-మణుగూరు**

భద్రాద్రి పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరించాలని సోమవారం నిరవధిక సమ్మెకు నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు సీపీఐ(ఎం), సీపీఐ, బీజేపీ, వివిధ ప్రజాసంఘాల నాయకులు, స్వచ్చంద సేవా సంస్థలు మద్దతు తెలిపాయి. సీపీఐ(ఎం), సీఐటీయూ కాంట్రాక్ట్ కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు ప్లాంట్ నిర్మాణంలో భాగస్వాములైన కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. భూములను పోగొట్టుకొని బీటీపీఎస్ నిర్మాణానికి సహకరించిన వారిపట్ల యాజమాన్యం చిన్నచూపు చూడడం ఏమిటని ప్రశ్నించారు. పని భద్రత (కొనసాగించుట) కల్పించాలి డిమాండ్ చేశారు. 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ అమలయ్యే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, పే స్లిప్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాయినింగ్ ఆఫర్ లేటర్స్ కూడా ఇవ్వాలన్నారు. ఈపీఎఫ్ బుక్స్ ఇప్పించాలని, జెన్కోని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు బ్యాంకు నందు జీతాలు జమ చేయాలన్నారు. ప్రతి సంవత్సరము యూనిఫామ్, షూస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెన్కో కాంటాక్ట్ కార్మికులుగా గుర్తించాలన్నారు. సమస్యలు పరిష్కారానికి క్రియాశీలక ఉద్యమాలు నిర్వహిస్తామని కార్మికుల అండగా ఉండమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు, సిఐటియు మండల కన్వీనర్ ఉపతల నరసింహారావు, కార్మికులు పాల్గొన్నారు.

## జూన్ 14 నుంచి 16 వరకు రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు



**నవతెలంగాణ-అశ్వారావుపేట**

అఖిల భారత కిసాన్ సభ అనుబంధ సంఘం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నేతృత్వంలో జూన్ 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు అశ్వారావుపేటలో వ్యవసాయ రంగంలోతుపాతులు-ప్రభుత్వ విధానాలు రైతులకు రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ తరగతులు విజయవంతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య సంఘం శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్‌లో సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశంలో వ్యవసాయరంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ సంస్థలకు అప్ప జెప్పే చర్యలకు పూనుకుంది అని ఎద్దేవా చేసారు. దీనికోసం వ్యవసాయ సంస్కరణల పేరుతో మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి ఈ చట్టాల వలన భారత రైతాంగం వ్యవసాయం నుండి వేరు చేయబడే పరిస్థితి వచ్చింది వాపోయారు. ఈ దివాలా కోరు విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) నేతృత్వంలో 506 సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు వీరోచితంగా పోరాటాన్ని కొనసాగించిందని, ఈ పోరాటంలో 730 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేసారు. బీజేపీ మంత్రులు, ఎంపీలు నోటికి వచ్చినట్టు మాట్లాడి పోరాటాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారని గుర్తు చేసారు. కానీ రైతాంగం ఐక్యంగా జరిపిన ఈ పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దాని నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెడలు వంచి భారత రైతాంగానికి క్షమాపణ కోరాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హమీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని అన్నారు. రైతు రుణమాఫీ పేరుతో అనేక సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వస్తుంది అని, ప్రస్తుతం లక్ష రూపాయలు వరకు రుణాలు రద్దు అని ప్రకటించినప్పటికీ 50,000లోపు రుణాలు కూడా రద్దు కాలేదన్నారు. పోడు సాగుదారులకి పట్టా హక్కు ఇస్తామని చెప్పి గత ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ప్రభుత్వం నేటికీ అమలు చేయడం లేదని, పైగా ఫారెస్ట్, పోలీస్ అధికారాన్ని ఉపయోగించి పోడు సాగుదారుల పై విపరీతమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు అని తెలిపారు. అకాల వర్షాలకి, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.10వేలు ఇస్తామని ప్రకటించి రెండు నెలలు అవుతున్న నేటికీ నష్టపరిహారాన్ని అందించనటువంటి స్థితి ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధానంగా ధాన్యం, పత్తి, పామాయిల్, జమాయిలు, మిర్చి వంటి పంటలు ఎక్కువ సంఖ్యలో పండిస్తున్నారు, జిల్లా భౌగోళిక పరిస్థితులను బట్టి రైతాంగాన్ని ఎప్పటికప్పుడు అవగాహన చేసి పంటల దిగుబడికి సహకరించాల్సిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

ఈ శిక్షణా తరగతులకు ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి విజ్జు క్రిష్ణన్‌తో పాటు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సాగర్, పోతినేని సుదర్శన్ రావు, రైతులు సమస్యలు సుదీర్ఘ పోరాటాలు నిర్వహిస్తున్న జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహా రెడ్డి, సారంపల్లి మల్లారెడ్డిలు హాజరు అవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సంతపురి చెన్నారావు, తగరం జగన్నాధంలు పాల్గొన్నారు.



## దమ్మున్న నాయకుడు కేసీఆర్

- దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెంగాణ
- జెడ్పీ ఛైర్మెన్ కోరం రాజీనామా చేయాలి
- త్వరలో ఇల్లందు బస్ డిపో ప్రారంభం
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి అజయ్

**నవతెలంగాణ-ఇల్లందు**

అన్ని రంగాలలో తెలంగాణను అభివృద్ధి చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ అన్నారు. స్థానిక జేకే సింగరేణి ఆట స్థలంలో సోమవారం రాత్రి జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాళేశ్వరం మూడు సంవత్సరాలలో పూర్తి చేసిన ఘనత సాధించారని అన్నారు. పాడి పంటలతో రాష్ట్రం కళకళళాడుతోందన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెంగాణ చేసిందన్నారు. ఇల్లందు మున్సిపాలిటీకి గత 4 సంవత్సరాలలో ఎంతగానో సహకరించిట్లు తెలిపారు. 4కోట్లతో బస్సు డిపో ఏర్పాటు చేశామన్నారు. త్వరలో ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. నాలుగు కిలోమీటర్ల పరిధిలో డివైడెర్లు లైటింగ్‌తో అందంగా కనిపిస్తోందన్నారు. జెడ్పీ ఛైర్మన్ కోరం రాజీనామా చేయాలన్నారు. ఎంఎల్‌ఏగా ఓడిపోయినా జెడ్పీ ఛైర్మన్ పదవి బాధ్యతలు, క్యాబినెట్ హెూదా ఇచ్చామన్నారు. పొంగులేటితో తిరుగుతూ విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అన్యాయం చేశారని అన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే హరిప్రియ సిఎం ఆత్మీయ సందేశాన్ని చదివారు. నాలుగన్నరేళ్ళ కాలంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్, వెంకటేశ్వరరావు,డిసబిస ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, జెడ్పీ వైస్ ఛైర్మన్ చంద్ర శేఖర్, వైస్ ఛైర్మన్ జానీ, అధికార ప్రతినిధి పులిగళ్ళ మాధవరావుకు తదితరులు పాల్గొన్నారు.

## అంబ సత్ర భూముల్లో అనుమతి లేకుండా ఇటుక బట్టీలు

- కళ్ళుండి చూడలేని స్థితిలో రెవెన్యూ, పంచాయతీ అధికారులు
- ఫారెస్ట్ భూముల్లో ఇటుక అమ్మకం కోసం రహదారులు
- చోద్యం చూస్తున్న ఫారెస్ట్ అధికారులు



**నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవి పల్లి మండలంలో శెట్టిపల్లి, కారుకొండ సీతారాంపురం సహా మిగిలిన పంచాయతీల పరిధిలోని సుమారు 5768 ఎకరాల అంబసత్ర భూములు ఉన్నాయి. అంబసత్ర భూములను ఐదువేల కుటుంబాలు సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. 1/70 చట్టం అమలులో ఉన్నా చట్టానికి తూట్లు పెట్టి గిరిజనేతరులు అని శెట్టిపల్లి, కారుకొండ గ్రామాలలో యదేచ్ఛగా ఇటుక బట్టీల వ్యాపారం గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. అంబసత్ర భూముల్లో కుటుంబ అవసరాల కోసం సేద్యం చేసుకున్నటువంటి భూమిని కొంతమంది ఇటుక బట్టీల కాంట్రాక్టర్లు రైతులకు డబ్బు ఆశ చూపించి వ్యవసాయ భూమిని వారి ప్రయోజనాల కోసం చట్టాలకు తూట్లు పొడిచి వ్యాపార భూములుగా మార్చారు. ఇటుక భట్టీల వ్యవహారం ఇంత పెద్ద ఎత్తున నడుస్తున్న రెవెన్యూ పంచాయతీ అధికారులు మాత్రం కళ్ళుండి చూడలేని స్థితిలో ఉన్నారంటే అధికారుల కనసన్నల్లోనే ఈ వ్యాపారం కొనసాగుతుందని స్థానికులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే ఇటుక బట్టీల నుండి ఇటుకను ట్రాక్టర్ పైన ఫారెస్ట్ అధికారుల సహకారంతో ఫారెస్ట్ రహదారి నుండి దొడ్డిదారిన ఇటుక అక్రమ రవాణా జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**పంచాయతీ సెక్రెటరీ వివరణ :** ఈ విషయంపై పంచాయతీ సెక్రటరీని వివరణ అడగగా పంచాయతీ నుండి రెండుసార్లు నోటీసులు ఇచ్చాము, అయినా వారి నడవడికలో ఎటువంటి మార్పు రాకపోగా ఇటుక బట్టీల అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

## గిరిజన సంప్రదాయంలో ప్రకృతి అందాల నడుమ వివాహ మహెూత్సవం

- హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య



**నవతెలంగాణ-పినపాక**

స్వచ్ఛమైన, దట్టమైన అడవులు. గంభీరమైన కొండలు, పక్షుల కిలకిలారావాలు. పచ్చని ప్రకృతి అందాలు వీటి మధ్య గిరిజనుల సంస్కృతులకు గుర్తుగా సజీవ సాక్ష్యంగా అమాయక ఆదివాసీ జనం, అడవితల్లి బిడ్డలుగా ప్రకృతి ఒడే ఆవాసంగా నివసించే ఆదివాసీలకు తొలిసారిగా పినపాక మండలంలో ఆదివాసీ సంప్రదాయంలో వివాహం నిర్వహించారు. పినపాక మండలం వలస ఆదివాసి గ్రామం చింతలపాడులో కిషోర్, రాఖీ వివాహం పూర్తి ఆదివాసి సాంప్రదాయంలో తొలిసారిగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య హాజరయ్యారు. గిరిజన నృత్యాలు, కొమ్ము డాన్సులు, థీంస నృత్యాలు ఆలరించాయి. ప్రకృతి అందాల నడుమ వివాహాన్ని అంగరంగ వైభవంగా వేదమంత్రాలు, అయ్యవారు లేకుండానే గిరిజన సంప్రదాయంలో నిర్వహించారు. ఈ వివాహాన్ని చూడటానికి రెండు జిల్లాల నుండి జనాలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మడివి రమేష్, సీపీఐ(ఎం) మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్, మహిళ నాయకురాలు ఈసం భవతి, మడివి గంగమ్మ, జోగయ్య, సీపీఐ(ఎం) నుంచి అధిక సంఖ్యలో నాయకులు, పినపాక సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ సత్యం, పినపాక నవతెలంగాణ రిపోర్టర్ శ్రీరాం బృహస్పతి, తదితరులు పాల్గొన్నారు.

## కుడితిపూడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పువ్వాడ



**నవతెలంగాణ-మణుగూరు**

పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ లెజెండరీ కుడితిపూడి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావులు సోమవారం పరామర్శించారు. కుడితిపూడి కోటేశ్వరరావు తల్లిదండ్రులు పాపమ్మ, సాంబశివరావులు కొద్దికాలం వ్యవధితో ఇద్దరు మరణించారు. మండలానికి చెందిన కమ్మ మహాజన సంఘం సభ్యులు కుడితిపూడి వెంకటేశ్వర్లరావు అమ్మ పాపమ్మ ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి వారి తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘ నాయకులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఒలింపిక్స్‌లో దేశానికి పతకాలు తీసుకొచ్చిన మల్లయోధులు. న్యాయం కోసం రోడ్డెక్కారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప చేసిన క్రీడాకారిణులు... 'ఇలాంటి రోజులు చూడదానికేనా మేము పతకాలు గెలిచింది?' అంటూ కన్నీళ్ళు పెట్టుకుంటున్నారు. వీరి కంటనీరు యావత్ దేశాన్ని కదిలించింది. తమపై లైంగిక దాడులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎండ, వాన, చలిని లెక్క చేయక 36 రోజుల నుండి ఆందోళన చేస్తున్నారు. వారికి దేశం నలుమూలల నుండి మద్దతు లభిస్తుంది. కానీ నూతన పార్లమెంటు భవనం సాక్షిగా పోలీసులు వారిపై దమనకాండకు పాల్పడ్డారు. న్యాయం అడుగుతున్న ఆడబిడ్డలను ఈడ్చికెళ్ళి ఘోరంగా అవమానించారు.**

# అదరం... బెదరం....

భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ అయిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మహిళా రెజ్లర్లను "లైంగిక వేధిస్తున్నారంటూ" వినేశ్ ఫొగట్ ఈ ఏడాది జనవరి 18న ఢిల్లీలో నిరసనకు దిగారు. ఎముకలు కొరికే చలిలో జంతర్ మంతర్ వద్ద కూర్చుని ఆమె మూడు రోజులు నిరసన తెలిపారు. సాక్షి మలిక్, బజ్‌రంగ్ పూనియాతో పాటు ఇతర క్రీడాకారులు వినేశ్ ఫొగట్‌కు మద్దతుగా నిరసనలో పాల్గొన్నారు.

### రెజ్లర్ల డిమాండ్స్

బ్రిజ్ భూషణ్ తమపై లైంగిక దోపిడీకి పాల్పడ్డాడని పది మంది మహిళా రెజ్లర్లు తనతో చెప్పారని వినేశ్ ఫొగట్ చెప్పారు. 2012 నుంచి 2022 వరకూ పదేండ్లలో చాలు సార్లు మహిళా రెజ్లర్లను అతను లైంగికంగా వేధించాడు. అయితే వారి భద్రతా కారణాలను దృష్టిలో పెట్టుకొని లైంగిక దోపిడీకి గురైన యువతుల వివరాలను బయటకు చెప్పలేదు. లైంగిక వేధింపులకు గురైన బాధితుల్లో ఒక మైనర్ బాలిక కూడా ఉంది. నిరసన ప్రారంభించిన తర్వాత తమను కూడా మానసికంగా వేధించారని, చంపేస్తామని బెదిరించారని బజ్‌రంగ్, వినేశ్ అనేక సార్లు మీడియా ముందు బహిరంగంగా చెప్పారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి, అతన్ని అధికారిక పదవుల నుంచి తొలగించాలి, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యనిర్వాహక కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ కోసం ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### విచారణ కమిటీ ఏర్పాటు

రెజ్లర్లు ఢిల్లీలో ఆందోన మొదలుపెట్టిన తర్వాత ఇది అంతర్జాతీయ స్థాయిలో చర్చకు వెళ్ళింది. దాంతో తప్పని సరి పరిస్థితుల్లో కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ స్పందించింది. ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ మీద వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు జనవరి 23న ఆరుగురు సభ్యులతో బాక్సర్ మేరీకోమ్ అధ్యక్షతన విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ వేసిన కొన్ని రోజుల తర్వాత వినేష్ స్పందిస్తూ "నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. కమిటీకి మేరీ కోమ్‌ను అధ్యక్షురాలిగా నియమించే ముందు, ఆమె అందుబాటులో ఉంటారో ఉండరో ఎందుకు అడగలేదు. ఆమె ఎప్పుడూ అందుబాటులో లేరు" అని చెప్పారు.

### విచారణలో ఏం తేలింది?

బ్రిజ్ భూషణ్, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాల్సిందిగా కమిటీని క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఆ గడువును తర్వాత పొడిగించారు. విచారణ పూర్తి చేసిన కమిటీ ఏప్రిల్ మొదటి వారంలో తన నివేదికను అందజేసింది. అయితే విచారణ కమిటీ అందజేసిన నివేదికలోని విషయాలు నేటికీ బయటికి రాలేదు. ఆ తర్వాత రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి ఎన్నికలు జరగనున్నట్లు ప్రకటించారు. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఏప్రిల్ 21న రెజ్లర్లు పోలీస్ స్టేషన్‌కి వెళ్లారు. స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. దీంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద ఏప్రిల్ 23న మళ్లీ నిరసనకు దిగారు. రెజ్లర్లు కేవలం రాజకీయాలు చేస్తున్నారంటూ పాలకులు వారి పోరాటాన్ని కొట్టిపారేశారు.

### బాధ చెప్పడం తప్పా..?

రెండోసారి పోరాటం మొదలు పెట్టడంతో సుప్రీం జోక్యం చేసుకుంది. రెజ్లర్ల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఏప్రిల్ 28న ఆదేశాలు జారీ చేశారు. అంతే కాదు ఈ కేసులో ఉన్న మైనర్ బాలికకు భద్రత కల్పించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. సుప్రీం ఆదేశాలతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కానీ అరెస్టు మాత్రం చేయలేదు. "ఒకవేళ బ్రిజ్ భూషణ్ బయట ఉంటే భవిష్యత్‌లో మేమెలా రెజ్లింగ్ ఆడగలం. మేం మా బాధను తెలిపాం. అలా తెలప కూడదా? మా కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. ఆయన్ని అరెస్ట్ చేస్తారా? లేదా? ఒకవేళ ఆయనస్థానంలో ఒక సాధారణమైన వ్యక్తి ఉండుంటే, ఇప్పటికి ఆయన్ని అరెస్ట్ చేసే వారా? లేదా?" అని వినేశ్ ప్రశ్నించారు.

### ఏ మాత్రం కుంగిపోకుండా...

లైంగిక దాడులకు పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి. ఎఫ్ఐఆర్ నమోదు చేసినంత మాత్రాన తమకు న్యాయం జరిగినట్టు కాదని తమకు న్యాయం జరిగే వరకూ జంతర్ మంతర్ వద్ద నిరసన కొనసాగిస్తామని చెప్పారు. అలా రెజ్లర్లు తమ శాంతియుత నిరసన మొదలుపెట్టి నేటికి 37 రోజులు. ఈ మధ్య కాలంలో ఢిల్లీ పోలీసులు కేంద్ర ప్రభుత్వ అండతో రెజ్లర్లతో అమానుషంగా ప్రవర్తించారు. అమ్మాయిలని కూడా చూడకుండా నానా దుర్భాషలాడారు. అయినా ఏ మాత్రం కుంగిపోకుండా తమకు న్యాయం జరిగే వరకు అక్కడి నుండి కదలమని దృఢ సంకల్పంతో ఉన్నారు. రెజ్లర్లు మళ్లీ నిరసనకు దిగడంతో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యకలాపాల నిర్వహణకు అడ్‌హక్ ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలని క్రీడా మంత్రిత్వ శాఖ ఐఓఏకు లేఖ రాసింది. దీంతో ఏప్రిల్ 27న ఐఓఏ అడ్‌హక్ ప్యానెల్‌ను ప్రకటించింది.

### సోషల్ మీడియాలో...

రెజ్లర్ల నిరసనను ఐఓఏ ప్రెసిడెంట్ పీటీ ఉష తప్పుబట్టారు. క్రీడాకారులు క్రమశిక్షణ పాటించాలంటూ మాట్లాడారు. అయితే దేశంలోని పలువురు ప్రముఖ క్రీడాకారులు లైంగిక వేధింపుల వివాదంపై స్పందించారు. రెజ్లర్లకు మద్దతుగా సోషల్ మీడియాలో తమ గళం విప్పారు. ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా, మాజీ టెన్నిస్ ప్లేయర్ సానియా మీర్జా వంటి వారు వారిలో ఉన్నారు. అలాగే రైతులు కూడా వీరి పోరాటానికి ప్రత్యేక్షంగా మద్దతు ఇస్తున్నారు.

### పోలీసుల దమనకాండ

ఒక పక్క ఢిల్లీ నడి వీధుల్లో అమ్మాయిలు లైంగిక వేధింపుల నుండి తమను కాపాడమంటూ ఆందోళన చేస్తున్నారు. మరో పక్క మన దేశ ప్రధాని పార్లమెంటు కొత్త భవన ప్రారంభోత్సవ వేడుకల్లో మునిగిపోయారు. అందుకే రెజ్లర్లు తమకు మద్దతుగా వచ్చిన వేలాది మంది మహిళలతో కలిసి న్యాయం చేయమంటూ నూతన పార్లమెంటు భవనం వైపు ప్రదర్శనగా బయలుదేరారు. పోలీసులు వారిని ఈడ్చుకుంటూ స్టేషన్లకు తరలించారు. రెజ్లర్ల శిబిరాన్ని కూడా నామరూపాలు లేకుండా చేశారు. అయినా అదరక, బెదరక పోలీస్ స్టేషన్ నుండి వచ్చి తిరిగి తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు అంటున్నారు.

**- సలీమ**



### రేపు మాకూ జరగొచ్చు

తుగ్లకబాద్‌కి చెందిన సానియా కబడ్డీ క్రీడాకారిణి. ఆమె కూడా ఢిల్లీ వచ్చి రెజ్లర్లకు మద్దతు తెలిపారు. సానియా మూడేండ్లుగా కబడ్డీ ఆడుతున్నారు. "మొదట్లో కబడ్డీ కేవలం నా హాబీ మాత్రమే. ఇప్పుడు దీన్ని కొనసాగించాలనుకుంటున్నాను. కబడ్డీలో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలని ఉంది. అయితే ఈ రోజు వారికి జరిగింది, రేపు మాకూ జరగొచ్చు. అమ్మాయిలందరూ వచ్చి, ఇక్కడ కూర్చుని వారికి మద్దతు ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను. ఈ రోజు నేను ఒక్కదాన్నే వచ్చాను. రేపు నేను నా టీమ్ మొత్తాన్ని తీసుకొస్తాను" అని సానియా చెప్పారు.





### నియంతృత్వ ప్రభుత్వం

"రెజ్లర్లకు సపోర్ట్ చేసేందుకు శనివారం రాత్రి 8 గంటలకు జంతర్ మంతర్ వద్ద మీరట్ నుంచి మేం ఐదారుగురం మహిళలం వచ్చాం. మా ఇతర సహచరులను వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసులు చేసింది చాలా తప్పు. మమ్మల్ని ఈడ్చుకెళ్లారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోంది. రెజ్లర్లకు న్యాయం లభించే వరకు, వారు తిరిగి ఇంటికి వెళ్లరు" అని మీరట్ నుంచి వచ్చిన గీతా చౌదరి చెప్పారు.



### అమానుష సంఘటన

మొదటి నుండి డబ్ల్యూఎఫ్ఐలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీ ఉందంటున్నారు. కానీ అందులో నలుగురు మగవాళ్ళే ఉన్నారు. ఒక జాతీయ స్థాయి సంస్థ చట్టపరంగా నడవాలి. ఆ రూల్స్‌ను వీరు పాటించ లేదు. పని ప్రదేశాల్లో ఇద్దరు వచ్చి తమపై లైంగిక దాడి జరిగిందని ఫిర్యాదు చేస్తే చాలా సీరియస్‌గా తీసుకోవాలి. అలాంటిది ఇక్కడ ఏడుగురు అమ్మాయిలు కంప్లెయిట్ ఇచ్చారు. అందులో ఒక మైనర్ బాలిక కూడా ఉంది. ఎప్పుడెప్పుడు ఏం జరిగిందో వాళ్ళు వివరంగా రాసి చెప్పారు. ఈ విషయాలన్నీ అందరికీ తెలుసు. అయినా ఏ చట్టం పని చేయడం లేదు. పైగా న్యాయం చేయమని అడిగిన వాళ్ళనే అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. దేశంలో కొత్త పార్లమెంటు సాక్షిగా చట్టాలు ఎలా అమలు కాబోతున్నాయో అనడానికి ఇదొక ఉదాహరణ. రాజదండాలు స్వీకరిస్తే రాజుల మాదిరిగానే వాళ్ళకు ఏంతోస్తే అదే చేస్తారు. చట్టాలను పట్టించుకోరు. లైంగిక వేధింపులు లేకుండా జీవించాలనుకునే ప్రతి భారతీయ మహిళా ఎప్పటికీ గుర్తుపెట్టుకోవల్సిన ఘటన ఆదివారం రెజ్లర్లపై జరిగిన అమానుష సంఘటన.

**- దేవి, సమాజిక కార్యకర్త**

---

## జీఎస్ఎల్వీ-ఎఫ్ 12 రాకెట్ ప్రయోగం సక్సెస్

(మొదటిపేజీ తరువాయి)

ఉపగ్రహాన్ని భూధ్రువ కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహంలో రుబిడియం అణుగడియారం ఉంది. ఈ టెక్నాలజీని భారత్ సొంతంగా అభివృద్ధి చేసింది. ఇటువంటి టెక్నాలజీ అతితక్కువ దేశాల వద్ద మాత్రమే ఉంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న పలు ఉపగ్రహాలు అటామిక్ క్లాక్ పనిచేయడం మానేయగానే డేటా పంపడం ఆపేస్తాయి. కచ్చితమైన ట్రాకింగ్‌ను కూడా అందించలేవు. 2018లో కూడా ఇలా పనిచేయని ఉపగ్రహాన్ని మరో శాటిలైట్ పంపి భర్తీ చేశారు. ప్రస్తుతం నాలుగు ఐఆర్ఎన్ఎస్ ఉపగ్రహాలు మాత్రమే లొకేషన్ సర్వీసులను అందిస్తున్నాయి. దేశీయంగా అభివద్ధి చేసిన ప్రాంతీయ నేవిగేషన్ వ్యవస్థలను తక్కువ విద్యుత్తు, సిగ్నల్ ఫ్రీక్వెన్సీ ఉన్న చిప్స్ అమర్చే పరికరాల్లో, పర్సనల్ ట్రాకర్లలో మరింత మెరుగ్గా వినియోగించుకొనే అవకాశం లభించనుంది. ఈ ఏడాది ఇప్పటికే నెలకు ఒక రాకెట్ చొప్పున ఫిబ్రవరి నుంచి ఇప్పటిదాకా నాలుగు రాకెట్లను ప్రయోగించగా అవన్నీ విభిన్న తరహా రాకెట్లు కావడం విశేషం.

**త్వరలో మరో 4 నావిగేషన్ ఉపగ్రహాలు : ఇస్రో చైర్మన్**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శ్రీహరికోట నుంచి సోమవారం జీఎస్ఎల్‌వీ-ఎఫ్12 రాకెట్ ప్రయోగం విజయవంతంగా ప్రయోగించింది. ఈ రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-01 నావిగేషన్ ఉపగ్రహాన్ని 18 నిమిషాల 45 సెకండ్ల వ్యవధిలో నిర్దిష్ట కక్ష్యలోకి చేర్చింది. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్ష కక్షలో ఉన్న ఐ.ఆర్.ఎన్.ఎస్.ఎస్ ఉపగ్రహాలు కాలంచెల్లి పోతున్న నేపథ్యంలో మరో నాలుగు నావిగేషన్ ఉపగ్రహాలను 6 నెలలు, 6 నెలల వ్యవధిలో ప్రయోగించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ డైరెక్టర్ గిరి, స్పేస్ క్రాఫ్ట్ డైరెక్టర్ కెవిఎస్ భాస్కర్, శాక్ డైరెక్టర్ నీలేష్ ఎన్ దేశాయ్, యు ఆర్ఎస్‌సి డైరెక్టర్ శంకరన్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ నారాయణన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇండ్ల స్థలాలు పంచాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

పోరాటాలు చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అధ్యక్షతన సోమవారం వరంగల్ జిల్లా శివనగర్‌లోని ఏసీరెడ్డి నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు జి.రాములతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 జిల్లాల్లో 60 వేల మంది ఇండ్లు లేని నిరుపేదలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని ఏడాది కాలంగా జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 58 ప్రకారం పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిస్తామని, ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు ఇస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇల్లులు కట్టిస్తున్నామని చెప్పుతున్నారే తప్ప.. ఏ ఒక్కరికీ ఇచ్చిన పాపాన పోలేదని, చిత్తశుద్ధి ఉంటే ప్రతి పేద గుడిసె వాసులకి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు అందించి వారి ఇల్లుల నిర్మాణానికి సహకరించాలన్నారు. జి. రాములు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో ఎన్నో భూ పోరాటాలు చేసి పేదలకు ఇండ్లు ఇప్పించిన ఘన చరిత్ర పార్టీకి ఉందన్నారు. పేదలకు ఇండ్లు ఇప్పించడంతోపాటు ప్రభుత్వ స్థలాలను ప్రయివేటు వ్యక్తులు కబ్జాలు చేస్తే వారి నుంచి స్థలాలను కాపాడేందుకు కోర్టు మెట్లు ఎక్కి ప్రభుత్వానికి అందించిన చరిత్ర కూడా సీపీఐ(ఎం) ఉందని గుర్తుచేశారు. పేదల సొంతింటి కల సాకారం కోసం ఎంత దూరమైనా ఎవరితోనైనా పోరాటాలు చేయడానికి సీపీఐ(ఎం) ఎల్లవేళలా ముందుంటుందని స్పష్టంచేశారు. సంవత్సరం క్రితం జక్కలొద్దితో పాటు శివనగర్ తదితర ప్రభుత్వ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలకు, స్థలాలకు పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. దీనిపైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని, లేకుంటే పట్టాలు అందించే వరకు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలగంటి రత్నమాల, సింగారపు బాబు, జిల్లా కమిటీ సభ్యులు మాలోతు సాగర్, ఆరూరి కుమార్, ఖిలా వరంగల్ ఏరియా కమిటీ సభ్యులు దుర్గయ్య, సారంగపాణి, వేణు, దయ, వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## భూపోరాట పేదలపై ఖాకీల జులుం

(మొదటిపేజీ తరువాయి)

నాయకుడు లెల్లెల బాలకృష్ణను చుట్టుముట్టి ఈడ్చుకెళ్లి స్టేషన్‌కు తరలించారు. దీంతో కోపోద్రిక్తులైన మహిళలు పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇరువురి మధ్య తోపులాట చోటుచేసుకుంది. 'నిలువనీడ లేని మాకు కనీసం 60గజాల స్థలం ఇవ్వరా?' అంటూ నిలదీశారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెబుతున్నారే తప్ప ఎక్కడా ఒక్క ఇల్లు ఇచ్చిందని లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో విలువైన భూములను పెద్దలు కబ్జా చేసినా పట్టించుకోని సర్కారు నిలువ నీడ కోసం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న తమపై దాడులు చేయటం న్యాయమేనా? అంటూ ఆగ్రహించారు. అప్పటికే పెద్దఎత్తున చేరుకున్న పోలీసులు మహిళలను చెదరగొట్టారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు బాలకృష్ణ, జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్, పట్టణ కన్వీనర్ పోచయ్య, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ గుమ్మడి రమేష్ సహా 36 మంది పేదలను అరెస్టు చేశారు.

**నిర్విరామ పోరాటం**

కోరుట్ల పట్టణంలో సుమారు వెయ్యి మందికిపైగా పేదలు సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు లెల్లెల బాలకృష్ణ, జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని భూపోరాటం చేస్తున్నారు. ఏప్రిల్ 10వ తేదీన ప్రారంభమైన ఈ భూపోరాటం 49 రోజులుగా సాగుతోంది. పోరాటం ప్రారంభమైన పది రోజులకే అధికారపార్టీ కౌన్సిలర్, అతని అనుచరులు సీపీఐ(ఎం) నాయకునిపై దాడి చేశారు. చంపుతామనీ బెదిరించారు. వెన్నుచూపని దీరుల్లా ఎర్రజెండా నాయకులు తమ పోరాటం ఆగబోదని స్పష్టం చేస్తూ పేదలతో కలిసి మరింత ఉధృతం చేశారు. గుడిసెలు వేసుకున్న భూమిలో పేదలంతా కలిసి ఓ బావిని సైతం తవ్వకున్నారు. అక్కడే నివసిస్తున్నారు. కలెక్టర్, ఆర్డీఓతోపాటు అధికారులందరికీ వినతులు ఇస్తూ వస్తున్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా పిల్లాపాపలతో మహిళలు పెద్దఎత్తున గుడిసెలు వేసున్న స్థలంలోనే నివసిస్తున్నారు.

ఆ స్థలానికి పూలే, అంబేద్కర్‌నగర్ పేర్లు పెట్టుకుని 49 రోజులుగా అక్కడే ఉంటూ పనులకు వెళ్తున్నారు.

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని ఖండన**

కోరుట్లలో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చేసి మహిళలు, నాయకులను అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం మరింత తీవ్రమవుతుందని హెచ్చరించారు. అక్కడి పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కేంద్రం విద్వేషపూరిత వైఖరిని ప్రతిబింబిస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

తగ్గించిందనీ, కేరళ అభివృద్ధి అవకాశాల పట్ల వారి(కేంద్రం) వైఖరి ప్రతికూలంగా ఉన్నదని ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. " గత కొన్నేండ్లుగా మనం ఎన్నో విపత్తులను ఎదుర్కొన్నాం. కష్టకాలంలోనూ కేంద్రం మా హక్కు అయిన సహాయాన్ని నిరాకరించింది. ఒక రాష్ట్ర ప్రభుత్వం పట్ల కేంద్రం ఇలాంటి విద్వేష వైఖరిని అనుసరించటం సరికాదు" అని కేరళ సీఎం అన్నారు. ఈ సమస్య తమ రాష్ట్ర ప్రభుత్వ పరిధిని దాటి దేశం మొత్తాన్నీ ప్రభావితం చేస్తుందని ఉద్ఘాటించారు. మౌనం వహించటం వల్ల కలిగే పరిణామాలపై ఆలోచించాలనీ, బాధ్యుల అసలు రంగును గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. ఇటీవల సంవత్సరాలలో ఇప్పటికే అనేక ప్రకృతి వైపరీత్యాలను చవిచూసిన కేరళ ప్రజలకు కేంద్రం విధానం మరో విపత్తుగా మారిందని విజయన్ ఆందోళన వ్యక్తం చేశారు.

## వీఓఏల డిమాండ్లు నెరవేర్చాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

సంఘాలు తమ ధోరణిని మానుకోవాలని హితవు పలికారు. చేతనైతే సహాయం చేయాలనీ, లేకుంటే సైలెంట్‌గా ఉండాలని సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. అధికారులు బెదిరింపులకు దిగినా, పోలీసులు అడ్డగించినా, అరెస్టులు చేసినా ఈ మహాధర్నాకు వేలాది మంది వీఓఏలు తరలొచ్చి జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ అధ్యక్షత వహించారు. వీఓఏలనుద్దేశించి భాస్కర్ మాట్లాడుతూ..తమ జీతాలు పెంచాలని వీఓఏలు ఏడాదిగా పోరాడుతున్నా సర్కారు పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులకు, సెర్ప్ అధికారులకు, ఎమ్మెల్యేలందరికీ తమ బాధలను మొరపెట్టుకుని చివరకు గత్యంతరం లేకనే వారు సమ్మెలోకి వెళ్లారన్నారు. దీనిపై కొన్ని సంఘాలు అసత్య ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సెక్రటరియేట్, పార్లమెంట్‌లో వాటాలొద్దనీ, సీఎం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇస్తున్నట్టు లక్షల రూపాయల వేతనాలు అడగట్లేదని చెప్పారు. రూ.3,900 వేతనంతో ఎట్లా బతుకుతారు? కనీస వేతనం అమలు చేయాలని అడగటం నేరమా? అని ప్రశ్నించారు. మహాధర్నాకు అనుమతి ఇచ్చి వీఓఏలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. పూటగడవక కడుపుకాలి రోడ్డెక్కిన వాళ్లను అణచజూస్తే పాలకులకు పుట్టగతులుండవని హెచ్చరించారు.



కూరలో కరివేపాకులాగా వీఓల పరిస్థితి : ఎస్వీ.రమ, ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు

రాష్ట్ర ప్రభుత్వం అన్ని అవసరాలకు వాడుకుంటూ వీఓఏల కష్టాలు, బాధలను ఏమాత్రం పట్టించుకోవడం లేదనీ, రాష్ట్రంలో వారి పరిస్థితి కూరలో కరివేపాకులాగా తయారైందని ఐకేపీ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ ఆవేదన వ్యక్తం చేశారు. 'అరె కష్టపడి పనిచేస్తున్నాం...రోజు కూరగాయలకే రూ.60,70 ఖర్చవుతున్నాయి...రోజుకు రూ.130 వేతనంతో ఎట్లా బతుకుతాం...వేతనాలు పెంచాలంటే తప్పా' అని నిలదీశారు. అవే వేతనాలతో బతికి చూపాలని సెర్ప్‌లోని ఉన్నతోద్యోగులకు సవాల్ విసిరారు. వీఓఏలు తెరపైకి తెచ్చిన తొమ్మిది డిమాండ్లు న్యాయమైనవేననీ, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 43 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర సర్కారు స్పందించకపోవడం దారుణమని విమర్శించారు.

**వేతనాల విషయంలో కేరళను ఆదర్శంగా తీసుకోండి : జె.మల్లిఖార్జున్, కనీస వేతనాల సలహామండలి బోర్డు సభ్యులు**

కనీస వేతనాల విషయంలో కేరళలో సీపీఐ(ఎం) నేతృత్వంలో వామపక్ష ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవాలని కనీస వేతనాల సలహా మండలి బోర్డు సభ్యులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లిఖార్జున్ సూచించారు. కేరళ ప్రభుత్వం కూలీలకు రోజువారీ కనీస కూలి రూ.600 ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కడుపుగాలి ఎర్రటెండను సైతం లెక్కచేయకుండా పట్టుదలతో వీఓఏలు చేస్తున్న పోరాటాన్ని తక్కువ అంచనా వేయొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. వీఓఏలు ఢిల్లీ రైతాంగ పోరాటం స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**సమ్మె కూడా యుద్ధం లాంటిందే : జె.వెంకటేశ్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి**

సమ్మె కూడా యుద్ధం లాంటిందేననీ, తమ డిమాండ్ల పరిష్కారానికి అన్ని దారులూ మూసుకుపోయిన నేపథ్యంలో కార్మికులు ప్రదర్శించే ఆయుధమే సమ్మె అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ అన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు పొదుపు డబ్బులు, రుణాలు సకాలంలో కట్టేలా చూడటంలో వీఓఏల పాత్రను మరువొద్దన్నారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తున్న వీఓఏలు కడు పేదరికంలో బతకడం బాధాకరమన్నారు. వీఓఏల సమ్మె పట్ల సోషల్‌మీడియాలో కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు.

**రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలి : నగేశ్, ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వీఓఏల న్యాయమైన డిమాండ్లయిన కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేశ్ డిమాండ్ చేశారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఐడీ కార్డులు,యూనిఫాం ఇవ్వటం తదితర డిమాండ్లను నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీకాంత్, వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్లు సుమలత, అనిత, శరత్‌కుమార్, సుధాకర్, రమేష్, వెంకటయ్య, జ్యోతి, శోభారాణి, అరుణ, అంజి, రాములు తదితరులు పాల్గొన్నారు.

### సెర్ప్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌తో చర్చలు

మహాధర్నా నేపథ్యంలో ఐకెపి వీఓఏ ఉద్యోగుల సంఘం, సీఐటీయూ నేతలను సెర్ప్ ఉన్నతాధికారులు పిలిచి చర్చించారు. ఈ చర్చలు సెర్ప్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సూర్యారావు సమక్షంలో జరిగాయి. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్లను వివరిస్తూ సెర్ప్ పరిధిలో ఆర్థికేతర, ప్రభుత్వమే పరిష్కరించాల్సిన ఆర్థికపరమైన వాటిని కూలంకషంగా తెలిపారు. దీనికి సూర్యారావు స్పందిస్తూ వీఓఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సెర్ప్ సీఈఓ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకెళ్తామని హామీనిచ్చారు. ఈ చర్చలో భాస్కర్‌తో పాటు జె. వెంకటేష్, ఎస్వీ.రమ, ఎం. నగేష్, కె. రాజ్‌కుమార్, సుమలత పాల్గొన్నారు.

### శాంతిభద్రతల సంరక్షణ మీ బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

శాంతి భద్రతలను కాపాడటం మీ బాధ్యత అని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వి.కె సక్సేనాను కోరుతూ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. "ఢిల్లీలో బాలిక దారుణంగా హత్యకు గురైంది. ఇది చాలా బాధాకరం, దురదృష్టకరం. నేరస్థులు నిర్భయంగా మారారు. పోలీసుల భయం లేదు. ఎల్జీ సార్, శాంతిభద్రతలు మీ బాధ్యత, ఏదైనా చేయండి" అని ఢిల్లీ సీఎం పేర్కొన్నారు. ఎల్జీకి రాజ్యాంగం కేంద్రపాలిత ప్రాంత ప్రజలను రక్షించే బాధ్యతను ఇచ్చిందని ఆప్ సీనియర్ నాయకురాలు అతిషి ట్వీట్ చేశారు. వాయువ్య ఢిల్లీలోని షహబాద్ డెయిరీలో 16 ఏండ్ల బాలికను ఆమె ప్రియుడు కత్తితో పొడిచి చంపాడనీ, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

### వాళ్లే నాకే రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. తాను బీజేపీలో పదవులు ఆశించి చేరలేదనీ, ఏ పని అప్పగించినా అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. తనకు ఏ పదవి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసన్నారు. ఈటల వ్యాఖ్యలతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేరబోవటం లేదనే విషయంపై మరింత స్పష్టత ఏర్పడింది.

### బడిబాట షెడ్యూల్‌లో మార్పులు చేయాలి : టీఎస్టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎండలు తీవ్రంగా మండుతున్న సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట షెడ్యూల్‌లో స్వల్పమైన మార్పులు చేయాలని టీఎస్టీయూ అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలనే ప్రభుత్వ ఆలోచనకు ఆశయానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# సిఎం కప్‌తో గ్రామీణ ప్రతిభకు పట్టం

**అట్టహాసంగా సిఎం కప్ ఆరంభ వేడుక**

నవతెలంగాణ-హైదరాబాద్



సిఎం కప్ 2023 టోర్నీతో యువత చాంపియన్లుగా నిలిచే సువర్ణావకాశం లభించిందని, మూడు అంచెల్లో జరిగిన సిఎం కప్ పోటీలతో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు పట్టం కట్టామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. శాట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల ఆరంభ వేడుకలు సోమవారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగాయి. 33 జిల్లాల నుంచి 7500 మంది క్రీడాకారులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, అధికారులు ఆరంభ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాలతో 33 జిల్లాల క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్‌లో ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడాకారులను విశేషంగా అలరించాయి. తెలంగాణ జానపదాలకు క్రీడాకారులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తెలంగాణ క్రీడా ప్రగతి, ఘన కీర్తి చాటుతూ సాగిన పాటకు సంప్రదాయ నృత్య కళాకారుల ప్రదర్శన ఆరంభ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

**అధికారికంగా ఆరంభం :** సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలు ఆదివారమే లాంఛనంగా ఆరంభమయ్యాయి. శనివారమే జిల్లాల నుంచి క్రీడాకారులు హైదరాబాద్‌కు చేరుకోగా.. ఆదివారం ఉదయం సెషన్లో డ్రా, సాయంత్ర సెషన్లో పోటీలు ప్రారంభించారు. సోమవారం ఉదయం సెషన్లో సైతం పోటీలు జరిగాయి. సాయంత్రం ఎల్బీ స్టేడియంలో జరిగిన ఆరంభ వేడుకలకు ఆరు స్టేడియాల్లో పోటీపడుతున్న క్రీడాకారులు తరలి వచ్చారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలను అధికారికంగా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కార్పోరేషన్ల చైర్మెన్లు, శాట్స్ ఉన్నతాధికారులు, కోచ్‌లు తదితరులు హాజరయ్యారు.

# సుదర్శన్ సునామీ

- 47 బంతుల్లోనే 96 బాదిన సాయి సుదర్శన్
- వృద్ధిమాన్ సాహా అర్థ సెంచరీ
- గుజరాత్ టైటాన్స్ 214/4

నవతెలంగాణ-అహ్మదాబాద్



శుభ్‌మన్ గిల్, డెవిడ్ మిల్లర్, హార్దిక్ పాండ్య ధనాధన్‌కు సిద్ధమైన చెన్నై సూపర్‌కింగ్స్‌కు.. తమిళనాడు యువ బ్యాటర్ సాయి సుదర్శన్ (96, 47 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) సునామీ ఇన్నింగ్స్‌తో షాక్ ఇచ్చాడు!. క్వాలిఫయర్2లో వేగంగా ఆడలేక రిటైర్డ్ అవుట్‌గా నిష్క్రమించిన సాయి సుదర్శన్.. టైటిల్ పోరులో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సాయి సుదర్శన్ మెరుపు ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్‌తో ఐపీఎల్16 ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ 214 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ వృద్ధిమాన్ సాహా (54, 39 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో కదం తొక్కాడు. చెన్నై సూపర్‌కింగ్స్ బౌలర్లలో మతీశ పతిరణ (2/44) రెండు వికెట్ల ప్రదర్శన చేశాడు.

**సుదర్శన్ మెరుపుల్ :**

టాస్ నెగ్గిన చెన్నై సూపర్‌కింగ్స్ అహ్మదాబాద్ పిచ్‌పై తొలుత బౌలింగ్ ఎంచుకుంది. క్వాలిఫయర్2లో ముంబయి ఇండియన్స్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్.. తుది పోరులోనూ లక్ష్యాన్ని నిర్దేశించేందుకు సిద్ధమై వచ్చింది. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లను ఆరంభంలోనే అవుట్ చేసే అవకాశాలను సూపర్‌కింగ్స్ చేజార్చుకుంది. 2 పరుగుల వద్ద గిల్ క్యాచ్‌ను దీపక్ చాహర్ వదిలేయగా.. సాహాను రనౌట్ చేసే అవకాశాన్ని జడేజా జారవిడిచాడు. జీవనదానంతో గిల్ తర్వాత వరుస ఓవర్లలో దంచికొట్టగా.. సాహా సైతం అదే పని చేసి అర్థ సెంచరీ పూర్తి చేశాడు. ఓపెనర్ల మెరుపులతో ఇన్నింగ్స్‌కు ఊపు వచ్చింది. తర్వాతి వచ్చిన బ్యాటర్లు అదే జోరు కొనసాగించారు. తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించిన అనంతరం ధోని మెరుపు స్టంపింగ్‌తో గిల్ కథ ముగియగా.. అర్థ సెంచరీ తర్వాత సాహా నిష్క్రమించాడు. గిల్‌తో 67 పరుగులు, సుదర్శన్‌తో కలిసి 64 పరుగులు జోడించిన సాహా.. కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సాహా ఐదు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 36 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. సుదర్శన్ మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 33 బంతుల్లోనే ఆ ఘనత అందుకున్నాడు. సాహా అవుటైనా.. మరో ఎండ్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్య (21 నాటౌట్) అండతో సాయి సుదర్శన్ రెచ్చిపోయాడు. ఆరు సిక్స్‌లు, ఎనిమిది బౌండరీలు బాదిన సాయి సుదర్శన్.. డెత్ ఓవర్లలో విశ్వరూపం చూపించాడు. సూపర్‌కింగ్స్ స్టార్ పేసర్ మతీశ పతిరణపై 14 బంతుల్లోనే 34 పరుగులు పిండుకున్న సాయి సుదర్శన్ టైటాన్స్‌కు భారీ స్కోరు అందించాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో వరుస సిక్సర్లతో శతకం ముంగిట నిలిచిన సుదర్శన్.. ఎల్బీగా నిష్క్రమించాడు. సాయి సుదర్శన్, సాహా, పాండ్య మెరుపులతో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 214 పరుగులు చేసింది.

**స్కోరు వివరాలు :**

**గుజరాత్ టైటాన్స్ :** వృద్ధిమాన్ సాహా (సి) ధోని (బి) చాహర్ 54, శుభ్‌మన్ గిల్ (స్టంప్డ్) ధోని (బి) జడేజా 39, సాయి సుదర్శన్ (ఎల్బీ) పతిరణ 96, హార్దిక్ పాండ్య నాటౌట్ 21, రషీద్ ఖాన్ (సి) గైక్వాడ్ (బి) పతిరణ 0, ఎక్స్‌ట్రాలు : 4, **మొత్తం : (20 ఓవర్లలో 4 వికెట్లకు) 214.**

**వికెట్ల పతనం :** 1-67, 2-131, 3-212, 4-214.

**బౌలింగ్ :** దీపక్ చాహర్ 4-0-38-1, తుషార్ దేశ్‌పాండే 4-0-56-0, మహీశ్ తీక్షణ 4-0-36-0, రవీంద్ర జడేజా 4-0-38-1, మతీశ పతిరణ 4-0-44-2.

ICC MEN'S CRICKET WORLD CUP INDIA 2023
PCB

# పిసిబితో ఐసిసి దౌత్యం!

**నేడు కరాచీలో క్రికెట్ పెద్దల సమావేశం**

**దుబాయ్ :** అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసిసి) రానున్న వన్డే వరల్డ్‌కప్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరదించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. భారత్‌లో జరిగే వన్డే వరల్డ్‌కప్‌లో పాల్గొనబోమని ఇటీవల పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) చైర్మెన్ నజం సేథి వ్యాఖ్యానించగా.. ఐసీసీ ఉన్నతాధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో నిమగ్నమయ్యారు. ఐసీసీ చైర్మెన్ గ్రెగ్ బార్క్లే, సీఈవో జెఫ్ అలార్డైస్‌లు రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం కరాచీకి చేరుకోనున్నారు. 2023 ఆసియా కప్ నిర్వహణపై కొనసాగుతున్న సందిగ్ధత.. వన్డే వరల్డ్‌కప్‌పై ప్రభావం చూపుతుంది. ఆసియా కప్ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వద్ద ఉన్నాయి. భద్రత, ద్వైపాక్షిక సంబంధాల కారణంగా భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించదని బీసీసీఐ కార్యదర్శి జై షా స్పష్టం చేశారు. ఆసియా కప్‌తో ప్రసార, టికెట్ సొమ్ము ఖాతాలో వేసుకునేందుకు ఎదురుచూస్తున్న పిసిబి.. పాక్ గడ్డపై లీగ్ దశ మ్యాచులైనా నిర్వహించాలనే పట్టుదల చూపిస్తుంది. అందుకు హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదన ముందుకు తీసుకొచ్చింది. భారత జట్టు ఆడే మ్యాచులను పాక్ ఆవల నిర్వహించటం, మిగతా మ్యాచ్‌లను పాకిస్థాన్‌లో జరుపటం. రెండోది.. భారత్ మినహా ఇతర జట్లు ఆడే లీగ్ దశ మ్యాచులను పాకిస్థాన్‌లో నిర్వహించి.. భారత మ్యాచులు, ఫైనల్‌ను తటస్థ వేదికపై ఏర్పాటు చేయటం. ఇందులో తొలి ప్రతిపాదన ఇప్పటికే తిరస్కారానికి గురైంది. రెండో ప్రతిపాదనపై ఇటీవల అహ్మదాబాద్‌లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సమావేశంలో బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్, శ్రీలంక క్రికెట్ బోర్డులతో జై షా చర్చించారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఆసియా కప్ కోసం భారత జట్టు పాక్ పర్యటనకు నిరాకరించటంతో.. వరల్డ్ కప్ కోసం పాకిస్థాన్ జట్టు సైతం భారత పర్యటనకు రాబోదని పిసిబి పేచి పెట్టింది. ఈ విషయంలో పిసిబి పెద్దలతో చర్చలు జరిపేందుకు ఐసీసీ చైర్మెన్, సీఈవో నేడు కరాచీని రానున్నారు. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్ సొంతం చేసుకుంది. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఆడేందుకు పాకిస్థాన్ జట్టు భారత్‌కు వస్తే.. ప్రతిఫలంగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు భారత జట్టును పాకిస్థాన్‌కు రప్పిస్తామనే హామీ ఐసీసీ నుంచి లభించే అవకాశం కనిపిస్తోంది. ఆసియా కప్ షెడ్యూల్ ఈ వారంలో వెలువడే అవకాశం ఉండగా.. వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్, వేదికల వివరాలను జూన్ 7-11న ప్రకటించనున్నారు.

# ప్రాక్టీస్ మొదలెట్టారు!

- కోహ్లి, సిరాజ్, ఉమేశ్, అశ్విన్ సాధన
- ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్



**లండన్ :** ప్రతిష్టాత్మక ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ కోసం భారత క్రికెటర్లు ప్రాక్టీస్ ప్రారంభించారు. రెండు విడతలుగా ఇంగ్లాండ్‌కు చేరుకున్న భారత క్రికెటర్లు.. అంతిమ సమరం సన్నాహక బరిలోకి దిగారు. విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, రవిచంద్రన్ అశ్విన్, జయదేవ్ ఉనద్కత్, ఉమేశ్ యాదవ్ సహా కెప్టెన్ రోహిత్ శర్మ రెండో విడత బృందంలో లండన్‌లో కాలుమోపారు. విరాట్ కోహ్లి, జైస్వాల్, అశ్విన్, ఉనద్కత్, ఉమేశ్ యాదవ్‌లు సోమవారమే గ్రౌండ్‌లోకి అడుగుపెట్టగా.. నాయకుడు రోహిత్ శర్మ మంగళవారం నుంచి బ్యాట్ పట్టనున్నాడు. భారత క్రికెటర్లు ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోలను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది.

**కోహ్లి జోష్ :** భారత క్రికెట్ శిబిరంలో విరాట్ కోహ్లి జోష్ వచ్చింది. రెండేండ్ల క్రితం ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో కోహ్లి నాయకత్వంలో టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచిన టీమ్ ఇండియా.. నేడు విరాట్ బ్యాటింగ్ సారథ్యంలో మరోసారి ఐసీసీ టెస్టు గదపై కన్నేసింది. కిట్‌తో అరుండెల్ క్యాసిల్ క్రికెట్ క్లబ్‌కు వచ్చిన విరాట్ కోహ్లి.. టెస్టు స్పెషలిస్ట్ బ్యాటర్ చతేశ్వర్ పుజారాతో కలిసి కఠోరంగా బ్యాటింగ్ చేశాడు. ఇషాన్ కిషన్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్‌లు రెగ్యులర్ కసరత్తులు పూర్తి చేసుకుని బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ ఆటగాళ్లతో సుదీర్ఘంగా మాట్లాడుతూ కనిపించారు.

**నో వార్మప్ గేమ్ :** 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ పోరుకు ముందు ఇటు భారత జట్టుకు, అటు ఆస్ట్రేలియా జట్టుకు ఎటువంటి వార్మప్ మ్యాచులు షెడ్యూల్ చేయలేదు. భారత్, ఆస్ట్రేలియాలు టెస్టు క్రికెట్ అంతిమ సమరం కోసం ఇంగ్లాండ్‌లో అడుగుపెట్టినా.. వార్మప్ మ్యాచులు ఏర్పాటు చేసే బాధ్యత ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసిబి)పై లేదు. ద్వైపాక్షిక సిరీస్‌కు రాకపోవటంతో ఈసిబి వార్మప్ మ్యాచ్‌లపై దృష్టి నిలపలేదు. మరోవైపు ఇంగ్లీష్ కౌంటీ సీజన్ జోరుగా సాగుతున్న దశలో వార్మప్ మ్యాచుల ఏర్పాటు సైతం కష్టసాధ్యమే!. ఆతిథ్య బాధ్యతల దృష్ట్యా ఇరు జట్ల ప్రాక్టీస్‌కు ఈసిబి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.

**స్టేడియం ఫుల్! :** టెస్టు క్రికెట్ అంతిమ సమరానికి లండన్‌లోని ది ఓవల్ మైదానం నిండిపోతుందని ఐసిసి అంచనా వేస్తోంది. ఐదు రోజుల అల్టిమేట్ టెస్టుకు ఓ రోజు అదనంగా రిజర్వ్ చేశారు. వాతావరణ సమస్యలతో నష్టపోయిన ఆటను రిజర్వ్ డే రోజు కొనసాగించే వీలుంటుంది. టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు కనీసం నాలుగు రోజుల పాటు స్టేడియం నిండుకుండలా ఉంటుందని ఐసిసి భావిస్తోంది. 'ప్రపంచ క్రికెట్‌లో రెండు అగ్ర జట్లు పోటీపడుతున్నాయి. రానున్న ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లు సైతం ఇదే ఫార్మాట్‌లో కొనసాగుతాయి. భారత్, ఆస్ట్రేలియా తలపడే టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు అభిమానుల నుంచి అపూర్వ స్పందన ఉంటుందని అంచనా వేస్తున్నాం. అందుకోసం ఈసిబితో కలిసి సరైన దిశగా అడుగులు వేస్తున్నామని' ఐసిసి ఓ ప్రకటనలో తెలిపింది.



ప్రభాస్, కృతిసనన్

# రామ్ సీతా రామ్..

ప్రభాస్, కృతిసనన్ సీతారాములుగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సినిమా 'ఆదిపురుష్'. ఈ చిత్రం నుంచి సీతారాముల ప్రేమలోని గాఢతను తెలియజేసే 'రామ్ సీతా రామ్' మెలోడియస్ సాంగ్ పూర్తి ట్రాక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. సచేత్-పరంపర స్వరపరచిన ఈ పాట మధురమైన స్వరాలతో నెమ్మదిగా సాగుతూ హృదయాలను తాకేలా ఉంది. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం.. సీతారాముల మధ్య పంచుకున్న లోతైన అనుబంధాన్ని స్పష్టంగా చిత్రీకరిస్తుంది. మంత్రముగ్ధులను చేసే సంగీతం, శ్రావ్యమైన గాత్రాలు, సీతమ్మ, రామయ్య మధ్య సాగే ప్రేమానుబంధాల విజువల్ ట్రీట్ వెరసీ.. ఈ పాట అందర్నీ విశేషంగా అలరిస్తోంది. ఈ చిత్రం జూన్ 16న విశ్వవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం : సచేత్-పరంపర, నిర్మాతలు : టి సిరీస్ భూషణ్ కుమార్, క్రిష్ణకుమార్, ఓమ్ రౌత్, ప్రసాద్ సుతారియా, రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్, యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, దర్శకత్వం : ఓమ్ రౌత్



సాయిధరమ్ తేజ్
పవన్‌కళ్యాణ్

# వాడికి నేనున్నాను.. బ్రో

మామా అల్లుళ్ల పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ తొలిసారి కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీ స్టూడియోస్‌తో కలిసి టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పి. సముద్రఖని దర్శకుడు.

దీనికి దర్శకులు త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పవన్‌కళ్యాణ్ ఫస్ట్ లుక్, సాయి ధరమ్ తేజ్ ఫస్ట్ లుక్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి 'బ్రో ద్వయం' పేరుతో పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి ఉన్న పోస్టర్‌ని మేకర్స్ సోమవారం విడుదల చేశారు. పోస్టర్‌లోని ఎట్మాస్పియర్ చూస్తే, వాడికి నేనున్నాను.. అనేలా పవర్‌స్టార్ తీరు ఉంటే, ఆయన తీరుకి తగ్గట్టే సాయిధరమ్‌తేజ్ ఎక్స్‌ప్రెషన్స్ ఉన్నాయి. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. జులై 28న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# నవచిత్రం

# స్టూడెంట్స్ పవర్ తెలిపే సినిమా

సాయిచరణ్, పల్లవి జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'ఐక్యూ'. 'పవర్ ఆఫ్ ద స్టూడెంట్' అనేది ఉపశీర్షిక. జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకుడు. కె.ఎల్.పి మూవీస్ పతాకంపై కాయగూరల లక్ష్మీపతి నిర్మిస్తున్నారు. బాలకృష్ణ ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.



బాలకృష్ణతో 'ఐక్యూ' చిత్ర బృందం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'చక్కని సందేశంతో తెరకెక్కిన ఈ చిత్రం విజయవంతం కావాలి. నిర్మాతకు మంచి పేరు, లాభాలు తీసుకురావాలి' అని అన్నారు. 'స్టూడెంట్ పవర్ అంటే ఏంటో చెప్పే చిత్రమిది' అని దర్శకుడు తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, 'చక్కని కథతో సాగే చిత్రమిది. స్టూడెంట్స్ తలచుకుంటే ఏమైనా చేయగలరు అనే ఇతివృత్తంతో దర్శకుడు చక్కగా తెరకెక్కించారు. బాలకృష్ణ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల కావడం చాలా ఆనందంగా ఉంది. జూన్ 2న సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తాం' అని అన్నారు.

# యూనిక్ లవ్‌స్టోరీ

హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' అనే సినిమాతో సరికొత్తగా అలరించనున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. దివ్యాంశ కౌశిక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా జూన్ 9న తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్ర ప్రొమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సహనిర్మాత వివేక్ కూచిబొట్ల మాట్లాడుతూ, 'మంచి కంటెంట్‌తో ఉన్న ఈ సినిమా సిద్దార్థ్‌కి మళ్ళీ ఆ స్థాయి హిట్ అవుతుంది. డైరెక్టర్ ఈ సినిమాను చాలా బాగా తీసారు. ఈ సినిమాతో మళ్ళీ మన పాత సిద్దార్థ్‌ని చూస్తాం' అని తెలిపారు.



సిద్ధార్థ్

'ఇప్పటివరకు సిద్దార్థ్‌ను మీరొక లవర్ బాయ్‌గా చేశారు. ఈ సినిమాలో రగ్గడ్ లవర్ బాయ్‌గా చూపించాను. ఈ సినిమా రొటీన్‌గా కాకుండా కొంచెం కొత్తగా ఉండబోతుంది. ఇది న్యూ జనరేషన్ సినిమా' అని దర్శకుడు కార్తిక్ జి క్రిష్ అన్నారు.

హీరో సిద్దార్థ్ మాట్లాడుతూ,'పూర్తి కమర్షియల్ సినిమాగా కార్తీక్ జి. క్రిష్ దీన్ని తెరకెక్కించాడు. ఈ సినిమాలో నన్ను కార్తీక్ చాలా కొత్తగా చూపించాడు. యాక్షన్ అండ్ రొమాంటిక్ టచ్‌తో ఈ లవ్ స్టోరీ నడుస్తుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుని మరీ ఈ సినిమాలో యాక్షన్ సీన్స్ చేశాను. 35 రోజుల పాటు యాక్షన్ సీన్స్ తీశాం. ఈ సినిమాలో దివ్యాంశ పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఇదొక యూనిక్ లవ్ స్టోరీ. ఈ జనరేషన్‌కి ఈ లవ్ స్టోరీ తప్పకుండా కనెక్ట్ అవుతుంది. రాబోయే ఆగస్టుతో 20 ఏండ్ల కెరీర్ పూర్తి కావడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం అరడజను సినిమాల్లో నటిస్తున్నాను' అని తెలిపారు.

# ఆ మ్యాజిక్‌ని క్రియేట్ చేసే అహింస

డైరెక్టర్ తేజ దర్శకత్వంలో అభిరామ్ హీరోగా పరిచయం అవుతున్న యూత్ ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస'. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతికా తివారీ కథానాయిక. జూన్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ మీడియాతో మాట్లాడుతూ,' అహింస సిద్ధాంతం నమ్మే ఓ అబ్బాయిని పరిస్థితులు ఎలా కృష్ణతత్త్వం వైపు లాగాయనేది కథ. ఈ సినిమా కథ చాలా కొత్తది. ఇందులోని పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ తర్వాత ఇంకా మంచి రెస్పాన్స్ వస్తుందని నమ్ముతున్నా. 'జయం' సినిమాలో 'ప్రియతమా' పాట సినిమా విడుదల తర్వాత మరో స్థాయికి వెళ్ళింది. 'అహింస' కూడా అలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందని నమ్ముతున్నాను. తేజ, నా కాంబోలో ఏ రేంజ్ మ్యూజిక్ ఇవ్వాలో ఆ రేంజ్ మ్యూజిక్ చేశాం. దర్శకుడిగా, నటుడిగా ప్రస్తుతం పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాను. అలాగే కథలు నచ్చితే తప్పకుండా సంగీత దర్శకత్వం కూడా వహిస్తాను' అని తెలిపారు.

# అరుదైన గౌరవం దేశానికి అంకితం

తెలుగు సినిమా చరిత్రలో మొట్టమొదటిసారి ఒక సంగీత దర్శకుడికి ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్‌లో గౌరవ జీవిత సాఫల్య పురస్కారం దక్కటం విశేషం. మూడున్నర దశాబ్దాల పాటు తెలుగు పాటల ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన సంగీత దర్శకుడు కోటికి ఈ అరుదైన గౌరవం లభించింది. అత్యద్భుతమైన సంగీతంతో ప్రేక్షకుల గుండెల్లో ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సాలూరి రాజేశ్వరరావు అబ్బాయిగా, మన అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న సంగీత దర్శకుడు కోటిగా తెలుగు సినిమా సంగీతానికి చేసిన సేవను గుర్తించి జీవిత సాఫల్య పురస్కారాన్ని జూలియా ఫిన్, మెంబర్ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ అందించింది. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ, 'ఆస్ట్రేలియా ప్రభుత్వానికి, ఇక్కడి ప్రవాస భారతీయులకు, ఐక్యరాజ్యసమితి సభ్యులకు కృతజ్ఞతలు. ఇదొక గొప్ప గౌరవం. నాకు అన్నీ ఇచ్చిన భారతదేశానికి ఈ అరుదైన గౌరవాన్ని అంకితం ఇస్తున్నాను' అని చెప్పారు.



కోటి

# ఊహించని 3 ట్విస్టులు..

'స్వాతిముత్యం' సినిమాతో హీరోగా సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన బెల్లంకొండ గణేష్ 'నేను స్టూడెంట్ సర్'తో థ్రిల్ ఇవ్వడానికి రెడీ అవుతున్నారు. రాకేష్ ఉప్పలపాటి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్వీ 2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా జూన్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత 'నాంది' సతీష్ వర్మ మీడియాతో మాట్లాడుతూ, "నాంది'తో మా సంస్థకు మంచి గుర్తింపు వచ్చింది.

ఆ గుర్తింపుని ఈ సినిమా మరింత పెంచుతుంది. మంచి థ్రిల్లర్ జోనర్‌లో ఈ సినిమా వెళ్తుంది. బెల్లంకొండ గణేష్ ఈ కథకు చక్కగా సరిపోయారు. కృష్ణ చైతన్య ఈ కథ చెప్పినప్పుడు బాగా కనెక్ట్ అయ్యాను. కథ ఒక మొబైల్ ఫోన్‌తో స్టార్ట్ అవుతుంది. స్టూడెంట్స్ మంచి ఐఫోన్ కొనుక్కోవాలని చాలా తాపత్రయ పడతారు. ఈ క్రమంలో ప్రతి ఇంట్లో ఏం జరుగుతుంది?, అలాగే ఇందులో మూడు మైండ్ బ్లోయింగ్ ట్విస్ట్‌లుఉన్నాయి.నితిన్ సినిమాతో కృష్ణ చైతన్య బిజీగా ఉండటంతో రాకేష్ దర్శకత్వం వహించారు. యూనీవర్సిటీలో స్టూడెంట్ లైఫ్‌తోపాటు మనం పేపర్‌లో చదివిన ఓ రెండు సంఘటనలు ఇందులో చూపించాం. అవి స్క్రీన్‌పై చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో భాగ్యశ్రీ గారి అమ్మాయి అవంతిక తన పాత్రని చాలా చక్కగా చేసింది. మహతి స్వరసాగర్ మ్యూజిక్ అద్భుతం. ఇందులో చాలా బ్యూటీఫుల్ సాంగ్స్ ఉన్నాయి. బీజీయం నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. ఈ సినిమా తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్‌తో 'భాగ్ మిల్కా భాగ్' తరహాలో ఫిక్షనల్ బయోపిక్ చేస్తున్నాను. దీనికి రాకేష్ దర్శకత్వం వహిస్తారు' అని అన్నారు.



Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886